


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 15 నవంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 24

| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







## నూతన వధూవరులకు టీటీడీ సువర్ణావకాశం

తిరుమల .... ఇలవైకుంఠంలో అర్చవతార మూర్తిగా శ్రీ వేంకటేశ్వరుడు వెలిసారు. ఆద్యంతం భక్తులతో కిటకిటలాడుతూ నిత్యా కళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతోంది తిరుమల పుణ్యక్షేత్రం. గోవిందా గోవిందా అంటూ ఆలయ మాడవీధులు., తిరుమలలోని క్యూలైన్లన్నీ మారుమ్రోగుతున్న ఉంటాయి. ఆపద మొక్కుల వాడికి ఎన్నో రకాల మొక్కులు సమర్పించుకుంటారు భక్తులు. కొందరు తాము కోరుకున్న కోర్కెలు తీరితే నడుచుకుంటూ తిరుమలకు వాస్తవమని మొక్కుకుంటారు. మరి కొందరు కళ్యాణం ఎలాంటి విఘ్నాలు లేకుండా జరిగితే పెళ్ళైన వెంటనే తిరుమలకు వచ్చి నూతన వధూవరులు శ్రీవారి కళ్యాణంలో పాల్గొని మొక్కులు తీర్చుకుంటామని మొక్కుకుంటారు.

నూతన వధూవరులకు టీటీడీ ప్రత్యేక అవకాశం కల్పిస్తోంది. నూతన వధూవరులు తిరుమలకు వచ్చి శ్రీవారి కళ్యాణంలో పాల్గొంటే సకల సౌఖ్యాలు., దాంపత్య జీవితం సాఫీగా సాగుతుందని భక్తుల విశ్వాసం. మరికొందరు ఇరు జంటలు పెళ్లి ద్వారా ఒక్కటయ్యే శుభకార్యం నిర్విఘ్నంగా సాగాలని మొక్కుకుంటారు. అలా పెళ్లి జరిగితే స్వామి వారి కళ్యాణ సేవలో పాల్గొంటామని భక్తులు స్వామి వారికి వేడుకుంటారు.

అనంతరం కళ్యాణ సేవలో పాల్గొనాలని తిరుమలకు వస్తారు. అయితే ఎలా టికెట్ పొందాలో ఎక్కడికి వేళ్లలో తెలియదు. నూతన వధూవరుల కోసం టీటీడీ రోజుకు 20 టికెట్లను కేటాయిస్తూ వస్తుంది. టికెట్ రూ. 1,000. ఇందులో కళ్యాణోత్సవం, ప్రత్యేక దర్శనం కలిపే ఉంటాయి. ఈ టికెట్ పొందాలంటే కొన్ని నియమాలు పాటించాలి.

# పిల్లల కోసం ఎంతో చేస్తున్నాం

**● మన పిల్లలకు మనం ఇచ్చే గొప్ప ఆస్తి చదువు ● బాలల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జగన్ ● ప్రపంచ స్థాయి విద్యకు పెద్ద పీట వేస్తున్నామని వ్యాఖ్య ● అంగన్ వాడీల నుంచి కాలేజీల వరకు సంస్కరణలను తీసుకొచ్చామన్న ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువేనని, అందుకే ప్రపంచస్థాయి విద్యకు ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పీట వేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నేడు బాలల దినోత్సవం సందర్భంగా ఎక్స్ ద్వారా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఘన నివాళులూ అర్పించారు. మనం మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి చదువు. ఆ దిశగా అడుగులు వేస్తూ ప్రపంచస్థాయి విద్యకు పెద్దపీట వేస్తూ ఇంగ్లీష్ మీడియం బోధనను తీసుకువచ్చాం. మన పిల్లలు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రాధాన్యత పెంచాం. అంగన్‌వాడీల నుంచి కాలేజీల వరకు ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామని సందేశంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపిన సీఎం జగన్ రాష్ట్రంలోని బాలబాలికలందరికీ బాల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## 11 అంశాలతో మినీ మేనిఫెస్టో

**● తెలుగుదేశం-జనసేన పార్టీల ఉమ్మడి ప్రణాళిక ● సౌభాగ్యపథం పేరుతో యువత వ్యాపార అవకాశాలు ● సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా పనిచేస్తాం ● అమరావతినే రాజధానిగా కొనసాగిస్తాం ● పేదలకు ఉచిత ఇసుక, కార్మిక సంక్షేమం ● ఆక్వా, ఉద్యాన, పాడి రైతులకు ప్రోత్సాహకాలు ● వివరాలు వెల్లడించిన తెలుగుదేశం నేత యనమల**

అమరావతి... ఆంధ్రప్రదేశ్‌లో కూటమిగా పోటీ చేస్తున్న టీడీపీ, జనసేన పార్టీలు ఉమ్మడి మేనిఫెస్టో విషయంలో కీలక ముందడుగు వేశాయి. తెలుగుదేశం-జనసేన కలిపి 11 అంశాలతో మినీ మేనిఫెస్టోపై ఓ అంచనాకు వచ్చారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే సూపర్ 6 పేరుతో పథకాలను ప్రకటించింది. వీటికి తోడు జనసేన ప్రతిపాదించిన 5 అంశాలకు అంగీకారం తెలిపారు. జనసేన ప్రతిపాదించినట్లుగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా స్టార్టప్ సంస్థల ఏర్పాటుకు 10లక్షల వరకు సబ్సిడీ , ఆక్వా, ఉద్యాన, పాడి రైతులకు ప్రోత్సాహకాలు ఉంటాయని యనమల రామకృష్ణుడు తెలిపారు. అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామన్నారు. పేదలకు ఉచిత ఇసుక, కార్మిక సంక్షేమం వంటివి కొత్తగా మినీ మేనిఫెస్టోలో చేర్చామని యనమల వెల్లడించారు. రాష్ట్రంలో సమస్యలు చాలా ఉన్నాయి. వివిధ వర్గాలకు ఇప్పటివరకు లేని సమస్యలను జగన్ సృష్టించారని యనమల తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించే అంశాలతో ఉమ్మడి మేనిఫెస్టో రూపొందిస్తామన్నారు. తుది మేనిఫెస్టో విడుదల చేసే ముందు వివిధ వర్గాలకు చెందిన ప్రతినిధులతో చర్చిస్తామని.. ఈ మీటింగ్ విశేషాలను పార్టీ అధినాయకత్వాల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సౌభాగ్యపదం పేరుతో యువత వ్యాపారాలు చేసుకునేందుకు ఆర్థిక సాయం అందించే అంశాన్ని జనసేన ప్రతిపాదించిందనన్నారు.

సంపన్న ఆంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్రాభివృద్ధికి పెద్ద పీట వేసేలా ప్రణాళికలు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన చేస్తామని ఉమ్మడి మేనిఫెస్టో కమిటీ సభ్యుడు ముత్తా శశిధర్ తెలిపారు. అసమానతలు తొలిగి ఆర్థిక వ్యవస్థ బాగుపడేలా ప్రణాళికలు చేస్తున్నాం అని యనమల రామకృష్ణుడు వెల్లడించారు. జనసేన వైపు నుంచి ఆరు ప్రతిపాదనలు పెట్టాం. యువతకు, మహిళలకు పవన్ కొన్ని హామీలిచ్చారు. అలాగే వివిధ వర్గాలకు వారాహి యాత్రలో పవన్ హామీలిచ్చారు. మేం ప్రతిపాదించిన కొన్ని అంశాలు టీడీపీ ప్రతిపాదించిన అంశాల్లోనూ ఉన్నాయని తెలిపారు.

మేనిఫెస్టో కమిటీలో సభ్యులుగా తెలుగుదేశం పార్టీ నుంచి సభ్యులుగా పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, పార్టీ అధికార ప్రతినిధి పట్టాభి ఈ ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పన కమిటీలో ఉండగా....జనసేన పార్టీ నుంచి జనవాణి సమన్వయకర్త వర ప్రసాద్, రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సభ్యుడు ముత్తా శశిధర్, జనసేన అధికార ప్రతినిధి శరత్ కుమార్ సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరినీ కదిలించేలా మేనిఫెస్టోను రూపొందించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలని నిర్ణయించాయి. మహిళలు, రైతులు, యువత, బీసీ, పేదలే టార్గెట్‌గా ఇరు పార్టీలు పలు ప్రతిపాదనలు తీసుకువచ్చింది. ఉమ్మడి మేనిఫెస్టో ద్వారా ప్రజలకు టీడీపీ, జనసేన కూటమిపై మరింత నమ్మకం పెరిగేలా చేయాలని భావిస్తున్నాయి. అందుకోసమే కమిటీని ఏర్పాటు చేసి ఏయే అంశాలను మేనిఫెస్టోలో చేర్చాలన్నదానిపై కూలంకశంగా చర్చించారు. తుది మేనిఫెస్టో ఆకర్షణీయంగా ఉండే అవకాశం ఉంది.

# స్కూల్ పిల్లల పేరుతో రూ.120 కోట్ల దోపిడీ

**● మరో స్కామ్ బయటపెట్టిన జనసేన ● జగనన్న విద్యా కానుక పేరుతో మింగేసారు ● 35 లక్షల మంది విద్యార్థులకు 42 లక్షల కానుకలా? ● నాణ్యత లేనివి ఇస్తు పెద్ద ఎత్తున నిధుల దుర్వినియోగం ● జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్**



అమరావతి : వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం విద్యాకానుక పేరుతో రూ. 120 కోట్ల దోపిడీ చేసిందని జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వంలో సాగుతున్న కుంభకోణాలు అక్రమాలపై రోజుకొకటి చొప్పున బయటపెడతామని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వారం కిందటే ప్రకటించారు. అందులో భాగంగా విద్యా శాఖలో స్కామ్ ను ఈ రోజు వెల్లడించారు. ప్రభుత్వ స్కూల్స్ లో విద్యార్థులకు ఇచ్చే జగనన్న విద్యా కానుకలో రూ.120 కోట్లు దారి మళ్ళాయని ఇటీవల ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 5 కంపెనీలపై దాడులు చేసిందన్నారు. ఢిల్లీలో తీగ లాగితే ఆంధ్ర ప్రదేశ్ లో డొంక కదిలిందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి వయా తాడేపల్లి మీదుగా రాయలసీమకు ఇవి చేరాయా అని నాదెండ్ల ప్రస్నించారు. నిధులు ఎలా దారి మళ్ళాయి అనేదానిపై ఈడీ సమగ్ర విచారణ మొదలుపెట్టిందని.. 5 కంపెనీలు సిండికేట్ గా మారాయి అనేది అర్థం అవుతోందన్నారు. విద్యార్థులకు నాసిరకం బూట్లు, చిరిగిపోతున్న బ్యాగులు ఇస్తున్నారని ఆరోపించారు. కమిషన్ల కోసం ప్రభుత్వ పెద్దలు లాలూచీపడ్డారు. ఇప్పటి వరకూ జగనన్న విద్యా కానుక పేరుతో రూ.2400 కోట్లు నిధులు వెచ్చించారని గుర్తు చేశారు. ఈ 5 కంపెనీలు వెనక ఎవరు ఉన్నారని నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. పేద విద్యార్థుల పేరుతో కోట్లు దోచేస్తున్నారని.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నది 35 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. కానీ జగనన్న విద్యా కానుకకు పర్చేజ్ ఆర్డర్ పెట్టింది 42 లక్షలన్నారు. ఈ వ్యత్యాసంలో ఉన్న మొత్తం ఎటు పోతుందని ప్రశ్నించారు. విద్యాశాఖ శాఖ ముఖ్య కార్యదర్శి మాత్రం పెద్ద మాటలు చెబుతూ క్వాలిటీ వాల్ అని విద్యార్థులను మభ్యపెడుతున్నారు. గోడ మీద చూపించే వాటికీ విద్యార్థులకు ఇచ్చే బూట్లు, బ్యాగులకు సంబంధం ఉండటం లేదన్నారు. ఎడమ కాలుకి 3వ నెంబర్ సైజ్, కుడి కాలుకి 5వ నెంబర్ సైజ్ షూస్ ఇస్తున్నారని ఇదేం పద్దతని ప్రశ్నించారు. క్లాస్ వార్ అని చెప్పే జగన్ పేద విద్యార్థుల పేరుతో కోట్లు మళ్లిస్తున్నారు. పేద విద్యార్థులను, వారి తల్లితండ్రులను మోసం చేస్తున్నారని నాదెండ్ల మనోహర్ ఆరోపించారు.

జగనన్న విద్యా కానుకపేరుతో స్కూల్ బ్యాగు, బట్టలు, షూస్ వంటివి ఇస్తున్నారు. అయితే అవి నాణ్యత లేనివి ఇస్తున్నారని..పెద్ద ఎత్తున డబ్బులు దుర్వినియోగం అవుతున్నాయని కొంత కాలంగా విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమలో ఢిల్లీలో ఈడీ జరిపిన దాడుల్లో ఏపీకి... ఈ విద్యా కానుక సరఫరా చేసిన కంపెనీల వివరాలు ఉన్నట్లుగా నాదెండ్ల మనోహర్ ప్రకటించడం సంచలనంగా మారింది. రోజుకొకటి చొప్పుననాదెండ్ల మనోహర్ స్కామ్ బయటపెడతామని చెబుతున్నారు.

## టీడీపీకి ఏపీ సీఐడీ నోటీసులు




అమరావతి... ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఇవాళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే చంద్రబాబు సహా పలువురు నిందితుల్ని అరెస్టు చేసిన సీఐడీ.. రిమాండ్ కు కూడా పంపింది. ఇదే క్రమంలో విచారణలో రూ.27 కోట్ల మేర డబ్బులు టీడీపీ ఖాతాల్లోకి వెళ్లినట్లు ఆరోపిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను కూడా కోర్టుల్లో సమర్పించింది. ఇప్పుడు ఈ మొత్తం లావాదేవీలకు సంబంధించిన వివరాలు కోరుతూ టీడీపీకి సీఐడీ నోటీసులు జారీ చేసింది. స్కిల్ కేసులో భాగంగా టీడీపీకి అందిన రూ.27 కోట్ల మొత్తానికి సంబంధించిన జరిగిన లావాదేవీల వివరాలు ఇవ్వాలని కోరుతూ సీఐడీ అధికారులు ఇవాళ ఆ పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లి మరీ నోటీసులు అందజేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయానికి సీఐడీ కానిస్టేబుల్ వెళ్లి కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబుకు ఈ నోటీసులు అందజేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసు నేపథ్యంలో పార్టీ ఖాతాలోకి వచ్చిన విరాళాల వివరాలు కావాలని ఈ నోటీసుల్లో సీఐడీ పేర్కొంది. మరోవైపు స్కిల్ కేసులో సీఐడీ అధికారులు తమను వేధిస్తున్నారంటూ ఇప్పటికే టీడీపీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో సీఐడీ జారీ చేసిన నోటీసులు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ రూ.27 కోట్ల మొత్తం తమ పార్టీకి ఎన్నికల విరాళంగా వచ్చిందని గతంలోనే టీడీపీ నేతలు ప్రకటించారు. ఇప్పుడు దాన్ని స్కిల్ కేసులో తమకు అందలేదని నిరూపించుకోవాల్సి ఉంది. లేకపోతే కోర్టుల్లో సీఐడీ తమ వాదన ప్రకారం స్కిల్ కేసులో అవినీతిగానే చెప్పబోతోంది. అటు చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టు తీర్పు పెండింగ్ లో ఉంది. దీపావళి సెలవుల తర్వాత ఈ తీర్పు ప్రకటిస్తామని సుప్రీంకోర్టు ఇప్పటికే వెల్లడించింది. ఈ నేపథ్యంలో స్కిల్ కేసులో అవినీతిని నిరూపించేందుకు సీఐడీ జారీ చేసిన నోటీసులకు ప్రాధాన్యం ఏర్పడింది.

# ప్రాణాలతో చెలగాటం వద్దు

**● ఆరోగ్యశ్రీ సేవలను నిలిపేస్తామన్న ఆసుపత్రుల అసోసియేషన్ ● నెట్‌వర్క్‌లోని ఆసుపత్రులకు ప్రభుత్వం వెయ్యి కోట్లు బకాయిలు పెట్టిందన్న లోకేశ్ ● పేదల ప్రాణాలతో చెలగాటమాడొద్దని వ్యాఖ్య ● ఆసుపత్రులకు వెంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ ● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్ చేశారు. పేదల ప్రాణాలతో చెలగాటమాడొద్దన్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ హాస్పటల్స్‌కు గత ఆరు నెలలుగా జగన్ సర్కారు రూ.1000 కోట్లు బకాయిలు పెట్టినందున ఈనెల 27 నుంచి వైద్యసేవలు నిలిపివేస్తామని ఏపీ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి లేఖ రాయడం రాష్ట్రంలో నెలకొన్న దుస్థితికి అద్దం పడుతోందని తెలిపారు. కరోనా విపత్తు సమయంలో సాక్షాత్తు సీఎం సొంత జిల్లా కడపలో ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలు అందించబడవని బోర్డులు పెట్టినప్పుడే జగన్ రెడ్డి పనితనమేమిటో రాష్ట్ర ప్రజలకు అర్థమైందన్నారు. చేతగానిపాలనతో ఖజానాను దివాలా తీయించిన ముఖ్యమంత్రి ముఖం చూసి కాంట్రాక్టర్లు పరారు కావడం చూశామని ఆయన అన్నారు. స్కూలు పిల్లలకు ఇంటర్నల్ ఎగ్జామ్స్ నిర్వహించడానికి పేపర్లకు దిక్కులేక వాట్సాప్‌లో ప్రశ్నాపత్రాలను పంపించిన విచిత్రమైన పరిస్థితిని కూడా చూశామని చెప్పారు. నాలుగున్నరేళ్లుగా అస్తవ్యస్తమైన ఆర్థిక విధానాలతో ట్రిపుల్ ఎ ప్లస్‌గా ఉన్న రాష్ట్ర పరపతిని ట్రిపుల్ బి ప్లస్‌కు దిగజార్చారని వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు కేటాయించకుండా లక్షలాది నిరుపేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెట్ వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేసి పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు.

## నేడు పీఎం కిసాన్ నగదు విడుదల



న్యూఢిల్లీ... తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా రైతులకు కేంద్రం శుభవార్త చెప్పింది. 15వ విడత పీఎం కిసాన్ నిధులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం విడుదల చేయనున్నారు. ఝార్ఖండ్ లోని ఖుంతీలో బిర్సా కాలేజీ వేదికగా రైతుల ఖాతాలోకి పీఎం కిసాన్ నగదు జమ చేయనున్నారు. మొత్తం రూ.18,000 వేల కోట్లు ప్రధాని మోదీ విడుదల చేయగా, రైతుల ఖాతాల్లో రూ.2,000 జమ కానున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర సమాచార ప్రసారాల శాఖ అధికారులు తెలిపారు.

దేశ వ్యాప్తంగా 8 కోట్లకు పైగా రైతులకు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయంగా ప్రతి ఏటా 6000 రూపాయలు అందిస్తుంది. ఎరువులు కొనుగోలుకు, వ్యవసాయానికి సంబంధించి ఆర్థిక సాయం చేయడమే దీని ముఖ్య ఉద్దేశం. పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన ప్రతి రైతుకు నాలుగు నెలలకు ఒకసారి 2000 చొప్పున 3 విడతలుగా మొత్తం రూ. 6 వేల ఆర్థిక సాయం చేయనుంది. బిర్సా కాలేజీలో 'జనజాతీయ గౌరవ్ దివస్'ని పురస్కరించుకుని 15వ విడత పీఎం కిసాన్ సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.

రైతుల ఖాతాల్లోకి 15వ విడత పీఎం కిసాన్ నగదు

ప్రతి ఏడాది 3 విడతలుగా రెండు వేల చొప్పున మొత్తం ఆరు వేల రూపాయలను రైతుల ఖాతాల్లో కేంద్రం జమ చేయనుంది. అందులో భాగంగా ఈ ఏడాది జూలైలో పీఎం కిసాన్ 14 వ విడత నిధులను విడుదల చేసింది. నవంబర్ 15న (బుధవారం) పదిహేనో విడత నగదును విడుదల చేసి రైతుల ఖాతాల్లో రూ.2 వేలు జమ చేయనున్నారు ప్రధాని మోదీ. ఝార్ఖండ్, కుంతీలోని బిర్సా వర్సిటీలో నిర్వహించనున్న కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా కృషి విజ్ఞాన కేంద్రాలు , ఏసీఏఆర్ ఇన్‌స్టిట్యూట్‌లు, రాష్ట్ర వ్యవసాయ వర్సిటీలు, పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సాధారణ సేవా కేంద్రాలు ద్వారా ప్రసారం చేయనున్నారు.

ఈ కేవైసీ పూర్తి చేసిన రైతులను కేంద్రం లబ్దిదారులుగా పరిగణించనుంది. పీఎం కిసాన్ 15వ విడత లబ్ధిదారుల జాబితాలో మీ పేరు ఉందో లేదో అన్నదాతలు అధికారిక వెబ్ సైట్ లో చెక్ చేసుకోవచ్చు. ఈకెవైసిచేయించని వారిని లబ్ధిదారులు జాబితా నుంచి కేంద్రం ప్రభుత్వం తొలగిస్తోంది. వివరాలు తెలుసుకునేందుకు పీఎం కిసాన్ హెల్ప్‌లైన్ నెంబ్రు 155261/011-24300606కు కాల్ చేసి వివరాలు తెలుసుకునే ఛాన్స్ ఉంది.

## మాదిగ ఆత్మీయ సమ్మేళనం పేరుతో జగన్ మరోసారి మోసం



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : మాదిగ ఆత్మీయ సమ్మేళనం పేరుతో సీఎం జగన్ మరోసారి మాదిగలను మోసగిస్తున్నారని మాజీ మంత్రి కేఎస్ జవహర్ విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ వైసీపీలోని మాదిగ ప్రజాప్రతినిధులు వ్యక్తిగత ప్రయోజనం చూసుకుంటున్నారే తప్ప మాదిగలకు చేసిందేమి లేదన్నారు. మాదిగ కార్పోరేషన్‌కు ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదని మండిపడ్డారు. లిడ్ క్యాప్ అడ్రస్ లేకుండా చేశారన్నారు. భూమి కొనుగోలు పథకం అటకెక్కించారని, ముందడుగు పథకం ఊసే లేదన్నారు. సంక్షేమ శాఖ జగన్ నిర్లక్ష్యానికి బలైందన్నారు. చంద్రబాబు ఇచ్చిన డప్పు, చెప్పు, చర్మకార ఫించన్‌లు తప్ప అదనంగా ఏ ఒక్కరికి ఇవ్వలేదని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో మాదిగలను పూర్తిగా గాలికి వదిలేశారన్నారు. మాదిగలకు చంద్రబాబు పాలనలోనే మేలు జరిగిందని చెప్పుకొచ్చారు. జగ్జీవన్ జ్యోతిని కొండకెక్కించారన్నారు. మలువు పథకం మరిచిపోయారని, మాదిగలెప్పుడు ఇంత దయనీయ పరిస్థితి చూడలేదన్నారు. మాదిగలకు జగన్ ఏమి చేస్తున్నారో చెప్పి సదస్సులు పెట్టాలని జవహర్ డిమాండ్ చేశారు.

## జగన్ ప్రభుత్వ వైఫల్యం వల్ల ఎండిపోతున్న పంటలు



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : జగన్ ప్రభుత్వ వైఫల్యం వల్ల జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యం వల్ల జిల్లాలో రైతులు పంటలు పండించలేకున్నారు. 70 ఏళ్ల తర్వాత మొదటి పంటకి నీరందించలేక పోవడంతో పంటలు ఎండిపోతున్నాయి. 25 టీఎంసీల నీటిని వృా ఎథాగా సముద్రంపాలు చేశారు. సోమశిల మరమ్మతులు చేయలేకపోయారు. కాలువల్లో పూడికతీత పేరిట వైసీపీ నేతలు రూ.కోట్ల అవినీతికి పాల్పడ్డారు. 2002లో 14 టీఎంసీల నీటితో పంటలు పండించే వీలు కల్పించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదే. ప్రస్తుతం 30 టీఎంసీల నీరున్నా మొదటి పంటకి నీరు ఇవ్వలేదు. జిల్లాకి వ్యవసాయశాఖ, నీటిపారుదల శాఖ మంత్రులు ఉన్నా ప్రయోజనం లేదు. రైతులకి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు.

## పోలీసుల బలగంతో పోటీ సమావేశం పెట్టాలనుకోవడం అప్రజాస్వామికం



పాలకొల్లు, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం, జనసేన పార్టీల కార్యకర్తల మమేకం కోసం జిల్లా, నియోజకవర్గ, బూత్ స్థాయి ఉమ్మడి సమావేశాలు జరగనున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో ఈ నెల 15వ తేదీన టిడ్కో గృా ఎహాల సముదాయంలో పాలకొల్లు చూడు అనే వినూత్న కార్యక్రమం, బహిరంగ సభ జరగనుందని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలీసుల బలగంతో మాకు పోటీ సమావేశం పెట్టాలని వైసీపీ చూడటం అప్రజాస్వామికమని, అరాచకమని పేర్కొన్నారు. ఇక భయపడేది లేదని, తిరుగుబాటు మొదలైందన్నారు. వేలాది మంది ప్రజలతో సభ నిర్వహిస్తామని నిర్మల రామానాయుడు అన్నారు. రౌడీ షీటర్లకు, బుకీలకు తాను సమాధానం చెప్పవలసిన అవసరం లేదన్నారు. లబ్దిదారులు సొంత ఇంటికి చేరకముందే వారిని బ్యాంకులకు తాకట్టు పెట్టి వారిని రుణగస్తులను చేశారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు.

## దొంగ ఓట్ల వెనుక కథ, స్క్రీన్‌ప్లే మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌దే

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : వాలంటీర్లను ఎన్నికల విధుల నుంచి తొలగించాలని టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. రామ్ ఇన్ఫోకు చెందిన ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ పేరుతో దొంగ ఓట్లను చేర్చే కార్యక్రమం జరుగుతోందని ఆయన ఆరోపించారు. మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడారు. దొంగ ఓట్ల వెనుక కథ, స్క్రీన్‌ప్లే మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌దేనని విమర్శించారు. ఫాం-7 వినియోగం పూర్తిగా ఎన్నికల కమిషనర్ పర్యవేక్షణలో ఉంచాలి. ప్రభుత్వా డేటా అసలు ఎలా బయటకెళ్తోంది? ప్రభుత్వ సిస్టమ్‌లోకి ప్రైవేటు వ్యక్తులు ఎలా వచ్చారు? వాలంటీర్లలో 90శాతం వైసీపీ క్యాడరేనని మంత్రులే చెప్పారు. వాలంటీర్లను ఎన్నికల విధుల నుంచి పూర్తిగా తొలగించాలి. వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా వాలంటీర్లు చేస్తున్న ప్రచారాన్ని నివారించాలి. వాలంటీర్ల మానిటరింగ్‌కు ఫీల్డ్ ఆపరేషన్ ఏజెన్సీని పెట్టారు. వైసీపీ సహాయంతో రామ్ ఇన్ఫో ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ వాలంటీర్ల ద్వారా డేటాను సేకరిస్తోంది. ఆ డేటా మొత్తం ఐప్యాక్‌కు చేరుతోందని విజయ్‌కుమార్ ఆరోపించారు.






# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 15 నవంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 24

| పేజీలు 10+12 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల విదియ మ.1.51, జ్యేష్ఠ తె.4.09 వర్జ్యం. ఉ.9.56 నుంచి ఉ.11.31 వరకు రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.11.21 నుంచి 12.06 వరకు,

## గిరిజనుల అభివృద్ధికి
# పరిపూర్ణ సంక్షేమం

### రూ. 24 వేల కోట్లతో కొత్త పథకానికి నేడు శ్రీకారం

- ఝార్ఖండ్‌లో ప్రారంభించనున్న ప్రధాని
- బిర్సా ముండా జయంతి సందర్భంగా పథకం ప్రారంభం
- మూడోసారి అధికారం ఇవ్వండి
- భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ చేస్తాం
- రాహుల్ 'మూర్ఖ చక్రవర్తి' అని మోడీ చురకలు
- వాస్తవం చూడలేని పార్టీ కాంగ్రెస్

6లో



*దేశంలోని గిరిజనుల సంక్షేమార్థం రూ. 24 వేల కోట్లు ఖర్చు కాగల ఒక పథకాన్ని కేంద్రం బుధవారం ప్రారంభించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ప్రకటించారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని బుధవారం దేశం జరుపుకోనున్న సందర్భంగా ఈ పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రధాని తెలియజేశారు.*

## స్వల్పంగా పెరిగిన బంగారం ధరలు



5లో

- దీపావళి తరువాత చిచ్చుబుడ్డిలా పెరిగిన గోల్డ్ రేటు
- తెలుగు రాష్ట్రాల్లో 22 క్యారెట్ల బంగారం తులం ధర రూ. 55550
- 24 క్యారెట్ల బంగారం తులం ధర రూ. 60600



## బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌పై అవిశ్వాసం లేఖ

- సుయెల్లా బ్రెవర్మెన్ తొలగింపుతో బ్రిటన్ రాజకీయాల్లో కీలక మలుపు
- అధికార కన్జర్వేటివ్ పార్టీలోని 1922 కమిటీకి అవిశ్వాసం లేఖ రాసిన సొంత పార్టీ ఎంపీ

6లో



## కాంగ్రెస్‌తో సర్వనాశనం

8లో

### ఆ పార్టీ అధికారంలోకి వస్తే అంతా ఆగమాగం : సీఎం కేసీఆర్

- ఐదు దశాబ్దాల పాలనలో ఒరగబెట్టిందేమిటి!
- వాళ్ళు వస్తే పథకాలన్నీ బంద్
- ఓటు వేసే ముందు ఆలోచించండి
- కాంగ్రెస్, బిజెపి నేతలు ఎన్నికలప్పుడే వస్తరు
- ఇతర పార్టీల చరిత్ర చూడండి
- వాళ్లకు చరమగీతం పాడండి
- బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం
- పదేళ్ల కింద వలసలు మస్తు
- ఇప్పుడు సాగునీటితో నందనవనం
- రైతుబంధు, 24 గంటల విద్యుత్, ధరణిపై కాంగ్రెస్ కుట్రపూరిత ఆలోచన
- ప్రజాస్వామ్య పరిణితిని చాటండి
- ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్



6లో

## బీఆర్ఎస్ ఎంపీలకు రాజ్యసభ ప్రివిలేజ్ నోటీసులు

- సెప్టెంబర్ 18న ప్రత్యేక సెషన్‌లో ప్లకార్డుల ప్రదర్శన
- నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారని ఆరోపణ
- కేకే, సురేష్ రెడ్డి సహా ఐదుగురికి నోటీసులు
- కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ కార్యకలాపాల్లో ఆటంకాలు ఏర్పడి కౌన్సిల్ గౌరవాన్ని తగ్గించాయని ఠాకూర్ ఫిర్యాదు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## శ్రీలంకలో భారీ భూకంపం

- 6.2 తీవ్రతతో రాజధాని నగరంలో ప్రకంపనలు
- సునామీ భయం?
- హిందూ మహాసముద్రంలో భారీ భూకంపం
- కొలంబోకు ఆగ్నేయంగా భూకంపం కేంద్రం గుర్తింపు




6లో

*శ్రీలంక రాజధాని కొలంబో పరిసరాల్లో మంగళవారం భారీ భూకంపం వణికించింది. రిక్టర్ స్కేల్‌పై 6.2 తీవ్రతతో మధ్యాహ్నం 12.31 గంటలకు కొలంబో చుట్టుపక్కల భూప్రకంపనలు చోటు చేసుకున్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. పరిసరాల్లో భూ ప్రకపంనలతో జనం ఇళ్ల నుంచి పరుగులు తీశారు. 'కొలంబోకు ఆగ్నేయంగా 1,326 కిలో మీటర్ల దూరంలో మంగళవారం (14న) మధ్యాహ్నం 12.31 గంటలకు 6.2 తీవ్రతతో భూకంపం సంభవించింది.. భూకంపం కేంద్రం 10 కిలో మీటర్ల లోతులో ఉంది' అని ఎన్‌సీఎస్ ట్వీట్ చేసింది. అయితే, ఇప్పటి వరకు భూకంపం వల్ల నష్టం గురించి ఎటువంటి సమాచారం తెలియరాలేదని పేర్కొంది.*

## 6 గ్యారెంటీలు కాదు
# ఆరు నెలలకొక సీఎం

### తెలంగాణలో కాంగ్రెస్‌కు లీడర్లు లేరా?

- బయట రాష్ట్రాల నుంచి దిగుమతి ఎందుకు?
- టీవీల్లో బలిసి కొట్టుకుంటుండ్రు
- డబ్బులతో మిడిసి పడుతుండ్రు
- కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగిన మంత్రి కేటీఆర్
- చిట్యాలలో రోడ్డు షో
- చిరుమర్తి లింగయ్యను గెలిపించాలంటూ విన్నపం

కాంగ్రెస్ గెలిస్తే సీఎం ఎవరో తెలియదని రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. ఆ పార్టీతో తెలంగాణ రాష్ట్రమంతా అస్తవ్యస్తమేనని పేర్కొన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కు మద్దతుగా మంగళవారం రోడ్ షోలో పాల్గొన్న కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులు టీవీల్లో బలిసి కొట్టుకుంటున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ డబ్బులతో మిడిసిపడుతున్నారని మండిపడ్డారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గోస పడ్డామని, మళ్లీ కాంగ్రెస్ కు అధికారం ఇస్తే రాష్ట్రం నాశనం అవుతుందని అన్నారు.



8లో

## అంతా ఇంతే!



రోజుకో గ్యారంటీ గురించి చెబుతారేమో...

## బీఆర్ఎస్ కెసిఆర్ ఫ్యామిలీ వికాస్



8లో

### కాంగ్రెస్ రాహుల్ ఫ్యామిలీ వికాస్

- హామీలు అమలు చేయని పార్టీలు
- ప్రజలను మోసం చేసే పార్టీలు
- తెలంగాణ వస్తే కాపలా కుక్కలా ఉంటానని చెప్పి
- అధికారంలోకి వచ్చాక గుంటనక్కలా వ్యవహరిస్తున్నారు
- ఎంఐఎం గతంలో కాంగ్రెస్‌తో దోస్తు
- ప్రస్తుతం టిఆర్ఎస్‌తో దోస్త్
- రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్

## జీతాలడిగితే బూట్లు, గుర్రాలతో తొక్కించిండ్రు

- కెసిఆర్‌ను తట్టుకోలేక కాంగ్రెస్ బిజెపి ఒక్కటైండ్రు
- వాళ్లు ఎన్ని ట్రిక్కులు పన్నినా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టుడు పక్కా
- కాంగ్రెస్ పథకాలన్నీ తుస్సే
- వాళ్లు వచ్చేది లేదు- అమలు చేసేది లేదు
- బిజెపికి అమ్ముడు తప్ప కొనుడు తెలవదు
- అది కార్పొరేట్ల పార్టీ
- తెలంగాణ భవన్‌లో 44 కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళన
- బిఆర్ఎస్‌కు ఓటేయాలంటూ కార్మిక వర్గాలను కోరిన మంత్రి హరీష్‌రావు



6లో

సూర్య
హైదరాబాద్
బుధవారం
15 నవంబర్ 2023



# సంపాదకీయం

editpage@suryaa.com

భారత గ్రంథాలయ సంఘం, ఐఎల్ఏ చొరవతో 1968 నుంచి ప్రతి ఏట పండిట్ నెహ్రూ జన్మదినం సందర్భాన్ని ఆసరాగా చేసుకొని 14 – 20 నవంబర్ తేదీల్లో దేశవ్యాప్తంగా "జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు" ఘనంగా నిర్వహించుట ఆనవాయితీగా మారింది. విజ్ఞాన వితరణలో గ్రంథాలయాల విశేష కృషి, విధి నిర్వహణలో లైబ్రేరియన్ల అకుంఠిత దీక్ష, లైబ్రరీ సేవలందించే సిబ్బంది నిస్వార్థ సేవా గుణాలు, విజ్ఞాన సమాజ స్థాపనలో లైబ్రరీల అమూల్య సేవలను గుర్తు చేసుకుంటూ, ప్రచారం చేస్తూ గ్రంథాలయ వారోత్సవాలను భక్తి భావంతో వేడుకల వలె జరుపు కోవడం సముచితంగా ఉంటుంది. గ్రంథాలయాల వినియోగంతో అందరికీ చదవడ మనే సద్గుణం అలవడడం శుభ పరిణామంగా భావించాలి. పుస్తకాలు కొలువుండే అక్షరాలయంతో మానవ మేధస్సు చురుకుదనం పెరుగుతుంది. మద్రాసుకు చెందిన ఎస్.ఆర్.రంగనాథన్ (09 ఆగష్టు 1892 – 27 సెప్టెంబర్ 1972) జీవితం గ్రంథాలయ అధికారిగనే కాకుండా గ్రంథాలయాల ప్రాధాన్యాలను వ్యాప్తి చేయడంలో జాతీయ అంతర్జాత గుర్తింపును పొంది "భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడి (ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్)"గా పేరు తెచ్చుకున్నారు. గ్రాంథాలయ ఉద్యమంలో నాయకుడిగా ముందుండి పుస్తక బాంఢాగారాల విలువను ప్రజలకు వివరించే యజ్ఞంలో పాలుపంచుకున్నందుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత 'అయ్యంకి వెంకట రామయ్య' గారిని 'గ్రంథాలయ పితామహుడు లేదా గ్రంథాలయ ఉద్యమ రూపశిల్పి'గా పిలవడం కూడా జరుగుతున్నది. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా/మండల/పాఠశాల స్థాయిల్లో విద్యార్థులకు కథల పోటీలు, గ్రంథాలయాలకు

## పుస్తక పఠన పట్ల ఆసక్తి తగ్గుతోందా?

సంబంధించిన క్విజ్ పోటీలు, పుస్తక సమీక్షలు, రీడింగ్ పోటీలు, పుస్తక ప్రదర్శనలు, పోస్టర్ మేకింగ్ పోటీలు, గ్రంథాల యాల ప్రాధాన్యంలో వ్యాస/వక్తృత్వ/డిబేట్ లాంటి పోటీలను నిర్వహించడం సముచి తంగా ఉంటుంది. పుస్తక పఠనంతో విశ్వ దర్శనం, మానసిక మేధో వికాసం, బంగారు భవిష్యత్తు నిర్మాణం, సమాజ గుర్తింపు ప్రయోజనాలు ఒనగూడుతాయి. ఈ వారోత్సవాల్లో పుస్తకాలను ముద్రించే వ్యక్తులు/సంస్థలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎన్‌జిఓలు, బుక్ సెల్లర్స్,గ్రంథాలయ అధికారులు లాంటి వ్యక్తు లను గుర్తించి ఘనంగా సన్మానించడం కూడా నిర్వహించుకోవచ్చు. అరుదైన పుస్త కాలకు నెలవులు లైబ్రరీలు. విజ్ఞాన వితరణతో మేధస్సును పదును పెడుతూ, సమాజాన్ని సన్మార్గంలో నడపడానికి, వ్యక్తిత్వ మేధో వికాసానికి, ఆకర్షణీయ ఉద్యోగ సాధనకు, పేద యువతకు ఉచిత జ్ఞాన వితరణలో గ్రంథాలయాలు ఎనలేని సేవలను చేస్తున్నాయి. నేటి డిజిటల్ యువతలో చదివే అలవాటు సన్నగిల్లుతున్నది. చదవడం తగ్గితే అజ్ఞానం రాజ్యమేలుతుంది. అజ్ఞాన సమాజం అశాంతికి ఆజ్యం పోస్తుంది. నేడు ప్రతి ఊరు వాడల్లో గ్రాంథాలయాలను ఏర్పాటు చేయడం, సక్రమం గా వినియోగించుకోవడం, యువతను పుస్తక పఠన వైపు ఆకర్షించడం, అన్ని రకాల పుస్తకాలు, పత్రికలను అందుబాటులో ఉంచడం లాంటి ఆదర్శ లక్షణాలను అలవర్చుకొని విజ్ఞాన సంపన్న సమాజ స్థాపనకు పునాదులు వేస్తూ పుస్తకాలను జ్ఞాన నిధులు భావిద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## బీసీల సంక్షేమానికి కృషి చేస్తున్న బిజెపి

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా బీసీ నేతనే ఉంటారని భారతీయ జనతా పార్టీ అధిష్టానం ప్రకటించడంతో తెలంగాణ రాజకీయాలలో సంచలన మార్పులకు కేంద్రంగా మారింది. దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడీ బీ. ఆర్. యస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటి నుండి ఈ 9 సంవత్సరాల పరిపాలనలో కేసీఆర్ ప్రభుత్వం కూడా బీసీల సంక్షేమానికి చేసిందేమి లేదని బీసీలు గ్రహించారు, అందుకే ప్రత్యామ్నాయంగా ఉన్న బిజెపిని గెలిపించేందుకు రాష్ట్రంలోని బీసీలంతా ఒక నిర్ణయానికి వచ్చారనేది స్పష్టమౌతుంది. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 60 శాతం బీసీల జనాభానే ఉండడంతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలలోని దాదాపు అన్ని నియోజకవర్గాలలో గెలుపు ఓటములను శాసించేది బీసీలే, ఆ కోణంలో ఆలోచించిన కాంగ్రెస్, బీ. ఆర్. యస్ పార్టీలు ఏ విధంగానైనా బీసీల ఓట్లను పొంది అధికారంలోకి రావాలని నిర్ణయించుకొని బీసీల ఓట్ల కోసం ఆరాటపడ్డాయి. కాంగ్రెస్, బీ. ఆర్. యస్ పార్టీలు బీసీల ఓట్లను పొందడం కోసం మేనిఫెస్టోలో ఆచరణ సాధ్యం కానటువంటి హామీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదు. ఈ తరుణంలో బీసీలకు అన్ని రకాలుగా న్యాయం జరగాలంటే బిజెపినే ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని బీసీలు కోరుకుంటున్నారు.

బీసీ సామాజికవర్గానికి చెందిన నరేంద్రమోదీని భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రిని చెయ్యడం, చరిత్రలోనే మొట్టమొదటిసారిగా కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బీసీలను కేంద్ర మంత్రులను చెయ్యడంతో బిజెపి ప్రభుత్వం బీసీలకు ఇచ్చే ప్రాధాన్యతను గురించి దేశవ్యాప్తంగా చాటి చెప్పడం జరిగింది. 9 సంవత్సరాల నరేంద్రమోదీ పాలన కాలంలో దేశంలో ఉన్న అన్ని సామాజిక వర్గాలు ఆర్థికంగా శక్తివంతంగా తయారయ్యేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవారికి మేమున్నామనే భరోసాను కేంద్ర ప్రభుత్వం కల్పించింది. అయితే జనాభా రీత్యా వెనుకబాటుకు గురి అవుతున్న బీసీలను కూడా అన్ని కులాల మాదిరిగా ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన " విశ్వకర్మ యోజన " బీసీల అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలవనుంది. అన్ని పార్టీలు ప్రకటించిన జాబితాలలో బీసీలకు అధిక స్థానాలకు కేటాయించిన పార్టీ భారతీయ జనతా పార్టీ. బీసీలు కలలు కన్న విధంగా బీసీల సంక్షేమం జరగాలంటే బీసీలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చే బిజెపి పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావాలి. అయితే కాంగ్రెస్ , బీ. ఆర్. యస్ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని పూరించేందుకు భారతీయ జనతా పార్టీ బలమైన అడుగులు వేసి బీసీ సంక్షేమానికి పాటుబడుతుంది.

పేదల సంక్షేమం , దేశ అభివృద్దే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతున్నందుకే దేశ ప్రజలు బిజెపిని ఆశీర్వదిస్తున్నారు. 2004 నుండి 2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రభుత్వ పాలనలో బీసీల సంక్షేమం అంతంతమాత్రంగానే జరిగింది, కానీ 2014 వ సంవత్సరంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడంతో 2014 నుండి 2023 మధ్య తొమ్మిది సంవత్సరాల కాలంలో బీసీలు ఆర్థికంగా, సామాజికంగా గణనీయమైన అభివృద్ధిని సాధించారు.

**కేతూరి శ్రీరామ్, 9640300169**

# బీసీలకు సీఎం పదవి ప్రకటనతో కమలం విప్పారుతోందా?

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

■ అయితే సంప్రదాయ మద్దతుదారుల్లో అసంతృప్తి నెలకొంది! ■ వర్గీకరణ అంశాన్ని ఎత్తుకోవడంతో ఎస్సీల్లో ఇతర వర్గాలకు దూరం ! ■ ఇతర వర్గాల మధ్య ద్వేష భావం పెంచుతుందన్న ఆందోళన ■ ఆ వర్గాలన్నీ బీజేపీకి అండగా ఉంటాయన్న గ్యారంటీ ఉందా ? ■ గెలుపే ధ్యేయంగా టికెట్ల పంపిణీ సాగిందంటున్న కేడర్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. కమలం విప్పారుతోంది! శ్రేణుల్లో మళ్లి జోష్ కని పిస్తోంది. మధ్యలో వదలినట్టు కనిపించినా మళ్లి తేటపడింది. శక్తియుక్తులను కూడగట్టుకుని విజృంభిస్తోంది. ఇందుకు మోడీ– షాల ద్వయం ప్రధాన కారణం కాగా, బీసీ సీఎం మంత్రోచ్ఛారణ శ్రేణులకు ఇంధనం గా మారిపోయింది. పైగా జనసేనాని పవన్ కల్యాణ్ జతకలిశారు. అగ్నికి వాయువు తోడైనట్టు సంఘ్‌పరివార్ రెట్టించిన ఉత్సా హంతో ఉరకలు వేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల మళ్లి త్రిముఖ పోరుగా పరిస్థితి మారిందని పరిశీలకులు చెబుతున్నారు. కర్నాటక ఫలితాలు, తదనంతర పరిణామా లతో నెమ్మదించిన భాజపా గ్రాఫ్ తృతీయ స్థానానికి పడిపోయిందని చాలామంది భావించారు. దీనికితోడు కాంగ్రెస్ మరింత విజృంభించడంతో ఆవిధమైన విశ్లేషణలు సాగాయి. కాని, హఠాత్తుగా కమలదళం రూటు మార్చింది. కారణాలు ఏమైనా రాష్ట్ర నాయకత్వం మార్పుతో శ్రేణుల్లోనూ, జనంలోనూ నెలకొన్న నిరుత్సాహాన్ని గమనించింది. హస్తినలో అగ్రనేతల మేధోమథ నంతో సమరానికి కొత్త ఆయుధాలను అవ సరమని గుర్తించారు. ఇందుకు బ్రహ్మ స్త్రాన్ని బయటకు తీయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర నేతలు కూడా వివరించారు. దీంతో బీసీ సీఎం అస్త్రాన్ని భాజపా ఎక్కు పెట్టింది. దీంతో ఒక్కసారిగా పరిస్థితిలో మార్పొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా శ్రేణుల్లో ఉత్సాహంతో పాటు బీసీ వర్గాల్లో చలనం వచ్చింది. ఆయా వర్గాలన్నీ కమలం వైపు చూడడం మొదలు పెట్టాయి. ఇన్నాళ్లకు తమకు గుర్తింపు వచ్చే అవకాశం ఉందని ఆయా వర్గాల నేతల్లో చురుకుదనం మొదలైంది. ముఖ్యంగా ముదిరాజ్, మున్నూరు కాపు, తదితర బీసీ వర్గాల్లో ఆలోచనా ధోరణి మారిందని చెబుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రయత్నాలను భారతీయ జనతా పార్టీ చేస్తున్న ప్రయత్నాలతో పోలిస్తే భిన్నత్వం కనిపిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫలానా వర్గాన్ని దూరం చేసుకోవాలని అనుకోవడం లేదు. తాము అందరి కోసం ఆలోచిస్తామన్నట్లుగా ప్రకటనలు చేస్తున్నాయి. కానీ బీజేపీ మాత్రం బిన్నంగా వెళ్తోంది. బీసీని సీఎం చేస్తామని ప్రకటించింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ప్రకటించింది. పవన్ కల్యాణ్‌తో పొత్తులు పెట్టుకుంది. ఈ వ్యూహాలతో బీజేపీ ఎంత ప్లస్ అవుతుందో కానీ.. బీజేపీ ఓటు బ్యాంక్ గా ఉన్న కొన్ని వర్గాలు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయన్న అభిప్రాయం మాత్రం రాజకీయ నిపుణుల్లో వ్యక్తమవుతోంది.

భారతీయ జనతా పార్టీకి ఓ ప్రత్యేకమైన ఓటు బ్యాంక్ ఉంటుంది. ఆ ఓటు బ్యాంక్ ఎలాంటిదో బీజేపీకి స్పష్టంగా తెలుసు. ఉత్తరాదిలో అయినా.. దక్షిణాదిలో అయిన అగ్రకులాల్లోనే ఎక్కువగా బీజేపీకి మద్దతుదారులు ఉంటారు. అయితే ఇతర బీసీ కులాల్ని ఆకట్టుకోవడం ద్వారా ఈ సారి తెలంగాణ ఎన్నికల్లో బలమైన ముద్ర వేయడానికి బీజేపీ తన రూటు మార్చింది. బీసీ ముఖ్యమంత్రి నినాదాన్ని అందుకుంది. ఈ నినాదం వల్ల బీసీలంతా ఏకపక్షంగా బీజేపీకి మద్దతు పలుకుతారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ఎందుకంటే.. వందల్లో ఉన్న బీసీ సామాజిక వర్గాలు రాజకీయ పరంగా ఐక్యంగా లేవు. వివిధ పార్టీలకు మద్దతుదారులుగా ఉంటున్నారు. దీనికి కారణాలు ఉన్నాయి. ఆయా ప్రభుత్వాల్లో తమకు మేలు జరిగితే.. వారికి మద్దతు ఇస్తూంటారు. బీసీల్లో ముఖ్యమంత్రి అయ్యేది ఒక సామాజికవర్గం వారే. బీసీల్లో బలమైన వర్గాలుగా ఉన్న ముదిరాజ్ లేదా గౌడ్ లేదా మున్నూరు కాపు సామాజికవర్గాల నుంచి ఒకరు సీఎం అవుతారు. గౌడ్ వర్గం బీజేపీ లో బలమైన నేత లేరు. మున్నూరు కాపు వర్గం నుంచి బండి సంజయ్, ముదిరాజ్ వర్గం నుంచి ఈటల ఉన్నారు. మరి బీసీల్లోని మిగతా సామాజికవర్గాలు బీజేపీకి మద్దతు ఇవ్వడం కష్టమేనన్న వాదన వినిపిస్తోంది. ఆ మాటకొస్తే.. ముదిరాజ్, మున్నూరు కాపు వర్గాలు




కూడాపూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తాయా అన్నది కూడా డౌటే. కానీ బీసీ నినాదం ఎత్తుకోవడం వల్ల..బీజేపీకి సంప్రదాయంగా ఉండే.. అగ్రవర్ణాల ఓటర్ల మద్దతు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. బీజేపీ కూడా తమను పట్టించుకోవడం లేదన్న భావన పెరిగితే... మరింత నష్టం జరుగుతుంది.

ఎస్సీ వర్గీకరణ వివాదాన్ని బీజేపీ తమకు అంటించుకుందన్న వాదన ఓ వర్గం బీజేపీ నేతల్లో వినిపిస్తోంది. ఇది సున్నితమైన విషయం ప్రస్తుతం పదిహేను ఎస్సీ రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. మాల, మాదిగ అనే వర్గీకరణ లేకుండా రెండు వర్గాలను దళితులుగా చూస్తున్నారు. మాల, మాదిక వర్గాలు కాకుండా దళిత వర్గాల్లో 57 ఇతర కులాలు కూడా ఉన్నాయి. కానీ వారి జనాభా దళిత వర్గాలల్లో ఇరవై శాతం మాత్రమే ఉంటారు. ఎస్సీ వర్గీకరణ అనే డిమాండ్ కేవలం మాదిగ వర్గాల నుంచే వస్తోంది. ఈ కోటాలో మాలలే ఎక్కువగా లబ్ధి పొందుతున్నారనే చర్చ నిజానికి 1970 దశకంలోనే మొదలైంది. 1972 నుంచి మొదలై, ముఖ్యమంత్రులు మారిన ప్రతిసారీ మాదిగ నేతలు వారిని కలవటం, ఈ అంశాన్ని లేవనెత్తుతూ వారికి విజ్ఞప్తులు అందజేయడం జరుగుతూ వస్తోంది. వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఉద్యమం ప్రారంభించింది. అది ఇప్పటికీ కొనసాగుతోంది. అందుకే రాజకీయ పార్టీలు ఎవర్నీ దూరం చేసుకోలేక పరిశీలన చేస్తామని చెబుతూ వస్తున్నాయి. ప్రధాని మోదీ సభలో ఓ యువతి కరెంట్ పోల్ ఎక్కి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేసిన నినాదాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ సభకు బీజేపీలోని మాల సామాజికవర్గ నేతలు హాజరు కాలేదు. వారు పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీల్లోని ఇతర సామాజికవర్గాలు కూడా వర్గీకరణపై అంత సుముఖంగా లేరు. ఇప్పుడు మాదిగ వర్గాన్ని ఆకట్టుకునేందుకు బీజేపీ ఇతర వర్గాలన్నింటినీ దూరం చేసుకున్నట్లయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

భారతీయ జనతా పార్టీ సోషల్ ఇంజినీరింగ్ పేరుతో చేస్తున్న ఈ రాజకీయం వల్ల.. సమాజంలో కలసి మెలసి ఉంటున్న కొన్ని వర్గాల మధ్య దూరం పెరుగుతుందన్న ఆందోళన కూడా రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. బీసీలు, అగ్రవర్ణాల మధ్య ఓ రకమైన ద్వేష భావాన్ని పెంచుతుందన్న వాదన వినిపిస్తోంది. అదే సమయంలో దళితులే అయినా ఇప్పటికే మాల, మాదిగ సామాజికవర్గాల మధ్య వర్గీకరణ పేరుతో ఏర్పడిన గ్యాప్ మరింత పెరుగుతుందని అంటున్నారు. ఇలాంటివి రాజకీయాల్లో సహజమే అయినా.. సమాజంలో కుల ప్రభావాన్ని.. రాజకీయాల్లో కులాల మధ్య వివాదాల్ని మరింత పెంచుతుందన్న ఆందోళన కూడా ఉంది.

తెలంగాణ రాష్ట్రానికి ప్రస్తుత పరిస్థితుల్లో బీసీ ముఖ్యమంత్రి ఎంతో అవసరమన్న అంశాన్ని భాజపా గుర్తించిందని, అందుకే మోడీ–షా ద్వయం ఈ హామీ ఇచ్చినట్టు చెబుతున్నారు. అధిక శాతం ఉన్న బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే ముఖ్యమంత్రి పీఠం వారికి దక్కాల్సిందేనన్నది వారి వాదన. ఇప్పటికే పట్టణ ప్రాంత ప్రజలు, విద్యాధికులు భాజపాకే అనుకూలంగా ఉన్నారని, రానున్న రోజుల్లో బీసీ సీఎం నినాదం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి తమకు అనుకూలంగా మారుతుందని వారు నమ్ముతున్నారు. మళ్లీ%ఽ% గ్రాఫ్ పెరగడం ప్రారంభమైందని, యువత తమ ప్రధాన బలంగా మారుతోందన్నది వారి వాదన. జనసేనాని కలవడంతో పరిస్థితులు మరింత వేగంగా మారుతున్నాయని చెబుతున్నారు.

కాగా బీజేపీ ఈ ఎన్నికల్లో సోషల్ ఇంజనీరింగ్ చేస్తోంది. బీసీ, కాపు, మాదిగ వర్గాలను ఆకట్టుకుని ఎన్నికల్లో గెలవాలనుకుంటోంది. దానికి తగ్గ నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాల వల్ల ఇతరులు పార్టీకి దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. మరి ఈ వర్గాలు అయిన పూర్తి స్థాయిలో బీజేపీని నమ్ముతాయా అన్నదే అసలు ప్రశ్న. బీజేపీ ప్రస్తుతం వెనుకబడిందన్న ప్రచారం జరుగుతోంది. ఇలాంటి సమయంలో గెలిచే పరిస్థితి లేదని ఓటర్లు బీజేపీని ఎంపిక చేసుకోకపోతే మొదటికే మోసం వస్తుంది. అంటే.. సంప్రదాయ ఓటు బ్యాంకును కోల్పోవాల్సి వస్తుంది.. అలాగే కొత్తగా టార్గెట్ చేసుకున్న వారూ కలసి రారు. అంటే రెంటికి చెడ్డ రేవడి అవుతుంది. బీజేపీకి ఇలాంటి పరిస్థితే పొంచి ఉంది.

కాగా మరోవైపు బీసీ నినాదాన్ని అధికార బీఆర్ఎస్ తో పాటు విపక్ష కాంగ్రెస్ సైతం వల్లె వేస్తోంది. రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ఉండే బీసీకి రాజ్యాధికారం కట్టబెట్టాలన్న నినాదం అంతకంతకూ ఎక్కువ అవుతున్న సంగతి తెలిసిందే. మరి.. మాటల్లో బీసీల మీద ప్రేమ పొంగించే రాజకీయ పార్టీలు.. కీలకమైన ఎన్నికల్లో తమ అభ్యర్థులుగా బీసీలను ఎంతమందిని ఎంపిక చేశారు? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ప్రధాన రాజకీయ పార్టీలు ప్రకటించిన అభ్యర్థుల్ని చూసినప్పుడు బీసీలకు ఆయా పార్టీలు కేటాయించింది ఎంతమందికి? అన్న విషయంపై క్లారిటీ రానుంది. రాష్ట్రవ్యాప్తంగా బీసీ అభ్యర్థుల్ని ఏ పార్టీ ఎక్కువగా నిలిపింది అన్న విషయంలోకి వెళితే.. అధికార పార్టీ 24 మంది బీసీ అభ్యర్థులకు టికెట్లు ఇస్తే.. కాంగ్రెస్ పార్టీ 23 మంది బీసీలను అభ్యర్థిలను ఎంపిక చేసింది. 2018 ఎన్నికల అనుభవాన్ని తీసుకున్న కాంగ్రెస్ పార్టీ బీసీలకు టికెట్ల కేటాయింపులో పెద్ద పీట వేసింది.

లోక్ సభ నియోజకవర్గానికి రెండు చొప్పున 34 మంది బీసీలకు సీట్లు ఇవ్వాలని భావించారు. అయితే.. అభ్యర్థుల ఎంపిక.. గెలుపు ఓటముల అంశంతో పాటు.. ఆర్థిక అంశాల్ని కూడా పరిగణలోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థుల్ని ధీటుగా ఎదుర్కొనే వారికే పెద్దపీట వేసినట్లుగా చెబుతున్నారు. కాంగ్రెస్ జాబితాలో అత్యధికంగా రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారు. మొత్తం 43 మంది రెడ్డిలకు ఇవ్వటం కనిపిస్తోంది. రేవంత్ రెడ్డి రెండు చోట్ల పని చేస్తున్నారు. రెడ్ల తర్వాత వెలమలకు 9 సీట్లు. బ్రాహ్మణ.. కమ్మ సామాజిక వర్గానికి మూడేసి చొప్పున సీట్లు దక్కాయి. 58 శాతం సీట్లు అగ్రవర్ణాలకు.. ముస్లిం మైనార్టీలకు ఆరు సీట్లు దక్కాయి.

బీసీలకు దక్కిన 23 సీట్లలో మున్నూరు కాపులకు ఐదు.. యాదవులకు రెండు.. గౌడలకు నాలుగు.. కురుములకు రెండు.. ముదిరాజులకు మూడు.. ఆర్య మరాఠా బొందిలి.. చిట్టెపురెడ్డి.. వాల్మీకి.. మేరు పద్మశాలి.. రజకులకు ఒక్కొక్కరికి సీట్లు దక్కాయి. 19 ఎస్సీ రిజర్వు సీట్లలో పది మాదిగలకు.. తొమ్మిది మాలలకు ఇచ్చారు. ఎస్టీ రిజర్వులోని 12 సీట్లలో 7 లంబడాలకు.. నాలుగు కోయిలకు.. ఒకటి గోండు జాతికి ఇచ్చారు. తాము చెప్పే బీసీ నినాదానికి మర్యాదను ఇస్తూనే.. ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా టికెట్ల పంపిణీ సాగటం గమనార్హం. మరి.. తుది ఫలితం ఎలా ఉంటుందో చూడాలి.

# కేసీఆర్ మానసపుత్రిక "కాళేశ్వరం" భవిష్యత్తు?

■ సీడబ్ల్యూసీకి అస్సలు బాధ్యత లేదా! ■ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి మేడిగడ్డ ఆయువుపట్టు ■ ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్స్ దెబ్బతిన్న వైనం ■ ప్రమాద గంటలు మ్రోగిస్తున్న నేషనల్ డ్యాం సేఫ్టీ సంస్థ నివేదిక ■ నదుల అనుసంధానానికి ఇచ్ఛంపల్లి నుండే శ్రీకారానికి ప్రతిపాదన

**టి. లక్ష్మీనారాయణ,**
**94909 52221**

గోదావరి నదిలో ప్రాణహిత ఉపనది కలిసిన తర్వాత దాదాపు 20 కి.మీ. దిగువన కాళేశ్వరం గ్రామం వద్ద కేసీఆర్ ప్రభుత్వం లక్ష్మీ(మేడిగడ్డ) బ్యారేజీని నిర్మించింది. అది సముద్ర మట్టానికి ం100 మీ. ఎత్తులో ఉన్నది. ఈ బ్యారేజీ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి ఆయువు పట్టు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్స్ దెబ్బతిని –కుంగడం, దాని పైభాగంలో అనుబంధంగా నిర్మించబడిన అన్నారం బ్యారేజీ నుండి ఊట రూపంలో నీరు క్రిందికి ప్రవహిస్తుండడంతో తీవ్ర ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతున్నది. నేషనల్ డ్యాం సేఫ్టీ సంస్థ నివేదిక ప్రమాద హెచ్చరిక గంటలు మ్రోగిస్తున్నది. ఒకసారి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం యొక్క పూర్వరంగాన్ని గుర్తు చేసుకోవడం కూడా అవసరం. దేశంలో గంగా నది తర్వాత రెండవ అతిపెద్ద నది గోదావరి. బచావత్ ట్రిబ్యునల్ 1980లో గోదావరి నదీ పరివాహక రాష్ట్రాల మధ్య కుదిరిన అంతర్రాష్ట్ర నీటి పంపిణీ ఒప్పందాల ప్రాతిపదికన తీర్పు ఇచ్చింది. ఆ అవార్డు మేరకు 75% ప్రామాణికంగా నికర జలాలు నాటి ఆంధ్రప్రదేశ్ కు 1469 టియంసిలు దక్కాయి. తెలంగాణ భూభాగం సముద్ర మట్టానికి ం100 నుండి ం700 మీ. ఎత్తులో ఉన్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నదిపై శ్రీరాం సాగర్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులను నిర్మించింది. మిగిలిన లక్షలాది ఎకరాల భూములకు గోదావరి నదీ జలాలను అందించాలంటే ఎత్తిపోతల పథకాలే శరణ్యం. ఇంద్రావతి నది గోదావరిలో కలిసిన తర్వాత దిగువన ఇచ్చంపల్లి వద్ద బ్యారేజీ నిర్మించాలన్న ప్రతిపాదన బచావత్ ట్రిబ్యునల్ కాలం నుండే ఉన్నది. గోదావరి – కృష్ణా – పెన్నా – కావేరీ నదుల అనుసంధాన పథకాన్ని ఇచ్చంపల్లి నుండే చేపట్టాలన్న ప్రతిపాదన కూడా చర్చనీయాంశంగా ఉన్నది. కేంద్ర జల సంఘం నీటి లభ్యతపై సమగ్ర అధ్యయనంచేసి తుమ్మిడిహట్టి వద్ద 75% ప్రామాణికంగా 165 టీఎంసీ నికర జలాలు మరియు 63 టీఎంసీ మిగులు జలాలు లభిస్తాయని అంచనా వేసి, ఎగువ రాష్ట్రాల నుంచి ప్రవహించే 63 టీఎంసీల మిగులు జలాలు భవిష్యత్తులో లభించే అవకాశం ఉండకపోవచ్చని కూడా స్పష్టం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రాణహిత – చేవెళ్ళ సుజల స్రవంతి పథకాన్ని 2007–08 సం.లో రూపొందించింది. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మించి, 160 టీఎంసీలను తరలించి, 16.40 లక్షల ఎకరాల సాగు లక్ష్యంగా నిర్దేశించుకొని, నిర్మాణం చేపట్టింది. దాదాపు ఎనిమిది వేల కోట్ల రూపాయలు వ్యయం కూడా చేసిందని చెప్పబడుతున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విభజన జరిగింది. కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో ఈ ప్రాజెక్టుపై సంప్రదింపులు చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద ం148 మీ. ఎత్తులో ప్రాజెక్టు నిర్మించుకోవడానికి మహారాష్ట్ర ప్రభుత్వం కూడా అంగీకరించింది. గోదావరి నదిపై 20 టియంసిల నిల్వ సామర్థ్యంతో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయరు కూడా ం148 మీ. ఎత్తులోనే ఉన్నది. అంటే, ఎల్లంపల్లి రిజర్వాయరు వరకు దాదాపు "గ్రావిటీ" మీదనే నీటిని తుమ్మిడిహెట్టి నుండి చేర్చవచ్చని కొందరు ఇంజనీర్లు, కొన్ని రాజకీ



య పార్టీలు మరియు రైతు సంఘాలు కూడా సానుకూల అభిప్రాయాలు వెల్లడించాయి. ఇంతజరిగాక, కేసీఆర్ మనసు మార్చుకున్నారు.

"తుమ్మిడిహెట్టి వద్ద అవసరమైన నీరు లభించదని, మేడిగడ్డ వద్ద అయితే 284 టీఎంసీలు లభిస్తాయని కేసీఆర్ ప్రభుత్వం అంచనా వేసింది. ప్రాణహిత – చేవెళ్ళ ప్రాజెక్టును రెండుగా విడగొట్టింది. ఒకటి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్టు. ప్రాణహిత నదిలో వైన్ గంగ, వార్ధా నదుల సంగమం అయ్యే తుమ్మిడిహెట్టి వద్ద ఒక బ్యారేజీ నిర్మించి, 20 టీఎంసీ నీటిని మళ్లించి, ఉమ్మడి అదిలాబాదు జిల్లాలో రెండు లక్షల ఎకరాల సాగుకు నీళ్ళందించడం లక్ష్యం. రెండవది, గోదావరి నదిలో ప్రాణహిత కలిసిన తర్వాత 20 కి.మీ. దిగువన కాళేశ్వరం గ్రామం సమీపంలో మరొక ఎత్తిపోతల పథకం నిర్మాణం. ఆ ప్రాజెక్టులో భాగంగా లక్ష్మీ (మేడిగడ్డ) బ్యారేజీని నిర్మించి, 195 టీఎంసీలను తరలించి, 18,25,700 ఎకరాలకు సాగు నీరు అందించాలన్న లక్ష్యంతో ప్రాజెక్టును "రీడిజైన్" చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆయకట్టుతోపాటు శ్రీరాం సాగర్ ప్రాజెక్టు మొదటి దశ, రెండవ దశ మరియు వరద ప్రవాహ కాలువ, సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టుల క్రింద ఉన్న 18,82,970 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు నీటిని అందజేస్తామని కూడా కేసీఆర్ ప్రకటించారు. ప్రాణహిత – చేవెళ్ళ పథకంలో ప్రస్తావించిన మేరకు హైదరాబాదు మరియు సికింద్రాబాదు జంటనగరాలకు 30 టీఎంసీ మరియు గ్రామాలకు 10 టీఎంసీ త్రాగునీరు, పారిశ్రామిక అవసరాలకు 16 టిఎంసి సరఫరా చేస్తామని, తదనుగుణంగా 148 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో మేడిగడ్డ (ం103 మీ.)తో సహా మొత్తం 20 జలాశయాల నిర్మాణానికి పూనుకొన్నారు.

మేడిగడ్డ ప్రధాన బ్యారేజీ నుంచి తరలించే 195 టీఎంసీలతోపాటు ఎల్లంపల్లి రిజర్వాయరు నుంచి మరో 20 టీఎంసీ మరియు 25 టీఎంసీల భూగర్భ జలాలను కలిపి మొత్తం 240 టీఎంసీలు వినియోగ లక్ష్యంగా ప్రాజెక్టు నివేదికను రూపొందించి కేంద్ర జల సంఘానికి పంపారు. 2018 జూన్ 14న జరిగిన సీడబ్ల్యూసీ సాంకేతిక సలహా కమిటీ 136వ సమావేశం ఆమోదించిన నివేదిక మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద వార్షిక సాగు భూమి 23,75,911 ఎకరాలు, వివిధ ప్రాజెక్టుల క్రింద స్థిరీకరణ 18,83,012 ఎకరాలు, మొత్తం 42,58,923 ఎకరాలుగా పేర్కొనబడింది. అలాగే, 4,627 మెగా వాట్స్ విద్యుత్తు అవసరమని, 2015 –16 ధరల ప్రకారం అంచనా వ్యయం రు.80,190 కోట్లుగా పేర్కొనబడింది. ప్రాజెక్టు నిర్మాణానికి లక్ష నుండి లక్షా ఇరవై ఐదు వేల కోట్ల వరకు అప్పుచేసిమరీ వ్యయం చేసిందన్న విమర్శలను నేడు కేసీఆర్ ప్రభుత్వం ఎదుర్కొంటున్నది.

2019 జూన్ 21న ప్రాజెక్టును ప్రారంభించారు. ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకమని కేసీఆర్ ప్రభుత్వం అభివర్ణించింది. మేడిగడ్డ బ్యారేజీ పంప్ హౌస్ నుండి మొదటి ఏడాది రోజుకు రెండు టియంసిల చొప్పున 90 రోజుల్లో 180 టియంసిలు, రెండవ ఏడాది నుంచి రోజుకు మూడు టియంసిల చొప్పున తరలిస్తామని చెప్పారు. అటుపై మరొక అడుగు ముందుకేసి కాళేశ్వరం ప్రాజెక్టు నుండి జూన్ – నవంబరు మధ్య 360 టియంసిలు, నవంబరు – జూన్ మధ్య మరో 40 టియంసిలు, మొత్తం 400 టియంసిలు తరలిస్తామని చేసిన ప్రకటనలు విధితమే. సహజంగానే తెలంగాణ ప్రజల్లో ఆశలు చిగురించాయి. కానీ, నేడు ఆ కలల ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిపోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గడచిన నాలుగేళ్ళలో మేడిగడ్డ నుండి 154 టియంసిలు ఎత్తిపోస్తే, అందులో దాదాపు వంద టియంసిలు వినియోగంలోకి రాలేదట. దానికి కారణాలు స్పష్టంగా కళ్ళ ముందు కనపడుతున్నాయి. గోదావరి నదిపై గొలుసుకట్టు నమూనాలో బ్యారేజీలను నిర్మించారు. మేడిగడ్డ, దాని పైభాగంలో అన్నారం, దాని పైభాగంలో సుందిళ్ళ, దాన్నుండి శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయరులోకి నీటిని ఎత్తిపోయడం, ఈలోపు గోదావరి నదికి వరదరావడంతో మేడిగడ్డ బ్యారేజీ నుండి ఎత్తిపోసిన నీళ్ళు, వరద ప్రవాహంతో కలిసి ఎల్లంపల్లి రిజర్వాయరు నుండి మళ్ళీ క్రిందికి ప్రవహించి, మేడిగడ్డ మీదుగా సముద్రంలోకి వెళ్ళిపోవడం జరిగింది. "గోరుచుట్టపై రోకలి పోటు" అన్న సామెతగా, గత ఏడాది మేడిగడ్డ పంప్ హౌస్ గోదావరి వరద నీటిలో మునిగిపోయింది. తాజాగా అసలు ప్రాజెక్టు భవిష్యత్తునే ప్రశ్నార్థకంచేస్తూ మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు దెబ్బతిని, చీలికలొచ్చి, కుంగడం, అటుపై అన్నారం బ్యారేజీలోని నీరు ఊటగా క్రిందికి ప్రవహిస్తుండడం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నది. శ్రీరాం సాగర్ జలాశయాన్ని 90 టియంసి నిల్వ సామర్థ్యంతోను, శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయరును 20 టియంసి నిల్వ సామర్థ్యంతోను, పటిష్టంగా నిర్మించబడ్డాయి. మేడిగడ్డ (16.17 టియంసి ), అన్నారం (11.9 టియంసి), సుందిళ్ళ (8.9 టియంసి) నిల్వ సామర్థ్యంతో కేసీఆర్ ప్రభుత్వం బ్యారేజీలుగా నిర్మించింది. ఐదు టియంసిల గరిష్ట నిల్వ సామర్థ్యంతో బ్యారేజీలను నిర్మించాల్సి ఉంటే అంతకుమించిన నిల్వ సామర్థ్యంతో బ్యారేజీలను నిర్మించడం, సమగ్ర భూగర్భ పరిశోధనలు చేయకపోవడం సరిదిద్దుకోలేని తప్పులని ఇంజనీరింగ్ నిపుణులు ఆరోపిస్తున్నారు.

గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీని మూడు టియంసిల కంటే తక్కువ నిల్వ సామర్థ్యంతోనే నిర్మించారు. కృష్ణా నదిపై మూడు టియంసిల నిల్వ సామర్థ్యంతోనే ప్రకాశం బ్యారేజీ నిర్మింబడింది. బ్రిటిష్ వలస ప్రభుత్వ కాలంలో నిర్మించబడిన ఆ బ్యారేజీలను పునర్నిర్మాణం చేసినప్పుడు కూడా వాటి నిల్వ సామర్థ్యాన్ని పెంచలేదన్న విషయం గమనార్హం.

ప్రాజెక్టు ప్రణాళిక, డిజైన్, నిర్మాణం అత్యంత లోపభూయిష్టంగా ఉన్నదని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ అధ్యయన కమిటీ నివేదిక ఇచ్చిందన్న వార్తలతో కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తే ప్రశ్నార్థకమయ్యింది. కాళేశ్వరం భారీ సాగునీటి పారుదల ప్రాజెక్టు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డిపిఆర్)ను లోపభూయిష్టంగా తెలంగాణ ప్రభుత్వం తయారుచేసి పంపితే కేంద్ర జల సంఘం(సీడబ్ల్యూసీ) ఎలా అమోదించింది! కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేసే ఇతర వ్యవస్థలకు ఎలాంటి బాధ్యత, జవాబుదారీతనం లేదా! అన్న ప్రశ్నలు తలెత్తడం సహజమే కదా!

## ఒబెరాయ్ హోటల్స్ వ్యవస్థాపకుడు పీఆర్ఎస్ ఒబెరాయ్ కన్నుమూత

● 94 ఏళ్లలో వయసులో కన్నుమూశారని ఒబెరాయ్ గ్రూపు ప్రకటన ● దేశీయ హోటల్ వ్యాపార ముఖచిత్రాన్ని మార్చిన దిగ్గజం

న్యూఢిల్లీ : ఆతిథ్య రంగ దిగ్గజం, ఒబెరాయ్ గ్రూప్ గౌరవ చైర్మన్ పీఆర్ఎస్ ఒబెరాయ్ మంగళవారం ఉదయం కన్నుమూశారు. 94 ఏళ్ల వయసులో ఆయన ప్రశాంతంగా కన్నుమూశారని ఒబెరాయ్ గ్రూప్ ప్రకటించింది. తమ ప్రియతమ నాయకుడు పీఆర్ఎస్ ఒబెరాయ్ కన్నుమూశారని తీవ్ర విచారంతో తెలియజేస్తున్నామని గ్రూప్ అధికార ప్రతినిధి వెల్లడించారు. ఆయన మరణం ఒబెరాయ్ గ్రూప్‌తో పాటు భారత, విదేశీ ఆతిథ్య రంగానికి తీవ్రమైన నష్టమని ప్రకటనలో పేర్కొన్నారు. పీఆర్ఎస్ ఒబెరాయ్ దూరదృష్టి గల నాయకుడని, అంకితభావం, మక్కువతో ఒబెరాయ్ గ్రూప్, హోటళ్లను ప్రపంచవ్యాప్తంగా తీర్చిదిద్దారని ప్రకటనలో గ్రూప్ పేర్కొంది. ఆయన విస్తరించిన హోటళ్లు భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆతిథ్య రంగాన్ని ప్రభావితం చేస్తాయని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది. కాగా పీఆర్ఎస్ ఒబెరాయ్ దేశీయ హోటల్ వ్యాపార ముఖచిత్రానికి కొత్త రూపు తీసుకువచ్చి ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు.



# స్థిరాస్తి రిజిస్ట్రేషన్లలో హైదరాబాద్ 25% వృద్ధి

అక్టోబర్ 2023లో, లావాదేవీలు జరిగిన రెసిడెన్షియల్ ప్రాపర్టీల సగటు ధరలు 6.8% పెరుగుదలను నమోదు చేశాయి. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో ఆస్తుల ధరలు వరుసగా 6% పెరిగాయి. హైదరాబాద్లో నివాస అమ్మకాలు ప్రధానంగా 1,000-2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నాయి, అయితే ధరల శ్రేణి 25, 50 లక్షల రూపాయిలు, అత్యధిక రిజిస్ట్రేషన్లకు కారణమైంది. ఏదేమైనప్పటికీ, బల్క్ లావాదేవీల కేంద్రీకరణకు మించి గృహ కొనుగోలుదారులు ఖరీదైన ఆస్తులను కూడా కొనుగోలు చేశారు, ఇవి పరిమాణంలో పెద్దవి, మెరుగైన సౌకర్యాలు, సౌకర్యాలను అందిస్తాయి. ఈ డీల్ లలో కొన్ని హైదరాబాద్, రంగారెడ్డి వంటి మార్కెట్‌లలో జరిగాయి, వీటిలో ఆస్తులు 3,000 చదరపు అడుగుల కంటే ఎక్కువ పరిమాణంలో ఉన్నాయి. 4.5 కోట్ల రూపాయిలు కంటే ఎక్కువ విలువైనవి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో లాంచ్ ట్రెండ్లను పరిశీలించడం గమనార్హం. మార్కెట్‌లోని గృహ కొనుగోలుదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా, అభివృద్ధి కార్యకలాపాలు కూడా 2బిహెచ్‌కె యూనిట్లను అనుసరించి 3 బిహెచ్‌కెల వైపు గణనీయంగా పక్షపాతం చూపాయి. హైదరాబాద్‌లోని డెవలపర్లు 3బిహెచ్‌కె యూనిట్ల ప్రవేశానికి ప్రాధాన్యత ఇచ్చారు, ఇది పెద్ద నివాసాల పట్ల స్పష్టమైన మొగ్గు చూపుతుంది. ఈ వ్యూహాత్మక దృష్టి గృహ కొనుగోలుదారుల మారుతున్న ప్రాధాన్యతలతో ప్రతిధ్వనించేలా కనిపిస్తుంది, వారు మరింత




విస్తృతమైన నివాస స్థలాలను ఎక్కువగా కోరుకుంటారు, పెరుగుతున్న కుటుంబాలకు వసతి కల్పిస్తారు, అదే సమయంలో చిన్న కుటుంబాలు లేదా 2బిహెచ్‌కె యూనిట్లను ఎంచుకునే వారికి స్థోమత ప్రాధాన్యతనిస్తుంది.

నైట్ ఫ్రాంక్ ఇండియా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజాల్ మాట్లాడుతూ, హైదరాబాద్ హౌసింగ్ మార్కెట్ ప్రస్తుత డిమాండ్‌లో గణనీయమైన పెరుగుదలను ఎదుర్కొంటోంది. ఈ డిమాండ్ విస్తృత శ్రేణి సౌకర్యాలను అందించే అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లతో మెరుగైన నివాస వాతావరణాల కోరికపై కేంద్రీకృతమై ఉంది. అదనంగా, ఏప్రిల్ 2023 నుండి వడ్డీ రేట్లను స్థిరంగా ఉంచడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయం గృహ కొనుగోలుదారుల విశ్వాసాన్ని గణనీయంగా పెంచింది. ఈ ఆశావాద మార్కెట్ సెంటిమెంట్ పెరుగుతున్న ఆస్తి అభివృద్ధిలో స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. డెవలపర్లు తమ వివేకం గల ఖాతాదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి అతి చురుకైన రీతిలో అనుగుణంగా ఉన్నారు. అన్నారు.

## వాట్సప్‌లో కొత్త ఫీచర్.. ఇక గ్రూప్‌లో వాయిస్ ఛాట్స్



ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లతో యూజర్లను ఆకట్టుకుంటున్న వాట్సప్ మరో కొత్త ఫీచర్ను తీసుకొచ్చింది. గ్రూప్ కాల్స్ కోసం ప్రత్యేకంగా వాయిస్ ఛాట్స్ సదుపాయాన్ని ప్రారంభించింది. ఆండ్రాయిడ్, ఐఫోన్ యూజర్లకు ఈ వాయిస్ ఛాట్స్ ఫీచర్ను రోల్ అవుట్ చేసినట్లు వాట్సప్ యాప్ వెల్లడించింది. ఇంతకీ ఈ ఫీచర్ ఎలా పనిచేస్తుందంటే? సాధారణంగా ఉండే గ్రూప్ కాల్స్కు ఈ ఫీచర్ కాస్త భిన్నం. వాట్సప్ గ్రూప్ కాల్ వస్తే.. గ్రూప్లోని సభ్యులందరికీ నోటిఫికేషన్తో పాటు రింగ్టోన్ వస్తుంది. ఏ మీటింగ్లోనో ఉన్నప్పుడు ఇలా గ్రూప్ కాల్ వస్తే కాస్త ఇబ్బందికరంగా ఉంటుంది. ఇలాంటి ఇబ్బందులకు చెక్ పెడుతూ వాట్సప్ వాయిస్ ఛాట్స్ ఫీచర్ని తీసుకొచ్చింది. దీంతో వాట్సప్ నుంచి గ్రూప్ కాల్స్ వస్తే ఎలాంటి రింగ్ రాదు. గ్రూప్లోని సభ్యులందరికీ కేవలం సైలెంట్ నోటిఫికేషన్ మాత్రమే స్క్రీన్పై ప్రత్యక్షమవుతుంది. దీంతో వాయిస్ ఛాట్లో పాల్గొనాలనుకొనే వారు కాల్ ముగిసేలోగా ఎప్పుడైనా జాయిన్ అవ్వొచ్చు. గ్రూప్లో ఈ వాయిస్ ఛాట్ సాయంతో 60 నిమిషాలు మాత్రమే మాట్లాడొచ్చు. ఆ తర్వాత ఆటోమేటిక్గా కాల్ కట్ అవుతుంది. కాల్లో జాయిన్ అయిన వ్యక్తులు మాత్రమే సంభాషణల్ని వినటానికి వీలుంటుందని వాట్సప్ పేర్కొంది. వాయిస్ ఛాట్లో పాల్గోని వారు కూడా కాల్లో పాల్గొన్నవారి ప్రొఫైల్ను చూడవచ్చని తెలిపింది. అంతే కాదు ఇందులో వాయిస్ చాట్లోనూ ఎండ్ టు ఎండ్ ఎన్క్రిప్షన్ ఉంటుందని తెలిపింది. గ్రూప్ చాట్లో పైన కుడివైవున్న వేవ్ఫార్మ్ ఐకాన్పై క్లిక్ చేసి వాయిస్ చాట్ ప్రారంభించవచ్చని వాట్సప్ తెలిపింది. ప్రస్తుతం ఈ ఫీచర్ 33 పైబడి సభ్యులున్న గ్రూపులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వాట్సాప్ ప్రకటించింది. త్వరలోనే అందరికీ ఈ ఫీచర్ అందుబాటులోకి రానుంది.



## డిస్నీ+ హాట్‌స్టార్‌లో సీజన్ 2

గాడ్ ఆఫ్ మిస్చీఫ్తో మరవురాని ప్రయాణంలో వీక్షకులను తీసుకువెళ్లేందుకు, మార్వెల్ స్టూడియోస్ లోకి సరికొత్త సీజన్ను డిస్నీ+ హాట్స్టార్ అందిస్తోంది. మొదటి సీజన్ భారీ విజయం సాధించిన తర్వాత తర్వాత, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కెవిన్ ఆర్. రైట్ మరోసారి అభిమానుల-ఇష్ట పాత్ర లోకిని మళ్లీ తెర పైకి తీసుకురాగా, ఈ పాత్రను ప్రియమైన స్టార్ టామ్ హిడిల్స్టన్ పోషించారు. అందరూ ఎంతో ఆసక్తిగా వేచి చూస్తున్న ఒరిజినల్ లైవ్-యాక్షన్ సిరీస్కు జస్టిన్ బెన్సన్, ఆరోన్ మూర్హెడ్, డాన్ డెలీవ్ మరియు కస్రా ఫరాహానీ దర్శకత్వం వహించారు. లోకి రెండవ సీజన్, ఇప్పుడు డిస్నీ+ హాట్స్టార్లో ప్రసారం అవుతోంది. సీజన్ 1లో దిగ్భ్రాంతికరమైన ముగింపు అనంతరం లోకి టైమ్ వేరియెన్స్ అథారిటీ ఆత్మ కోసం పోరాటంలో చిక్కుకుంటుంది. నటీనటులు సోఫియా డి మార్టినో మరియు ఓవెన్ విల్సన్ కల్ట్ షోలో తమ పాత్రలను తిరిగి కనిపించడంతో పాటు కొత్త సాహసాన్ని చేస్తూ లోకిలో చేరారు. మార్వెల్ స్టూడియోస్ లోకి సీజన్ 2ని హిందీ, ఇంగ్లీష్, తమిళం మరియు తెలుగులో ప్రతి వారం కొత్త ఎపిసోడ్లతో ప్రసారం అవుతోంది. సీజన్ 2లో కొత్త కుటుంబాన్ని ఎలా కనుగొన్నాడో టామ్ హిడిల్స్టన్ వివరిస్తూ, మేము తరచూ మాట్లాడుకున్న విషయాలలో లోకి ఎప్పుడూ ఎంసియు లో కుటుంబం కోసం ఎలా కష్టపడేవాడనే అంశం ఉంది. కానీ, అతను టీవీఏ లో కొత్త కుటుంబాన్ని కనుగొన్నాడు మరియు అందులో తనను తాను చూసుకున్నాడు. అది చెల్లాచెదురు అయ్యే లోగా తనను తాను అర్థం చేసుకున్నాడు అని వివరించారు.

# టీమ్ ఇండియాకు హెల్ ఎనర్జీ బెస్ట్ విషెస్

క్యాన్ సెగ్మెంట్‌లో దేశంలో లీడర్ గా, ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు కలిగిన ఎనర్జీ డ్రింక్ హెల్ ఎనర్జీ. ఇప్పటికే ఎంతోమంది వినియోగదారుల ఆదరాభిమానాలను చూరగొన్న హెల్ ఎనర్జీ... ఇప్పుడు టీమ్ ఇండియా క్రికెటర్స్ అయినటువంటి శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ షమీని తమ బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించుకుంది. టీమ్ ఇండియాకు చీర్స్ చెప్పేందుకు వినియోగదారులు హెల్ క్రికెట్ క్రేజీ క్యాన్‌ను ఎంచుకునే అవకాశం ఉంది.

అంతేకాకుండా శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ షమీని కలిసేందుకు, అభినందించడానికి వినియోగదారులకు అవకాశాన్ని కల్పిస్తుంది. క్రికెటర్స్ సంతకం చేసిన వస్తువుల్ని, హెల్ ఎనర్జీ క్యాన్‌లను కూడా వినియోగదారులు ఈ సందర్భంగా గెల్చుకోవచ్చు. ఈ సందర్భంగా హెల్ ఎనర్జీ లాంటి అంతర్జాతీయ బ్రాండ్‌తో భాగస్వామ్యం అయినందుకు ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ శార్దూల్ ఠాకూర్ మాట్లాడుతూ హెల్ ఎనర్జీ వంటి గ్లోబల్ బ్రాండ్‌తో అనుబంధం కలిగి ఉన్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. స్పోర్ట్స్‌ని ఎంకరేజ్ చేసే ఉత్పత్తులపై నాకు ఎప్పుడూ మక్కువ ఉంటుంది.

ప్రస్తుతం జరుగుతున్న క్రికెట్ ప్రపంచ కప్ సమయంలో మా జట్టుకు మద్దతుదారుగా, హెల్ అనేది మనందరికీ ఒక గొప్ప తోడుగా ఉంది. కాబట్టి హెల్ ఎనర్జీని తాగండి, ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండండి అని అన్నారు. టీమ్ ఇండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ మాట్లాడుతూ అన్ని కష్టాలను అధిగమించి విజయం సాధించాలనే సంకల్పమే నన్ను క్రికెటర్‌గా కొనసాగిస్తోంది. నేను ప్రస్తుతం ఒక ప్రముఖ ఎనర్జీ డ్రింక్ బ్రాండ్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నందుకు సంతోషిస్తున్నాను. అంతేకాకుండా రాబోయే ఉత్తేజకరమైన క్షణాల




కోసం ఎదురు చూస్తున్నాను. ఈ డ్రింక్ యొక్క విజయానికి కారణం క్వాలిటీ అని కచ్చితంగా చెప్పవచ్చు. జీవితం మనపై విసిరే అనేక సవాళ్లతో సంబంధం లేకుండా ఒకరి డొమైన్‌లో అత్యుత్తమంగా ఉండటానికి ప్రయత్నించే నా తత్వశాస్త్రంతో ఈ లక్షణం పూర్తిగా ప్రతిధ్వనిస్తుంది అని అన్నారు ఆయన.

## ఇక ఈవీల ద్వారా అమెజాన్ డెలివరీ సర్వీసులు

దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఊపందుకుంటోంది. ఈ క్రమంలో ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ కీలక నిర్ణయం తీసుకుంటూ ముందడుగు వేసింది. ఇకపై త్వరలోనే అమెజాన్ ద్వారా



తీసుకునే డెలివరీలన్నీ ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా జరగనున్నాయి. దేశవ్యాప్తంగా 400 నగరాల్లో 6000 త్రీ వీలర్లను ప్రవేశపెట్టింది. కాగా ఇప్పటికే చాలా దేశాల్లో ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా ఈ ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో కస్టమర్లకు ఈవీల ద్వారా ప్రొడక్ట్స్ డెలివరీలు చేస్తున్నారు. భారత్లో అమెజాన్.. మహీంద్రా యొక్క జోర్ గ్రాండ్ ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ల ను ఈ ఫ్లీట్ ప్రాజెక్టు తీసుకువచ్చింది. 2025 నాటికి భారత్లో అమెజాన్ డెలివరీ పార్ట్నర్స్ 10,000 ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా సేవలందించనున్నట్లు సమాచారం. కర్బన రహిత రవాణా వ్యవస్థ అనే లక్ష్యంతో పనిచేయాలన్నదే అమెజాన్ ప్రణాళిక.. భవిష్యత్తులో ఇది త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాల నుంచి ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలకు కూడా మారే అవకాశం ఉంది. కాగా మహీంద్రా ఎలక్ట్రిక్ 2017లో ఇ-ఆల్ఫా మినీతో తన ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ ఉత్సాహంతో ట్రియో, ట్రియో యారీ, ట్రియో సోర్, ఇ-ఆల్ఫా కార్గోలను విజయవంతంగా ప్రారంభించి.. దేశంలో త్రీ వీలర్ మార్కెట్లో దూసుకుపోతోంది. ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా ఈ కామర్స్ రంగంలో మరింత ఆదాయం ఆర్జించవచ్చని మహీంద్రా పేర్కొంది. నాంపల్లిలో ఘోర అగ్ని ప్రమాదం.. 4 రోజుల పసికందుతో సహా 9 మంది మృతి, దుర్ఘటనకు కారణాలివే.!! కాగా మహీంద్రా ఎలక్ట్రిక్ త్రీ వీలర్లు.. ఇప్పటివరకు 133 మిలియన్ కిలోమీటర్లు ప్రయాణించి, 27,566 మెట్రిక్ టన్నుల సిఓ2 ఉద్గారాలను ఆదా చేసిందని మహీంద్రా సంస్థ వెల్లడించింది. 27,566 మెట్రిక్ టన్నుల సిఓ2ను నివారించేందుకు 6.1 లక్షలకు పైగా చెట్లను నాటాలి. గ్రీన్ వెహికల్ ఎక్స్పో మూడవ ఎడిషన్లో గ్రీన్ అచీవర్ 2022 ప్రత్యేక గుర్తింపు అవార్డును ఇ-ఆల్ఫా అందుకుంది. మహీంద్రా ఎలక్ట్రిక్ తన ఫ్లీట్ విస్తరణ కోసం ఢిల్లీకి చెందిన టెర్రాగో లాజిస్టిక్స్తో ఈ ఏడాది ఏప్రిల్లో జత కట్టింది. లాస్ట్ మైల్ డెలివరీ సేవల్లో ఫ్లీట్ విస్తరణ కోసం టెర్రాగోకు మరిన్ని ఈవిలను మహీంద్రా ఎలక్ట్రిక్ సరఫరా చేయనుంది వినియోగ వస్తువులు, ఇండస్ట్రియల్ అవసరాల నిమిత్తం ఉపయోగించే ప్రొడక్ట్స్, పేపర్, ప్యాకేజింగ్ పరిశ్రమలకు ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా మల్టీ-మోడల్ రవాణా చేసేందుకు.. గోదాంల నుంచి చివరి మైలు డెలివరీలో ఎండ్-టు-ఎండ్ లాజిస్టిక్స్ పరిష్కారాలను మహీంద్రా ఎలక్ట్రిక్ త్రీ వీలర్లు అందిస్తాయి.

# పండుగలకు బాదం బహుమతులు

దీపావళి పండుగ రోజులలో బహుమతి ఇవ్వడమనేది కృతజ్ఞత, ఆప్యాయత యొక్క అర్థవంతమైన వ్యక్తీకరణ అన్నారు ప్రముఖ న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి. మనం ఈ పండుగ సీజన్‌లో అతిథుల ఆలోచనాత్మకంగా ఎంచుకున్న బహుమతులు అందించడం ద్వారా మనకున్న బంధాలను మరింత బలోపేతం చేస్తాయని చెప్పారామె. బాదం పప్పులు ఆరోగ్యం, చైతన్యానికి చిహ్నం, మీ అతిథులకు అద్భుతమైన బహుమతి ఎంపికగానూ నిలుస్తుంది. ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, అలాగే కొన్ని విటమిన్లు, ఖనిజాలు వంటి పోషకాలను కలిగి ఉన్నాయి. బాదం పప్పులు గుండె ఆరోగ్యానికి, బరువు నిర్వహణలో సహాయపడతాయి, మొత్తం శ్రేయస్సుకు దోహదం చేస్తాయి. మీరు జాగ్రత్తగా ఎంపిక చేసిన బాదం పప్పులను కలిగి ఉన్న బుట్టను సిద్ధం చేయవచ్చు.

మీరు దానిని ఎలా అలంకరించాలనుకుంటున్నారు అనే దాని పరంగా మీ సృజ నాత్మకత చూపండి. మీదైన నోట్ ఉంచడం ద్వారా వ్యక్తిగత స్పర్శను జోడించడం మర్చిపోవద్దని వివరించారు. బాదం, ఆర్గానిక్ హెర్బల్ టీలు, నో షుగర్ ముయెస్లీ, డార్క్ చాక్లెట్లు వంటి పోషకాలు అధికంగా ఉండే ఎంపికలను చేర్చండి. కాలానుగుణ పండ్లను, ఆరోగ్యకరమైన వంటకాలతో కూడిన రెసిపీ పుస్తకాన్ని జోడించడాన్ని పరిగణించండి. ఈ ఆలోచనాత్మక బహుమతి వారి ఆరోగ్యం పట్ల మీకున్న శ్రద్ధ గురించి తెలియజేస్తుంది.



ఆరోగ్యకరమైన స్నాక్స్ను ఎంచుకోవడం వల్ల మన శరీరానిక్ ఆరోగ్యం జోడించుకుంటూ వేడుకను ఆస్వాదిస్తాం. కాల్చిన చిక్‌పీస్, పాప్‌కార్న్, మఖానా, బాదం వంటి గింజలు వంటి కొన్ని ఆరోగ్యకరమైన చిరుతిండి ఎంపికలను పరిగణించండి.

మీరు ఇంట్లో తయారుచేసిన స్నాక్స్‌ను బుట్టలో చేర్చడానికి సంకోచించకండి, హ్యాంపర్‌కు వ్యక్తిగతీకరించిన టచ్ ఇవ్వండన్నారు షీలా.

## 65 వేల దిగువకు సెన్సెక్స్




ముంబై: ద్రవ్యోల్బణ డేటా వెల్లడి నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత వహిస్తూ బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ షేర్లలో అమ్మకాలకు పాల్పడ్డారు. విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలు, రూపాయి బలహీనతలు సెంటిమెంట్ను మరింత పెంచాయి. ఫలితంగా సోమవారం సెన్సెక్స్ 326 పాయింట్లు నష్టపోయి 64,934 వద్ద ముగిసింది. నిఫ్టీ 82 పాయింట్లు పతనమై 19,444 వద్ద నిలిచింది. దీంతో సూచీలకు ముహూరత్ ట్రేడింగ్ లాభాలన్నీ మాయమ య్యాయి. ఉదయం స్వల్ప నష్టాలతో మొదలైన సూచీలు రోజంతా బలహీనంగా ట్రేడయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 406 పాయింట్లు నష్టపోయి 64,853 వద్ద, నిఫ్టీ 111 పాయింట్లు క్షీణించి 19,415 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకాయి. నష్టాల మార్కెట్లోనూ ఇంధన, యుటిలిటీ, విద్యుత్, ఆటో షేర్ల రంగ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. బీఎస్ఈ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు వరుసగా 0.85%, 0.32% చొప్పున నష్టపోయాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.1,244 కోట్ల ఈక్విటీ షేర్లను అమ్మేశారు. సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.830 కోట్ల షేర్లను కొన్నారు. ఆసియా, యూరప్ మార్కెట్లు అరశాతం నుంచి ఒకశాతం నష్టపోయాయి. కాగా అమెరికా మార్కెట్లు అరశాతానికి పైగా నష్టాల్లో ట్రేడవుతున్నాయి. బలిప్రతిపద సందర్భంగా నేడు ఎక్స్ఛేంజీలకు సెలవు. ట్రేడింగ్ తిరిగి యథావిధిగా బుధవారం ప్రారంభవుతుంది. ప్రొటీయన్ ఈగవ్ టెక్నాలజీస్ షేరు లిస్టింగ్ రోజు 11% లాభాలు పంచింది. బీఎస్ఈలో ఇష్యూ ధర(రూ.792) వద్ద లిస్టయ్యింది. ఇంట్రాడేలో క్రమంగా కొనుగోళ్ల మద్దతు పెరగడంతో ఈ షేరు వుంజుకుంది. ట్రేడింగ్లో 12% ర్యాలీ చేసి రూ.891 వద్ద గరిష్టాన్ని తాకింది. చివరికి 11% లాభంతో రూ.883 వద్ద ముగిసింది. కంపెనీ విలువ రూ.3,571 కోట్లుగా నమోదైంది.

# మూవ్ విత్ స్వాగ్ కోసం కింగ్ - సోనమ్ బజ్వా ప్రచారం




న్యూఢిల్లీ : దేశంలోని ప్రముఖ స్పోర్ట్స్, ఆథ్లీజర్ ఫుట్‌వేర్ బ్రాండ్లలో ఒకటైన క్యాంపస్ యాక్టివ్‌వేర్ తమ సరికొత్త బ్రాండ్ ఫిల్మ్‌లను మూవ్ విత్ స్వాగ్ ప్రచారం కోసం ఆవిష్కరించింది. ఈ స్టార్-స్టడెడ్ బ్రాండ్ ఫిల్మ్‌లలో హిప్-హాప్ సంచలనం, కింగ్, ప్రఖ్యాత నటి సోనమ్ బజ్వా క్యాంపస్‌లు, నైట్రోఫ్లై, నైట్రోబూస్ట్, ఎయిర్ క్యాప్సూల్‌తో సహా క్యాంపస్ యొక్క ప్రత్యేకమైన పాదరక్షల కలెక్షన్లను ప్రదర్శిస్తున్నారు. ఈ ప్రచారం యొక్క సిగ్నేచర్ ట్యాగ్‌లైన్, మూవ్ విత్ స్వాగ్, విభిన్న అవసరాలను తీర్చే వైవిధ్యమైన పాదరక్షలను అందించడంలో క్యాంపస్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, తద్వారా ప్రతి సందర్భంలోనూ వారి ఫ్యాషన్ గేమ్ను ఎలివేట్ చేయడానికి వ్యక్తులను శక్తివంతం చేస్తుంది. క్యాంపస్ యాక్టివ్వేర్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ ప్రేరణా అగర్వాల్ మాట్లాడుతూ ఈ బ్రాండ్ ఫిల్మ్ కోసం డైనమిక్ ద్వయం సోనమ్ బజ్వా, కింగ్ని కలపడం మాకు చక్కటి ఎంపికగా నిలిచింది. అవి వ్యక్తిత్వం, స్వీయ-వ్యక్తీకరణ, ఫ్యాషన్-ఫార్వర్డ్ వైఖరి యొక్క సారాంశాన్ని కలిగి ఉంటాయి, అది మా 'మూవ్ విత్ స్వాగ్' ప్రచారం యొక్క స్ఫూర్తితో సంపూర్ణంగా సరిపోలుతుంది. మా ప్రచారం అద్భుతమైన ధరతో అందరికీ సాంకేతికత, ఫ్యాషన్‌ను మా పాదరక్షలలో కలిపి తీసుకురావాలనే మా నిబద్ధతను సంపూర్ణంగా ప్రతిబింబిస్తుంది. వ్యక్తిత్వం, స్వీయ-వ్యక్తీకరణపై పెరుగుతున్న ప్రాముఖ్యతతో, మా కస్టమర్లు తమ పాదరక్షల ఎంపికలపై సాధికారత, నమ్మకంతో ఉండాలని మేము కోరుకుంటున్నాము అని అన్నారు.

## బెంగళూరు టీసీఎస్ కార్యాలయానికి బెదిరింపు కాల్

దేశంలోని ఐటీ దిగ్గజం టీసీఎస్ బెంగళూరు కార్యాలయానికి బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. ఈ వార్త తెలియగానే టీసీఎస్ ఆఫీసులో పని చేస్తున్న ఉద్యోగులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు.




మంగళవారం ఉదయం ఈ సంగతి తెలియగానే సెక్యూరిటీ అధికారులు సిబ్బందిని అప్రమత్తం చేసి, ఆఫీసు నుంచి బయటకు తరలించారు. బెంగళూరులోని టీసీఎస్ ఆఫీసులో బీ బ్లాక్ను లక్ష్యంగా చేసుకుని ఆగంతకులు బెదిరింపు కాల్ చేసినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం తెలియగానే టీసీఎస్ భద్రతా అధికారులు.. పరప్పన అగ్రహారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తోపాటు భారీగా పోలీసులు టీసీఎస్ కార్యాలయానికి తరలి వచ్చి అణువణువూ గాలించారు. టీసీఎస్ భవనంలో ఎటువంటి అనుమానాస్పద వస్తువులు దొరకలేదని బాంబు స్క్వాడ్ పేర్కొంది. హుబ్లీ కేంద్రంగా పని చేసిన ఒక మాజీ మహిళా ఉద్యోగి ఈ బెదిరింపు కాల్ చేసినట్లు పోలీసు అధికారుల దర్యాప్తులో తేలింది. ఆరు నెలల్లో టీసీఎస్ క్యాంపస్కు బెదిరింపు కాల్ రావడం రెండోసారి కావడం గమనార్హం. గత మే నెలలో హైదరాబాద్ లోని కొండాపూర్ ఆఫీసుకు సంస్థ మాజీ ఉద్యోగి బెదిరింపు ఫోన్ కాల్ చేశారని వార్తలొచ్చాయి. దాంతో దాదావు 1500 మంది ఉద్యోగులను క్యాంపస్ నుంచి బయటకు తరలించారు.

## టాటా సన్స్ నుంచి ఐపీఓ..

దాదావు రెండు దశాబ్దాల తర్వాత టాటా సన్స్ అనుబంధ సంస్థ ఐపీవోకు వస్తోంది. ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్న టాటా టెక్నాలజీస్ ఐపీవో ఈ నెల 22న ప్రారంభమై 24న ముగియనున్నది.

ఇంతకుముందు 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తర్వాత టాటా సన్స్ అనుబంధ టాటా టెక్నాలజీస్ ఐపీవోకు రావడం ఇదే తొలిసారి. దాదావు రెండు దశాబ్దాల తర్వాత టాటా సన్స్ నుంచి ఐపీవోకు వస్తుండటంతో ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. టాటా మోటార్స్ అనుబంధ సంస్థ టాటా టెక్నాలజీస్ ఇంజినీరింగ్, ప్రొడక్ట్ డెవలప్ మెంట్ డిజిటల్ సర్వీసెస్ సంస్థ. టాటా మోటార్స్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ (జేఎల్ఆర్) వంటి టాటా సన్స్ అనుబంధ సంస్థలకు సేవలందిస్తోంది టాటా టెక్నాలజీస్. ఐపీఓ ద్వారా టాటా టెక్నాలజీస్లో టాటా మోటార్స్ తన 11.4 శాతం వాటాను, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు ఆల్ఫా టీసీ హోల్డింగ్ 2.4 శాతం, టాటా క్యాపిటల్ గ్రోత్ ఫండ్ 1.2 శాతం షేర్లు విక్రయిస్తారు. టాటా టెక్నాలజీస్, టాటా మోటార్స్ ఉద్యోగులకు 10 శాతం షేర్లు రిజర్వు చేశారు. టాటా టెక్నాలజీస్ ఐపీఓకు లీడ్ మేనేజర్లుగా జేఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బోఫా సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్ బుక్ రన్నింగ్ సంస్థలు వ్యవహరిస్తాయి. టాటా టెక్నాలజీస్ ఐపీఓ సైజ్ ఎంత, షేర్ ధర ఎంత నిర్ణయిస్తారన్న సంగతి ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. ఈ ఏడాది మార్చి తొమ్మిదో తేదీన ఐపీఓకు అనుమతి ఇవ్వాలని సెబీకి టాటా టెక్నాలజీస్ దరఖాస్తు చేసుకున్నది.

# 21న మరో ప్రభుత్వ రంగ సంస్థ ఐపీఓ

**ఒక్కో షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.30- 32**
**రూ.2,150 కోట్లు సమీకరించాలని లక్ష్యం**

ప్రభుత్వ రంగ ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ ఏజెన్సీ ఐపీఓ నవంబర్ 21న ప్రారంభం కానుంది. నవంబర్ 23న ముగుస్తుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని కంపెనీ రూ.30- 32గా నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.2,150 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు నవంబర్ 20న ఐపీఓ ప్రారంభమవుతుంది. గత ఏడాది మే నెలలో ఎల్ఐసీ ఐపీఓకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత పబ్లిక్ ఇష్యూ )కు వస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ ఐఆర్ఈడీఏనే. కొత్తగా 40.31 కోట్ల షేర్లను జారీ చేస్తోంది. దీంతో రూ.1,290 కోట్ల సమీకరణ జరగనుంది. మరో రూ.860 కోట్లు విలువ చేసే 26.88 కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచనుంది. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను కంపెనీ భవిష్యత్ మూలధన అవసరాలు, రుణ మంజూరుకు వినియోగించనుంది. ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో దాదావు సగం అర్హతగల సంస్థాగత మదుపర్లకు కేటాయించారు.

మరో 35 శాతం రిటైల్ ఇన్వెస్టర్లు, 15 శాతం సంస్థాగతయేతర మదుపర్లకు రిజర్వ్ చేశారు. ఇన్వెస్టర్లు కనీసం 460 షేర్లకు (ఒక లాట్) బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ఠ ధర వద్ద కనీసం రూ.14,720 పెట్టుబడిగా పెట్టాలి. ఐఆర్ఈడీఏ నూతన, వునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తున్న మినీరత్న కంపెనీ. వివిధ దశల్లో ఉన్న వునరుత్పాదక ఇంధన




ప్రాజెక్టులకు ఈ సంస్థ ఆర్థిక సహకారం అందజేస్తుంటుంది. ఈ క్రమంలో అనేక ఫండ్, నాన్-ఫండ్ ఆధారిత ఫైనాన్షియల్ ప్రోడక్ట్లను అందిస్తోంది. బీఓబీ క్యాపిటల్ మార్కెట్స్, ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్, ఐడీబీఐ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్ ఈ ఐపీఓకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఈ కంపెనీ షేర్లు బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో లిస్ట్ కానున్నాయి.

## మదుపరులకు షరతులు, నిబంధనలు

**వివరించాల్సిందేనన్న సెబీ**

ముంబై: స్టాక్ మార్కెట్లో ఇన్వెస్టర్ల ప్రయోజనాల పరిరక్షణ కోసం మార్కెట్ నియంత్రణ మండలి సెబీ మరో కీలక చర్య తీసుకుంది. మార్కెట్కు సంబంధించిన ముఖ్యమైన షరతులు, నిబంధనలను స్టాక్ బ్రోకర్లు తమ ఖాతాదారులకు స్పష్టంగా అర్థమయ్యేటట్లు తెలపాలని స్పష్టం చేసింది. ఒక ప్రామాణిక పత్రం రూపంలో వీటిని ఉచితంగా ఖాతాదారుకు ఇవ్వాలని కోరింది. వచ్చే ఏడాది జనవరి 1 నాటి కల్లా ఈ షరతులు, నిబందనలను బ్రోకరేజీ సంస్థలు ముద్రించి సిద్ధంగా ఉండాలని కోరింది. బ్రోకరేజీ సంస్థలు గడువులోగా ఈ పని చేయలేకపోతే తామే ఆ పని చేస్తామని కూడా స్పష్టం చేసింది. కొత్త ఖాతాదారులకు 2024 ఏప్రిల్ 1 నుంచి, పాత ఖాతాదారులకు జూన్ 1కల్లా ఈ కొత్త షరతులు, నిబంధనలు తెలియజేయాలని ఆదేశించింది.

# ఫిబ్రవరికి పెన్-జీ ప్రాజెక్టు ఉత్పత్తి ఆరంభం

హైదరాబాద్ : ఉత్పత్తితో ముడిపడిన ప్రోత్సాహకాల (పీఎల్ఐ) పథకం కింద చేపట్టిన పెన్సిలిన్ జీ (పెన్-జీ) ప్రాజెక్టు పనులు ప్రణాళికకు అనుగుణంగా కొనసాగుతున్నాయని అరబిందో ఫార్మా వెల్లడించింది. ఈ ప్లాంట్లో ప్రయోగాత్మకంగా ఉత్పత్తిని వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో ప్రారంభించనున్నామని పేర్కొంది. క్రిటికల్ కీ స్టార్టింగ్ మెటీరియల్స్, యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇగ్రిడియెంట్స్ (ఏపీఐ)ను ఈ ప్లాంట్లో తయారు చేయనున్నారు. దాదావు రూ.2,000 కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 15,000 టన్నులు. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో పరిశోధన అభివృఎద్ధి కార్యకలాపాలపై కంపెనీ రూ.700 కోట్ల నుంచి రూ.750 కోట్లు ఖర్చుపెట్టనుంది.






# గిరిజన అభివృద్ధికి పరిపూర్ణ సంక్షేమం

● గిరిజన సంక్షేమానికి రూ. 24 వేల కోట్లతో పథకం ● నేడు శ్రీకారం
● ప్రధాని మోడీ ప్రకటన ● బిర్సా ముండా జయంతి సందర్భంగా పథకం ప్రారంభం
● మూడోసారి అధికారం ఇవ్వండి ● భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ చేస్తాం
● రాహుల్ 'మూర్ఖ చక్రవర్తి' అని మోడీ చురకలు ● వాస్తవం చూడలేని పార్టీ కాంగ్రెస్ అని విమర్శ



భోపాల్ : దేశంలోని గిరిజనుల సంక్షేమార్థం రూ. 24 వేల కోట్లు ఖర్చు కాగల ఒక పథకాన్ని కేంద్రం బుధవారం ప్రారంభించనున్నట్లు ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ప్రకటించారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని బుధవారం దేశం జరుపుకోనున్న సందర్భంగా ఈ పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు ప్రధాని తెలియజేశారు. మధ్య ప్రదేశ్‌లోని బెటుల్ జిల్లాలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రధాని మోడీ ఈ ప్రకటన చేశారు. 'బుధవారం జాతీయ గౌరవ్ దివస్. గిరిజన ఆరాధ్యుడు భగవాన్ బిర్సా ముండాకు శ్రద్ధాంజలి ఘటించేందుకు నేను ఝార్ఖండ్ వెళతాను. మొత్తం దేశం బిర్సా ముండా జయంతి జరుపుకుంటుంది. గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రం రూ. 24 వేల కోట్లు వ్యయం కాగల పథకాన్ని ప్రకటిస్తుంది' అని మోడీ తెలిపారు. మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగియవస్తుండడంతో ప్రధాని సుడిగాలి పర్యటన జరుపుతున్నారు. బెటుల్, షాజాపూర్, జబువా ర్యాలీల్లో మోడీ పాల్గొన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ నిలుస్తుందని నిపుణులు అందరూ చెబుతున్నారని ప్రధాని మోడీ తెలిపారు. మూడవ సారి తాను ఇక్కడే ఉంటే (ప్రధాని స్థానంలో) మన దేశ ఆర్థిక వ్యవస్థను మూడవ స్థానంలోకి తీసుకువెళ్లే పూచీ తనదని మోడీ హామీ ఇచ్చారు. షాజాపూర్ ఎన్నికల ర్యాలీలో మంగళవారం ప్రధాని మోడీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని మధ్యప్రదేశ్ నుంచి తమకు రిపోర్టులు అందుతున్నాయని, కాంగ్రెస్ ఓటమిని అంగీకరించక తప్పదని అన్నారు. అవినీతి, లూటీలు చేయడం హస్తానికి (కాంగ్రెస్) బాగా తెలుసునని, కాంగ్రెస్ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ వినాశనం తప్పదని మోడీ అన్నారు. 'కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలు మోడీ గ్యారెంటీల ముందు నిలవవు. మోడీ గ్యారెంటీ ఇస్తే ఆ హామీని నెరవేర్చితీరుతారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలోకి వచ్చినా అక్కడ వినాశనం తప్పదనే విషయం ప్రజలు అందరికీ తెలుసు. ఈ ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ అవినీతి, ప్రభుత్వ ఖజానా లూటీలను నిలువరించాలి' అని మోడీ పిలుపు ఇచ్చారు.

**రాహుల్‌కు చురకలు :** దేశ ప్రజలు చైనాలో తయారైన మొబైల్ ఫోన్స్‌ను వాడుతున్నారంటూ రాహుల్ గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలను మోడీ తిప్పికొట్టారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక జ్ఞాని దేశంలోని ప్రజలు అంతా చైనా మొబైల్స్ వాడుతున్నారని చెప్పడం తాను విన్నానని, వారంతా ఏ ప్రపంచంలో ఉన్నారో తెలియదని, వాస్తవాన్ని చూడలేని వారని మోడీ విమర్శించారు. అంతే కాదు. వాస్తవం ఏమిటో తెలుసుకునే ప్రయత్నమూ చేయరని ఆయన దుయ్యబట్టారు. రాహుల్‌ను 'మూర్ఖపు చక్రవర్తి' అని ఆయన అభివర్ణించారు. మొబైళ్ల తయారీలో భారత్ ప్రపంచ దేశాల్లో రెండవ పెద్ద దేశమని అన్నారు. ప్రపంచ దేశాల్లో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్‌ను త్వరలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలుపుతామని ఆయన భరోసా ఇచ్చారు. కాగా, మధ్య ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈ నెల 17న జరగనున్నది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడతాయి.

# శ్రీలంకలో 6.2 తీవ్రతతో భారీ భూకంపం

● సునామీ భయం? ● హిందూ మహాసముద్రంలో భారీ భూకంపం
● శ్రీలంక రాజధాని నగరంలో ప్రకంపనలు ● కొలంబోకు ఆగ్నేయంగా భూకంపం కేంద్రం గుర్తింపు



కొలంబో : శ్రీలంక రాజధాని కొలంబో పరిసరాల్లో మంగళవారం భారీ భూకంపం వణికించింది. రిక్టర్ స్కేల్‌పై 6.2 తీవ్రతతో మధ్యాహ్నం 12.31 గంటలకు కొలంబో చుట్టుపక్కల భూప్రకంపనలు చోటు చేసుకున్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. పరిసరాల్లో భూ ప్రకపంనలతో జనం ఇళ్ల నుంచి పరుగులు తీశారు. 'కొలంబోకు ఆగ్నేయంగా 1,326 కిలో మీటర్ల దూరంలో మంగళవారం (14న) మధ్యాహ్నం 12.31 గంటలకు 6.2 తీవ్రతతో భూకంపం సంభవించింది.. భూకంపం కేంద్రం 10 కిలో మీటర్ల లోతులో ఉంది' అని ఎన్‌సీఎస్ ట్వీట్ చేసింది. అయితే, ఇప్పటి వరకు భూకంపం వల్ల నష్టం గురించి ఎటువంటి సమాచారం తెలియరాలేదని పేర్కొంది. అయితే, సముద్రంలో భూకంపం రావడం వల్ల సునామీ ముప్పు పొంచి ఉంటుందనే ఆందోళన మాత్రం వ్యక్తమవుతోంది. ది జియోలాజికల్ సర్వే అండ్ మైన్స్ బ్యూరో మాత్రం శ్రీలంకలో సంభవించిన భూకంపం వల్ల తక్షణమే ముప్పు లేదని వెల్లడించింది. హిందూ మహాసముద్రంలో శ్రీలంకకు ఆగ్నేయంగా 800 కిలో మీటర్ల దూరంలోని 10 కిమీ లోతున భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలియజేసింది. కాగా, గత రెండు రోజులుగా దక్షిణ సూడాన్, ఉంగాడా, తజికిస్తాన్, తైమూర్, ఇండోనేషియా తదితర దేశాల్లో భూకంపాలు చోటు చేసుకున్నాయి. దక్షిణ సూడాన్, ఉగాండాలో సోమవారం రిక్టర్ స్కేల్‌పై 4.9 తీవ్రతతో భూకంపం చోటు చేసుకున్నట్లు యూరోపియన్ మెడిటేరియన్ సిస్మాలజీ సెంటర్ తెలిపింది. తజికిస్తాన్‌కు 194 కిమీ దూరంలో 194 కిమీ లోతున 4.9 తీవ్రతతో భూకంపం సంభవించిందని ఎన్‌సీసీ వెల్లడించింది. అంతకు ముందు రోజు తైమూర్, ఇండోనేషియాలో రిక్టర్ స్కేల్‌పై 5.6 తీవత్రతో భూకంపం సంభవించినట్లు జర్మనీ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియో-సైన్సెస్ ప్రకటించింది. ఇక, ఈ నెల11న పాకిస్తాన్‌లో 4.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇది ఇలా ఉండగా, గతవారం నేపాల్‌ను శక్తిమంతమైన భూకంపం కుదిపేసింది. దాదాపు 170 మంది ప్రాణాలు కోల్పోగా, వందల మంది గాయపడ్డారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. దీని ప్రభావంతో ఢిల్లీ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి.

# బీఆర్ఎస్ ఎంపీలకు రాజ్యసభ ప్రివిలేజ్ నోటీసులు

● సెప్టెంబర్ 18న ప్రత్యేక సెషన్‌లో ప్లకార్డుల ప్రదర్శన ● నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించారని ఆరోపణ
● కేకే, సురేష్ రెడ్డి సహా ఐదుగురికి నోటీసులు ● 28లోగా సమాధానం ఇవ్వాలని సభ చైర్మన్ ఆదేశం



న్యూఢిల్లీ : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎంపీలకు రాజ్యసభ నుంచి షాక్ తగిలింది. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులకు ప్రివిలేజ్ నోటీసులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారనే ఫిర్యాదుతో ఈ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 28 లోపు సమాధానం చెప్పాలని రాజ్యసభ చైర్మన్ నోటీసుల్లో స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సభలో నిబంధనలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించారని బీజేపీ ఎంపీ వివేక్ ఠాకూర్ రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తదుపరి చర్యల్లో భాగంగా బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కే కేశవరావు, సురేష్ రెడ్డిలకు ప్రివిలేజ్ నోటీసులు జారీ చేశారు. కే కేశవరావు, సురేష్ రెడ్డితో పాటు వద్దిరాజు రవిచంద్ర, లింగయ్య యాదవ్, దామోదర్ రావు నోటీసులు అందుకున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో జరిగిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సభలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శించడంపై బీజేపీ ఎంపీ వివేక్ ఠాకూర్ చైర్మన్ జగదీప్ ధన్‌కర్‌కు ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 18న పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శించారని, ఇది నిర్దేశిత ప్రవర్తన నియమాలను ఉల్లంఘించిందని ఆరోపిస్తూ బీజేపీ ఎంపీ వివేక్ ఠాకూర్ ఫిర్యాదు చేయడంతో ఈ చర్య జరిగింది. బీఆర్ఎస్ ఎంపీల ప్రవర్తన వల్ల కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ కార్యకలాపాల్లో అనవసరమైన ఆటంకాలు ఏర్పడి కౌన్సిల్ గౌరవాన్ని తగ్గించాయని ఠాకూర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదును చైర్మన్ పరిశీలించి తదుపరి పరిశీలన, విచారణ, నివేదిక కోసం అక్టోబర్ 17న ప్రివిలేజెస్ కమిటీకి రిఫర్ చేశారు.

# బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌పై అవిశ్వాసం లేఖ

● సుయెల్లా బ్రెవర్‌మెన్ తొలగింపుతో బ్రిటన్ రాజకీయాల్లో కీలక మలుపు
● అధికార కన్జర్వేటివ్ పార్టీలోని 1922 కమిటీకీ అవిశ్వాసం లేఖ రాసిన సొంత పార్టీ ఎంపీ ● లెఫ్ట్ భావజాల నేతల ఒత్తిడితో రిషి తప్పుడు నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్య
● నిజం మాట్లాడినందుకు సుయెల్లా బ్రెవర్‌మెన్ పదవి కోల్పోయారని విచారం



లండన్ : బ్రిటన్ రాజకీయాలు కీలక మలుపు తీసుకున్నాయి. హోమ్ శాఖ మంత్రి సుయెల్లా బ్రెవర్మన్‌ను మంత్రివర్గం నుంచి తొలగించినందుకు తీవ్ర విమర్శల పాలవుతున్న రిషి సునాక్‌పై సొంత పార్టీ ఎంపీ ఆండ్రియా జెంకిన్స్ అవిశ్వాస తీర్మానం లేఖ ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం తాలూకు ఫోటోను నెట్టింట పంచుకున్నారు. 'జరిగింది చాలు. రిషి సునాక్ పక్కకు తప్పుకోవలసిందే' అని జెంకిన్స్ ఎక్స్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన అవిశ్వాస తీర్మానం తాలూకు లేఖను పార్టీలోని 1922 కమిటీకి పంపినట్లు తెలిపారు. 'నిజం మాట్లాడినందుకు ఆమెను తప్పించారు. పార్టీలోని లెఫ్ట్ నేతల ఒత్తిడికి లోనై రిషి తప్పుడు నిర్ణయం తీసుకున్నారు' అని ఎక్స్ వేదికగా కామెంట్ చేశారు. పాలస్తీనా అనుకూల ప్రదర్శన విషయంలో పోలీసులు ఉదారంగా వ్యవహరించారని విమర్శించిన సెయెల్లా బ్రెవర్మెన్ తన మంత్రి పదవి కోల్పోవలసి వచ్చిన విషయం విదితమే. కాగా, రిషి సునాక్‌పై జెంకిన్స్ విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన బోరిస్ జాన్సన్ పక్కకు తప్పుకోవడానికి కూడా రిషి సునాక్ కారణమని ఆరోపించారు. బ్రెక్జిట్ కోసం బోరిస్ పార్లమెంట్‌లో ధైర్యంగా పోరాడారని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ పదవుల్లో లేని అధికార పార్టీ ఎంపీలు 1922 కమిటీలో ఉంటారు. ఆ కమిటీ సభ్యులు ప్రభుత్వ, తమ పార్టీ నిర్ణయాలను ప్రభావితం చేయగలరు.

# బీసీ సీఎం బిజెపితోనే సాధ్యం

● కెసిఆర్ మాయల మరాఠీ ● కెసిఆర్ మాటలు నమ్మొద్దు ● షాద్‌నగర్‌లో అందే బాబయ్యను గెలిపించాలి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో బీసీ సీఎం చేయాలంటే భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. షాద్ నగర్ లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్ధి అందె బాబయ్యకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఈటల రాజేందర్. హైదరాబాద్ నుండి హెలికాప్టర్ లో షాద్ నగర్ చేరుకొని బహిరంగసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యమసమయంలో మహబూబ్ నగర్ జైల్లో ఉన్నానన్నారు. కెసిఆర్ పాలనలో అన్నీ వర్గాల ప్రజలు బాధలు పడుతున్నారు.

పెద్దఎత్తున హాజరైన మహిళలకు అభివాదం. ముందుగా మహిళల బాధలు తీరాలి. బబాన్న నాతో పాటు టిఆర్ఎస్ కి రాజీనామా చేసి నాతోపాటు వచ్చినప్పుడు ఆగిపో ఎమ్మెల్సీ పదవి ఇస్తా అని కెసిఆర్ ఫోన్ చేసి చెప్తే.. మీ ఎమ్మెల్సీ కంటే తమ్ముడు రాజేందర్ తోనే ఉంట అని చెప్పి వచ్చారు. ఇప్పుడు మీ ఆశీర్వాదం కోసం వచ్చారు. నాయకులు చాలా రకాలు ఉంటారు. ప్రజాసేవ చేయడానికి ఆరడగుల ఎత్తు, రంగు, డబ్బులు అవసరంలేదు. మనసు ఉండాలి. ఎన్నికలంటే ఒక తంతులా భావించవద్దు. మన తలరాత మారడానికి ఏకైక ఆయుధం ఓటు. ఆ హక్కు, ఆత్మగౌరవానికి వెలకట్టి కొనాలని చూస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఎంతమందికి ఇచ్చారు ? ఇల్లు కట్టకుండా కళ్ళలో మట్టికొట్టారు. రెండవ సారి అదికారంలోకి వచ్చాక కెసిఆర్ మారిపోయారు. ప్రజలను కలవకుండా ప్రగతి భవన్ లేదంటే ఫాం హౌస్ కి పరిమితం అయ్యారు. కళ్యాణ లక్ష్మి పేరుతో కెసిఆర్ ఇచ్చేది 2500 కోట్లు. పెన్షన్, రైతు బంధు, రైతుభీమా అన్నీ కలిపితే ఇచ్చేది 25 వేల కోట్లు. కానీ లిక్కర్ సీసాలు అమ్మి సంపాదించేది 45 వేల కోట్లు. పిల్లలను 25 సంవత్సరాలు చదివిస్తే ఉద్యోగాలు వస్తున్నాయా? 1200 పిల్లల ఆత్మబలిదానాలు చేసింది నౌకర్లకొసమే కాదా? ఒక ముత్యాల శంకర్ , ప్రవల్లిక ఆత్మహత్య చేసుకున్నారు. వాటిని కూడా పక్కదోవ పట్టిస్తున్నారు. కెసిఆర్ హయాంలో మహిళా సంఘాలు నిర్వీర్యం అయ్యాయి. వడ్డీలేని రుణాల కింద 4200 కోట్ల రూపాయలు బాకీపడ్డారు. బీజేపీ వస్తె ప్రతి మూడు నెలలకు ఒక సారి చెల్లిస్తాం.బీసీని ముఖ్యమంత్రి చేస్తానని ప్రధాని ప్రకటించారు. కెసిఆర్ మాయమాటలు మోసపోవద్దని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం

## టీటీడీ వివిధ అభివృద్ధి పనులకు
# 421.6 కోట్లు నిధులు జారీ

● టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగులు క్రమబద్ధీకరణ
● స్విమ్స్ వైద్యశాల ఆధునీకరణ ● చైర్మన్ భూమాన కరుణాకర్ రెడ్డి వెల్లడి



తిరుమల మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనులకు 421.6 కోట్ల రూపాయలను నిధులను మంజూరు చేశారు. స్థానిక అన్నమయ్య భవన్లో టీటీడీ పాలక మండలి సమావేశం చైర్మన్ భూమన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... టీటీడీలో కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణను రాష్ట్ర ప్రభుత్వ జీవో 114 విధివిధానాలకు లోబడి అమలకు నిర్ణయం వచ్చే సమావేశంలో వివరాలను తెలియజేస్తాం

**పాలకమండలి సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు...**

శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం ఈ నెల 23న అలిపిరి వద్దగల సప్తగోప్రదక్షిణ మందిరంలో ప్రారంభం కానుంది. మొదట కొద్దిమందితో ప్రారంభించి ఆ తరువాత విస్తృాఎత స్థాయిలో స్లాట్ల విధానంలో నిర్వహిస్తారు. ఇందుకోసం టికెట్ ధర రూ.1000/-గా నిర్ణయించారు. ఆన్లైన్తోపాటు ఆఫ్లైన్లో టికెట్లు కేటాయిస్తారు. ప్రత్యక్షంగా, వర్చువల్గా పాల్గొనవచ్చు. వడమాలపేట మండలం పాదిరేడు అరణ్యం వద్ద టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు అందించడానికి అవసరమైన పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇందుకోసం ఆ భూమిలో రూ.25.67 కోట్లతో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి టెండరు ఖరారు చేశాం. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఉద్యోగులకు అదనంగా కేటాయించిన 132 ఎకరాల్లో కూడా గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి రూ.15 కోట్లతో టెండర్లు పిలవడానికి పాలకమండలి ఆమోదం తెలిపింది. ఇందుకయ్యే ఖర్చును ఉద్యోగులు భరిస్తారు. రిటైర్డ్ ఉద్యోగులు సహా అందరికీ ఇవ్వడానికి ఇంకా భూమి కోరాం. త్వరలో మరిన్ని ఎకరాల వస్తాయి. తిరుపతిలో టీటీడీ ఉద్యోగులు నివసిస్తున్న రామ్నగర్ క్వార్టర్స్లో రూ.6.15 కోట్లతో అభివృాఎద్ధి పనులు చేయడానికి టెండర్లను ఆమోదించాం. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి రెండు బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి, బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చక్కటి సేవలు అందించిన రెగ్యులర్ ఉద్యోగులకు రూ.14 వేలు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు రూ.6,850/- బ్రహ్మోత్సవ బహుమానం అందించాలని నిర్ణయించాం.మ్యాన్పవర్ సర్దుబాటులో భాగంగా ప్రస్తుతం టైపిస్ట్, టెలెక్స్ ఆపరేటర్, టెలిఫోన్ ఆపరేటర్ గ్రేడ్-1 హోదాల్లో ఉన్న ఉద్యోగులను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్గా మార్పు చేసేందుకు ఆమోదం.టీటీడీ అన్నప్రసాదం విభాగంలో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థ తరఫున క్లీనింగ్, సర్వింగ్,లోడింగ్, అన్లోడింగ్ సేవలు అందిస్తున్న 528 మంది కార్మికులను మరో మూడు నెలల పాటు కొనసాగించేందుకు రూ.2.40 కోట్లు మంజూరుకు చేశాం. తిరుమల ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఐదు ప్యాకేజీల కింద సేవలందిస్తున్న 1694 మంది పారిశుద్ధ్య కార్మికులను మరో ఏడాది పాటు కొనసాగించేందుకు రూ.3.40 కోట్లు మంజూరు చేశాం.

# జీతాలడిగితే బూట్లు, గుర్రాలతో తొక్కించిండ్రు

● కెసిఆర్‌ను తట్టుకోలేక కాంగ్రెస్ బిజెపి ఒక్కటైండ్రు ● వాళ్లు ఎన్ని ట్రిక్కులు పన్నినా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టుడు పక్కా ● కాంగ్రెస్ పథకాలన్నీ తుస్సే ● వాళ్లు వచ్చేది లేదు- అమలు చేసేది లేదు
● బిజెపికి అమ్ముడు తప్ప కొనుడు తెలవదు ● అది కార్పొరేట్ల పార్టీ ● తెలంగాణ భవన్‌లో 44 కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళన ● బిఆర్ఎస్‌కు ఓటేయాలంటూ కార్మిక వర్గాలను కోరిన మంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాదు, నవంబర్ 14:
గతంలో జీతాలు పెంచాలని ధర్నా చేస్తే ఇనుప బూట్లు, గుర్రాలతో తొక్కించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ,ఆరోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీష్ రావు ఆరోపించారు.
కానీ కార్మికుల సమస్యలేంటో తెలుసుకొని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచిన చరిత్ర కేసీఆర్ది మాత్రమేనని స్పష్టం చేశారు.తెలంగాణ భవన్లో మంగళవారం నిర్వహించిన 44 కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావుమాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలను తూర్పారబట్టారు.ఆటో కార్మికులకు త్రైమాసిక పన్నును రద్దు చేసింది కేసీఆర్,ట్రాక్టర్లకు పన్ను రద్దు చేసింది కూడా కేసీఆరే అనే విషయాన్ని గుర్తు చేశారు.ఆటో కార్మికులకు, రవాణా కార్మికుల ట్రాన్స్పోర్ట్ బోర్డు ఏర్పాటు డిమాండుని మూడోసారి అధికారంలోకి రాగానే నెరవేరుస్తామని,మళ్లీ బీఆర్ఎస్ ని గెలిపిస్తే ఆర్పీలు, వీఏవోల జీతాన్ని రెట్టింపు చేస్తామని,కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల కంటే తెలంగాణలోనే ఉద్యోగుల జీతాలు ఎక్కువ అని మంత్రి పేర్కొన్నారు.కార్మికుల ఉసురుపోసుకున్న పార్టీ బీజేపీ. రైల్వేలు, రైల్వే లైన్లు, బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీలను అమ్మేశారాణి,అమ్ముడు తప్ప కొత్తగా కంపెనీలు, ఫ్యాక్టరీలు పెట్టడం బీజేపీకి తెలియదన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు తుస్సయిపోయినయని ఆయన చెప్పారు.రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు చాలు అంటున్నడు, కర్ణాటక డిప్యూటీ సీఎం 5 గంటలు ఇస్తమంటున్నడు,గతంలో పవర్ హాలిడేలు ఉండేవి,పారిశ్రామిక వేత్తలు ధర్నాలు చేసేవారు, ఇప్పుడు 24 గంటల కరెంటు వస్తుంది అని మంత్రి చెప్పారు.తెలంగాణ ఏర్పడంగనే బీజేపీ ఏడు మండలాలను ఆంధ్రలో కలిపేసిందని ,దాంతో సీలేరు విద్యుత్ ప్రాజెక్టు మనకు దక్కకుండా పోయిందన్నారు.తెలంగాణకు బీజేపీ ఇంత అన్యాయం చేసినా కాంగ్రెస్ నాయకులు ఒక్క మాట మాట్లాడలేదని,కేసీఆర్ని తట్టుకోలేక కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటవుతున్నయన్నారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం.రెండు ఢిల్లీ పార్టీలు దేశమంతా కొట్టుకొని తెలంగాణలో కలిసి పని చేస్తున్నయి.బీజేపీ పార్లమెంటులో బిల్లు పెడితే కాంగ్రెస్ మద్ధతిస్తుంది.మొన్నటివరకు కాంగ్రెస్లో ఉన్నోళ్లు బీజేపీలో, బీజేపీలో ఉన్నోళ్లు కాంగ్రెస్లో చేరుతుండ్రు.కరువు, కర్ఫ్యూ రెండూ కాంగ్రెస్కి పుట్టిన కవలలు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోని కాపీ కొట్టింది.కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన 5 గ్యారంటీలతో కొన్ని నెలల్లోనే ఆ రాష్ట్రం దివాలా తీసింది.కర్ణాటక గబ్బు పట్టిపోయింది. అక్కడి రైతులు లబోదిబోమంటున్నరు.మాట తప్పే కాంగ్రెస్ కావాల్నా, మాట మీద నిలబడే కేసీఆర్ కావాల్నా.తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ఏకైక ఇంటి పార్టీ బీఆర్ఎస్, కేసీఆర్ మాత్రమే.ఈమధ్య కాలంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి డిపాజిట్ లు పోయి బీజేపీ గెలిచింది.మునుగోడు లో కాంగ్రెస్ డిపాజిట్లు పోయి, బీజేపీ కి ఎక్కువ ఓట్లు పడ్డాయి.ఈ రెండు పార్టీలు ఒక్కటే.నిన్న మొన్నటి దాకా బీజేపీ లో ఉన్న వివేక్, రాజగోపాల్ రెడ్డి మళ్ళీ కాంగ్రెస్ లో చేరాడు.మనల్ని ఓడించేందుకు ఈ రెండు పార్టీలు ఒక్కటయ్యాయి.కాంగ్రెస్ గట్టిగ ఉన్న చోట బీజేపీ సపోర్ట్ చేస్తుంది.బిజెపి గట్టిగ ఉన్న చోట కాంగ్రెస్ సపోర్ట్ చేస్తుంది.ఢిల్లీ లో కొట్టుకుంటారు, తెలంగాణ లో ఎన్నికలు అయితే కలుస్తారు.ఏడు మండలాలు ఏపి లో కలిపింది బీజేపీ .సపోర్ట్ చేసింది కాంగ్రెస్.కాంగ్రెస్ హయాంలో కార్మికులను ఏనాడూ పట్టించుకోలేదు.గుర్రాలతో తొక్కించి, లాఠీలతో కొట్టించింది కాంగ్రెస్.ఆడవాళ్ళు అని చూడకుండా అర్ధరాత్రి వరకు కూడా పోలీస్ స్టేషన్ లో ఉంచుకున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీ ది.కానీ కేసిఆర్ మహిళలను పిలిచి వారి సమస్యలు తీర్చి అన్నం పెట్టిన ఘనత కేసిఆర్ ది.వచ్చే ప్రభుత్వంలో ఆటో కార్మికులు రవాణ కార్మికుల కోసం ట్రాన్స్పోర్ట్ బోర్డు ఏర్పాటు చేస్తాం.వీ ఒ ఏ లకు, ఆర్పీ లకు మీ వేతనాలు పెంచే బాధ్యత మాది.మీ వేతనాలు రెండింతలు పెంచుతాం.మహిళల కోసం మంచి నీటి బాధ తీర్చింది కేసిఆర్.ఇంటింటికి మంచినీళ్ళు ఇవ్వకపోతే ఓట్లు అడగను అని చెప్పారు కేసిఆర్.ప్రతి పక్ష నాయకులు ఒక్కడు కూడా మంచి నీళ్ళ కోసం ఇప్పుడు అడగటం లేదు,మాట్లాడటం లేదు.మహిళా రక్షణ కోసం షీ టీమ్స్ ఏర్పాటు చేశారు కేసిఆర్.సంగారెడ్డి ఆర్డినెన్సు ఫ్యాక్టరీ అమ్ముకోవడానికి బీజేపీ కేంద్రం ప్రయత్నం చేస్తోంది.బిజెపి కి అమ్ముడు తప్ప వేరే తెలియదు.బిజెపి అంటే పెట్టుబడి దారులకు కొమ్ము కాసే పార్టీ అంటూ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.బిజెపి అంటే కార్మికుల వ్యతిరేక పార్టీ అని,కనీస వేతన సవరణ కచ్చితంగా చేస్తామని,అంగన్ వాడిలా సమస్యలు తీర్చుతామన్నారు.కోటి కుటుంబాలకు కేసిఆర్ బీమా సౌకర్యం చేపడుతున్నామని,ఏ కారణం చేతైన ఇంటి పెద్ద చనిపోతే ఆ ఇంటి మహిళకు వారం రోజుల్లో 5లక్షల భీమా డబ్బులు జమ చేస్తమని,ఇవన్నీ చేసుకుంటు పోతామన్నారు.ఎవడు ఎన్ని ట్రిక్కులు పన్నినా కేసిఆర్ హ్యాట్రిక్ కొట్టుడు పక్కా? అని ఆయన స్పష్టం చేశారు.జనవరి నుంచి సన్నబియ్యం ఇచ్చుడు ఖాయం, కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లన్ని తుస్సే,అవి అమలయ్యేది లేదు సచ్చేది లేదు అంటూ దెప్పి పొడిచారు.



# మా మధ్య బేధాల్లేవ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 14: ఎప్పటికైనా బిఆర్ఎస్ పార్టీలో కేటీఆర్, హరీష్ రావు ల మధ్య పదవుల కోసం గొడవలు జరగడం ఖాయమని కాంగ్రెస్, బిజెపిలు చేస్తున్న వ్యాఖ్యలపై హరీష్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేసీఆర్ కుటుంబంలో పదవుల విషయంలో గొడవలు జరుగుతున్నాయని ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి.ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బిఆర్ఎస్ గెలిస్తే ముఖ్యమంత్రి పదవికోసం కేటీఆర్, హరీష్ రావు మధ్య గొడవలు జరగడం ఖాయమని,బిఆర్ఎస్ పార్టీ రెండుగా చీలిపోతుందని కాంగ్రెస్, బిజెపి నాయకులు అంటున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి పదవిపై మంగళ వారంనాడు ఇక్కడ హరీష్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకే తాను పనిచేస్తున్నానని హరీష్ రావు అన్నారు. ముఖ్యమంత్రిని కావాలని,అధికారం చెలాయించాలని తాను ఎప్పుడూ అనుకోలేదని అన్నారు.

మన పనితీరును బట్టి ప్రజలే పదవులు కట్టబెడతారని అన్నారు. తనకు కేటీఆర్ తో మంచి స్నేహం వుందని,అతడిని ముఖ్యమంత్రి చేస్తే తప్పకుండా అంగీకరిస్తానంటూ హరీష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. తాను పదవుల కంటే వ్యక్తిత్వమే గొప్పదని భావిస్తానని హరీష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాదిరిగా పదవుల కోసం గొడవలు పడే సంస్కృతి బిఆర్ఎస్ లో వుండదన్నారు. అధినేత కేసీఆర్ నిర్ణయమే ప్రతి ఒక్కరికీ శిరోదార్యమని అన్నారు. తెలంగాణ ప్రజలకు అందిస్తున్న సుపరిపాలన ఇలాగే కొనసాగాలంటే బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావాలన్నారు.

ఆ తర్వాత ముఖ్యమంత్రి ఎవరైనా సంక్షేమ పాలన కొనసాగుతుందని హరీష్ స్పష్టం చేసారు. కాంగ్రెస్ లాంటి పార్టీ చేతుల్లోకి కాంగ్రెస్ వెళ్లడం మంచిది కాదని హరీష్ రావు అన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమ పాలన

- పెనకనమెట్ట గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంఖుస్థాపన
- రూ. 53.8 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు
- పాల్గొన్న మంత్రులు అంబటి రాంబాబు, తానేటి వనిత , ఎంపి, ఎమ్మెల్యేలు



రాజమహేంద్రవరం, సూర్య బ్యూరో ప్రతినిధి : జగనన్న ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడం ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పాలన అందించడం జరిగిందని , పేదల 3పని చేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, హోం మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. మంగళవారం కొవ్వూరు మండలం పెనకనమెట్ట గ్రామంలో వివిధ అభివృఎద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అంబటి రాంబాబు, హోం మంత్రి తానేటి వనిత, ఎంపి భరత్ రామ్, ఎమ్మెల్యే లు జక్కంపూడి రాజా, జి. శ్రీనివాస నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చి గత నాలుగేళ్ల పాలనలో అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇల్లు లేని నిరుపేదల సొంత ఇంటి కల సాకారం చేసే దిశలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందని అన్నారు. గత నాలుగున్నర సంవత్సర కాలంలో జగనన్న ప్రభుత్వం బటన్ నొక్కండం ద్వారా పేదల బ్యాంకు ఖాతాలో రూ.2,35,000 లక్షల రూపాయలు జమ చేశామన్నారు. ఇంటి వద్ద కే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నా మన్నారు.

జనవరి నుంచి 3 వేల రూపాయల సామాజిక భద్రత పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 87 శాతం మంది ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం వెనుక ప్రజలు ఉంటారనే నమ్మకంతో ధైర్యంగా ప్రజల ముందుకు వస్తున్నట్లు మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. హోమ్ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడం ఒక్కటే మన ముందు ఉన్న లక్ష్యం అని అన్నారు. ఆ మేరకు గత నాలుగున్నర ఏళ్ల కాలంలో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. నేడు ఆదిశలో గ్రామ స్థాయి లో మరింత మెరుగైన పాలన అందించే ప్రయత్నంలో సచివాలయ, అర్బికే, హెల్త్ సెంటర్ భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. ఈ పర్యటన లో భాగంగాఒక కోటి ఏభై మూడు లక్షల ఎనభై వేలు రూపాయలు లతో చెప్పట్టిన, చేపడుతున్న రు.35 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం , రూ .25 లక్షలతో నిర్మించిన పెనకనమెట్ట సిసి మెయిన్ రోడ్‌ను మంత్రులు ప్రారంభించారు. అనంతరం రు.50 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ , డ్రెయిన్ కు శంకుస్థాపన, రూ.22 లక్షలతో నిర్మిస్తున్న దొమ్మేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఎరువుల గోడౌన్ కు శంఖుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# నిరుపేదలకు సామాజిక... సాధికారతా సురక్ష

- రాష్ట్ర బీసీ సంక్షేమం, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ



కాకినాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : అన్ని వర్గాలలోని నిరుపేదలకు సామాజిక, సాధికారతా సురక్షను కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రంలో బుధవారం నుండి సమగ్ర కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని రాష్ట్ర బీసీ సంక్షేమం, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృఎష్ణ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మంత్రి వేణుగోపాల కృఎష్ణ జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభిస్తున్న సమగ్ర కులగణన కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుక బడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు అన్ని వర్గాలలోని పేదలకు విద్య, సంక్షేమం, నివాసం వంటి అంశాలలో ప్రాధాన్యత కల్పించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి కుల గణన ప్రక్రియకు శ్రీకారం చుట్టారని తెలిపారు. గత ఏప్రియల్ 11వ తేదీన మహాత్మా జ్యోతీభా పులే జయంతి సందర్భంగా 139 బిసి కులాలతో పాటు, ఎస్సీ, ఎస్టీ, మైనాటీ వర్గాలు, ఉన్నత వర్గాలలో పేదరికంలో మగ్గుతున్న కులాలను గుర్తించి వారి సంక్షేమం, అభ్యున్నతి ప్రణాళికల రూపకల్పన చేపట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో సమగ్ర కుల గణన కార్యక్రమ నిర్వహణకు నిర్ణయం ప్రకటించారని తెలిపారు. ఇందుకనుణంగా ఈ కుల గణన ప్రక్రియ ఈనెల 15వ తేదీ నుండి పవిత్రమైన కార్తీక మాసంలో సమున్నత ఆశయంతో ప్రారంభిస్తున్నామ న్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో తొలుత 5 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో పైలెట్ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని చేపట్టి, నిర్వహణ, విధాన పరమైన అంశాలను క్రోడీకరించి రాష్ట్రమంతటా ఈ బృఎహత్తర కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. జాయింట్ కలెక్టర్లు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ ఈ నెల 15, 16 తేదీలలో అన్ని జిల్లా కేంద్రాల్లో అన్ని కులాలకు చెందిన పెద్దలు, మేధావులు, కుల సంఘాల ప్రతినిధులు సంఘాల నేతలు, ప్రతినిధుల నుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తారని, వీటిని కుల గణన కార్యక్రమంలో పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కుల గణన కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 5 చోట్ల ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నామని, ఈ నెల 17వ తేదీన రాజమహేంద్రవరం, కర్నూలులలోను, 20వ తేదీన విశాఖపట్నం, విజయవాడలలోను, 24వ తేదీన తిరుపతిలోను ఈ సదస్సులు జరుగతాయని మంత్రి తెలియజేశారు. నవరత్న ప్రాధాన్యతా కార్యక్రమాల ద్వారా పేదలకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి బాంధవుడిగా నిలిచారని, కుల గణన సమచారంతో ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ వర్గాలతో పాటు ఉన్నత వర్గాలలో పేదరికాన్ని అనుభవిస్తున్న కులాలకు కూడా సంక్షేమ ఫలాలను అందించేందుకు వీలుకానుందన్నారు.

అన్ని కులాల సమాన స్థాయిని సాధించి, సామాజిక న్యాయానికి ఆంధ్రపదేశ్ చిరునామాగా నిలువబోతోదన్నారు. బిసి సంక్షేమ మంత్రిగా ముఖ్యమంత్రి సదాశయ సాధనలో ఆయన వెంట నడుస్తూ ఈ బృఎహత్తర, చారిత్రాత్మక ఘట్టంలో పాల్గొనడం తన అదృఎష్టమని మంత్రి వేణుగోపాల కృఎష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమగ్ర కుల గణన కార్యక్రమంలో అన్ని కులాల, వర్గాల ప్రజలు చైతన్యవంతంగా పాల్గొని, ఆదర్శ సమ సమాజ సాధనలో భాగస్వాములు కావాలని మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పేదలకు పెత్తందారులకు మధ్య యుద్ధం

**సమతా సైనిక్ దళ్**



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఈ రాష్ట్రంలో పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరుగుతోంది. నేను ఎప్పుడు పేదల పక్షాన నిలబడతానని ప్రతి మీటింగ్లో చెప్పుకునే సి.యమ్ జగన్ మీకు తెలియాల్సింది ఏమిటంటే ఈ రాష్ట్రంలో ఉన్న 98% పేదలు ఎస్.సి., ఎస్.టి, బి.సి., మైనారిటీ వర్గాలకు చెందినవారే. ప్రతి మీటింగ్లో నా ఎస్.సిలు, నా ఎస్. టిలు, నా మైనారిటీలు అని చెప్పే మీరు నిజంగా పేదవర్గాలయిన ఎస్.సి., ఎస్.టి, బి.సి., మైనారిటీల మీద నిజంగా ప్రేమ, చిత్త శుద్ధి వుంటే గత ప్రభుత్వ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పేదవాడి సొంత ఇంటి కల అయిన టిట్కో ఇళ్ళు 2019 నాటికి 90% నుంచి 95% పూర్తయిన ఇళ్ళు 81,000. 80% నుంచి 90% పూర్తయిన ఇళ్ళు 71,000. 65% నుంచి 75% పూర్తయిన ఇళ్ళు 38,000. 40% నుంచి 50% పూర్తయిన ఇళ్ళు 1,00,000. 20% నుంచి 30% 22,000. మొత్త దాదావుగా 3,00,000. ఇళ్ళు టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించడం జరిగినది. పేదల పార్టీ ఎస్.సి, ఎస్.టి., బి.సి., మైనారిటీల పార్టీ అని చెప్పుకునే వైయస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 50,000 ఇళ్ళు రద్దు చేయడం జరిగింది. ప్రస్తుతం 2,50,000 ఇళ్ళు అందుబాటులో ఉన్నాయి. వాటిలో కేవలం 15,000 ఇళ్ళు మాత్రమే పంపిణీ చేయడం జరిగినది. మిగిలిన ఇళ్ళు ఎప్పుడు లబ్ది దారులకు పంపిణీ చేస్తారో తెలియని పరిస్థితి. చాలా చోట్ల లబ్ది దారుల పేర్లు మీద ప్రభుత్వమే లోన్లలు తీసుకుని వాటిని వేరే రకాలుగా ఉపయోగించుకుంటూ పేదవాడికి అన్యాయం చేస్తుంది. ప్రస్తుతం విజయవాడ రూరల్ మండలం, జక్కంపూడి గ్రామ పరిధిలో 3,000 టిట్కో ఇళ్ళు 90% పైగా పనులు పూర్తయి ఉన్నాయి.

అయినా మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తయిన పేదలకు అందవలసిన టిట్కో ఇళ్ళ నిర్మాణం పైన ఏ మాత్రం దృఎష్టి పెట్టకుండా పేదవాడి సొంతింటి కలను అందని ద్రాక్షగా మిగిలేలా చేసిన ఘనత మీదే. జక్కంపూడిలో టిటెడో ఇళ్ళ నిర్మాణానికి 500 మీల దూరంలోనే మీ పార్టీ కి చెందిన పెత్తందారులయిన ఎమ్.ఎల్.ఎలు, ఎమ్.ఎల్.లు, ఎమ్.పిలు, మంత్రులు మీ ప్రభుత్వ అధికారులు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, హైకోర్ట్ ఉత్తర్వులను కూడా లెక్క చేయకుండా వేల కోట్ల రూపాయల మట్టిని అక్రమంగా తరలిస్తూ దోచుకుంటున్నారు. కేవలం 50 కోట్లు ఖర్చు చేస్తే 3 వేల మంది పేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుంది. కాని పేదల పక్షపాతి అని చెప్పుకునే సి.యమ్. జగన్ ఆ దిశగా ఏ మాత్రం ఆలోచన చేయకుండా పేదవాడిని మరింత పేదవాడిగా చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారు. ఎన్.జి.టి హైకోర్ట్ అక్రమ మైనింగ్ జరుగుతోందని నివేదిక ఇచ్చి అక్రమ మైనింగికి పాల్పడ్డ వారిపైన వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలకు ఆదేశాలిచ్చినా, ఆ ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయకుండా నేను ఎప్పటికి భూస్వాములు, పెత్తందారుల పక్షానే వుంటానని, తన పాలన ద్వారా నిరూపించుకున్న సి.యమ్. జగన్మోహన్రెడ్డి. ఈ రాష్ట్రంలో ఉన్న ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ పేద వర్గాలకు చెందిన ప్రజలందరూ జగన్ యొక్క నిజ స్వరూపాన్ని గుర్తించి దళిత వ్యతిరేక పాలన, రాజ్యాంగ వ్యతిరేక పాలన, నియంత పాలన, పెత్తందారి పాలన చేస్తున్న సి.యమ్. జగన్ కు సరైన బుద్ధి చెప్పాలని సమతా సైనిక్స్ విజ్ఞప్తి చేస్తుంది.

ఈ రాష్ట్రంలో నిజంగానే ప్రస్తుతం 100% పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరుగుతుంది. నిజమైన పెత్తందారి విధానాన్ని అనుసరిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డికి నిజమైన పేదలకు మధ్య యుద్ధం జరుగుతుంది. ఈ యుద్ధంలో పేదలంతా ఏకతాటిపై కి వచ్చి పెత్తందారి విధానానికి కొమ్ముకాస్తూ, నిలువెత్తు నిదర్శనంగా వున్న నిజమైన పెత్తందారి జగన్మోహన్ రెడ్డి కి బుద్ధి చెప్పటం కోసం బాబాసాహెబ్ డా బి.ఆర్ అంబేద్కర్ మనకు యిచ్చిన అత్యంత విలువైన ఓటు అనే ఆయుధంతో పెత్తందారి పార్టీ అయిన వైయస్ఆర్సిపి పార్టీకి చెంప పెట్టులాగా రాబోయే ఎలక్షన్లో బుద్ధి చెప్పాలని సమతా సైనికదళ్ రాష్ట్ర ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తుంది. త్వరలోనే సమతా సైనికదళ్ ఆధ్వర్యంలో టిట్కో ఇళ్ళ లబ్ధి దారులందరిని ఒకతాటిపైకి తెచ్చి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి, వారి సొంతింటి కలని నెరవేర్చేలా మేము ప్రయత్నం చేస్తామని హైకోర్ట్ అడ్వకేట్ పాలేటి మహేశ్వరరావు, ఎస్.ఎస్.డి. రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సురేంద్రబాబు, మాజీ సైనికుడు, ఎస్.ఎస్.డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గొల్ల వర్రప్రసాద్, ఎస్.ఎస్.డి. క్రమశిక్షణా కమిటి చైర్మన్ యర్రం సుధీర్ కుమార్ ఎస్.ఎస్.డి రాష్ట్ర కార్యదర్శి, శ్వేత బుడిమురి ఎస్.ఎస్.డి. మహిళా వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు సమతా సైనిక్ దల్, ఆంధ్రప్రదేశ్ తెలిపారు.

# సమస్యల సాధనకు ఉద్యోగులు ఐక్యతతో ముందుకు సాగాలి

- డిసెంబర్ 10న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి ప్రథమ మహాసభ
- ఆప్కాస్ ఏర్పాటుతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కొంత మేరకు రక్షణ
- మిగతా సమస్యలు పరిష్కరించడంలో కూడా ప్రభుత్వం చొరవ చూపాలి
- రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతను చాటుతూ డిసెంబర్ 10వ తేదీన జరప తలపెట్టిన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి ప్రథమ సభకు వేలాది మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలువునిచ్చారు. ఈ మేరకు విజయవాడలోని రెవెన్యూ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాసభకు సంబంధించిన పోస్టర్, కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ సుమన్ మాట్లాడారు. ఏళ్ల తరబడి ప్రైవేటు ఏజెన్సీల కబంధహస్తాల్లో శ్రమ దోపిడీకి గురైన ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఊరటనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ ను ఏర్పాటు చేసి కొంతమేరకు రక్షణ కల్పించిందని అందుగ్గాను ఏపీ జేఏసీ అమరావతి పక్షాన గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి కృఎతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మిగిలిన సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించే దిశగా చొరవ చూపాలని కోరారు. చాలీచాలని జీతాలు అయినప్పటికీ ప్రభుత్వ శాఖల్లో చిత్తశుద్ధి, పట్టుదల, ఓర్పుతో లక్ష్యసాధనలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు భాగస్వాముల వుతున్నారని తెలిపారు. 20 సంత్సరాలుగా అనేక శాఖలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ, ఐక్యంగా లేరని, కే .సుమన్ , అల్లం సురేష్ నాయకత్వం లో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం పక్షాన అన్ని 26 జిల్లాల్లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఒక తాటిపైకి తీసుకొని వచ్చి, జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి, ఏపీ జేఏసీ అమరావతికి అనుబంధంగా పనిచేస్తూ సంస్థాగతంగా బలమైన శక్తిగా తయారై సమస్యల పరిష్కారానికి ముందుకు నడిచే క్రమంలో ప్రథమ మహాసభ వేదికగా రాష్ట్ర స్థాయి నూతన కమిటీని ఎన్నుకోబోతున్నట్లు తెలిపారు. ఈ మహాసభ వేదికనుండే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావలసిన న్యాయమైన సమస్యలు అనగా వేతనాలు పెంచాలని, సీనియార్టీ ప్రాతిపదికన వార్షిక ఇంక్రిమెంట్ ఇవ్వాలని, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపచేయాలని ఇంకా పలు సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. డిసెంబర్ 10వ తేదీన విజయవాడలోని జింఖానా గ్రౌండ్స్ లో జరిగే ఈ మహాసభకు ప్రభుత్వ పెద్దలను ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 26 జిల్లాల ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ, రాష్ట్ర స్థాయి శాఖాధిపతులు కార్యాలయాల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, రాష్ట్ర సచివాలయంలో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరూ ఐక్యంగా ముందుకు సాగి రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహాసభను విజయవంతం చేసి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అసోసియేషన్ ఐక్యతను చాటాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అల్లం సురేష్ బాబు, ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పలిశెట్టి దామోదర్ రావు, రాష్ట్ర కోశాధికారి మురళీ కృఎష్ణమ నాయుడు, ఏపీ జేఏసీ అమరావతి ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ దొప్పలవూడి ఈశ్వర్ ,రెవెన్యూ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి బత్తిన రామకృఎష్ణ, సిటీ జేఏసీ చైర్మన్ బి.దుర్గ ప్రసాద్, కే.సురేంద్ర, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఎ.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



అమెరికాలో చంద్రబాబుకు మద్దతుగా

# ప్రవాసాంధ్రులు ఆత్మీయ సమావేశం

- ముఖ్య అతిథిగా హాజరైన మన్నవ మోహన్ కృష్ణ
- 500 మందికి పైగా ప్రవాసాంధ్రులు హాజరు

గుంటూరు జిల్లా సూర్య బ్యూరో: మేము సైతం బాబు కోసంఅంటూ అమెరికాలోని న్యూ జెర్సీలోని ఎడిసన్ నగరంలో మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు మన్నవ మోహనకృఎష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృఎష్ణ మాట్లాడుతూ మచ్చలేని నేత చంద్రబాబు నాయుడుకు అవినీతి రంగు పోయడానికి జగన్ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.నీతి నిజాయితీలకు నిలువుటమైన చంద్రబాబు నాయుడుకు ఆపద కాలంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు ప్రజలతో పాటు ప్రవాసాంద్రులు కూడా వెన్నుదన్నుగా నిలిచారన్నారు. రానున్న ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ మనుగడకే పరీక్ష అని ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టడానికి, తెలుగుదేశం పార్టీ జనసేన కూటమిని గెలిపించడానికి ప్రతి ప్రవాసాంద్రుడు వెన్నుదన్నుగా నిలవాలని మన్నవ మోహనకృఎష్ణ అన్నారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులు మేము సైతం బాబు కోసం అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ బాబుకు వెన్నుదన్నుగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృఎతజ్ఞతలు తెలువుతూ తీర్మానం ఆమోదించారు. 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమికి అమెరికాలోని తెలుగు ప్రజలతో పాటు విదేశాలలోని ప్రతి ఆంధ్రుడు సంఘీభావంగా నిలవాలని కోరుతూ ఆత్మీయ సమావేశం తీర్మానించింది. విపరీతమైన చలిలోనూ 500 మందికి పైగా ప్రవాసాంధ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు దేశం పార్టీ అభిమానులు మరియు జనసేన పార్టీ అభిమానులు ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొన్నారు. శ్రీహరి మందడి, రమేష్ నూతలపాటి, మోహన్ కుమార్, వంశీ వెనిగళ్ల, వెంకట్ సూద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యటానికి వారు విశేష కృషి చేశారు.

# కామ్రేడ్ బాసుదేవ్ ఆచార్యకు నివాళులు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : సిపిఐ(యం) సీనియర్ నాయకులు, కేంద్రకమిటీ పూర్వ నాయకులు కా.బాసుదేవ్ ఆచార్యకు నివాళి కార్యక్రమం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ (యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ సిపిఐ(యం) పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, ట్రేడ్ యూనియన్ నాయకులుగా దేశానికి విశేష సేవలందించారని, రైల్వే కార్మికులను ఆర్గనైజ్ చేయడంలో విశేషకృఎషి చేశారని తెలిపారు. రైల్వే ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణను వ్యతిరేకించారు. కోల్ వర్కర్స్ను ఆర్గనైజ్ చేశారు. బెంగాల్లో ఉగ్రవాదులను ఎదుర్కోవడంలో ధైర్యంగా పోరాడారని పేర్కొన్నారు. పార్టీ మీద భౌతికంగా, సిద్ధాంతపరంగా జరుగుతున్న దాడులను తిప్పికొట్టడంలో ముందువరుసలో ఉన్నారని చెప్పారు. పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కా. వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 9 సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఉన్నా సాధారణ కార్యకర్తగా, నిరాడంబరంగా జీవించారని తెలిపారు. లక్ష్యసాధన కోసం చివరికంటా నిలబడ్డారని తెలిపారు.

పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు కా. వి.ఉమామహేశ్వరరావు మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు జె.జయరాం అధ్యక్షతన జరిగిన ఈ నివాళి కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటి సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి పాల్గొన్నారు. సంతాప సూచికంగా మౌనం పాటించారు.

# బిజెపికి గోపి రాజీనామా

- నక్సలైట్ చేతిలోకి నర్సాపూర్ బిజెపి
- ఆవేదనతోనే రాజీనామా చేస్తున్నా సింగయ్య గారి గోపి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ సింగయ్య గారి గోపి భారతీయ జనతా పార్టీ కి రాజీనామా చేశారు రాజీనామా పత్రాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి గంగావురం కిషన్ రెడ్డికి పంపించారు. తాను చిన్నప్పటినుండి సామాజిక స్పృఎహ గల విద్యార్థిగా దేశం కోసం ధర్మం కోసం నీతి నిజాయితీ కోసం నిరంతరం పనిచేసే తాను బిజెపి సిద్ధాంతాల కట్టుబడి పనిచేసినప్పటికీ తనను బిజెపి గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర పార్టీ నుండి వచ్చిన నక్సలైట్ నాయకుడైన ఎర్రోళ్ల మురళి యాదవ్ కు నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి శాసనసభ టికెట్ టికెట్ ఇచ్చారని రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. ప్రజాసేవ చేయాలన్న బలమైన సంకల్పంతో మంచి సిద్ధాంతాలు కలిగిన తాను భారతీయ జనతా పార్టీలో చేరి పార్టీ బలోపేతానికి కృఎషి చేశానని తెలిపారు. విలాసవంతమైన తన జీవితాన్ని తృఎణప్రాయంగా వదులుకొని ఎంతో నమ్మకంతో భారతీయ జనతా పార్టీలో పని చేపించినప్పటికీ నేటి వరకు పార్టీ కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహించానని వినతిపత్రం రాజీనామా పత్రంలో పేర్కొన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం తీసి విలువలను సిద్ధాంతాలను చూసి బిజెపిలో చేరిన నేను విలువలు సిద్ధాంతాలు పార్టీలో కనుచూపుమేరలో కనిపించడం లేదని రాజీనామా పత్రంలో పేర్కొన్నారు.

గద్వాల్ టిఆర్ఎస్ అభ్యర్థిపై

# ఈసీకి బిజెపి ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గద్వాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పై బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి లీగల్ సెల్ నాయకులు ఆంటోనీ రెడ్డి, జి రామారావు తదితరులు నేడు రాష్ట్ర ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. రాష్ట్ర ఎన్నికల అధికారి తగు చర్యలు తీసుకున్నట్లయితే ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి, సుప్రీంకోర్టు సైతం బిజెపి వెళుతుంది. నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పైన అధికార పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారు. పోలీసు యంత్రాంగం పూర్తిగా అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం త్వరలో రాష్ట్రంలో కనుమరుగుకానున్నది. వచ్చేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే. అధికార యంత్రాంగం నిబంధనలకనుగుణంగా వ్యవహరించాలని కోరుతున్నది. బిజెపి ఎన్నికల ప్రచారాల్లో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 18న గద్వాల నియోజకవర్గంలో 10 గంటలకు, నల్లగొండ పట్టణంలో 12 గంటలకు, వరంగల్ తూర్పు నియోజకవర్గం కోటలో రెండు గంటలకు వివిధ ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్న అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం లో రోడ్ షో కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.




# కాంగ్రెస్‌తో సర్వనాశనం

## ఆ పార్టీ అధికారంలోకి వస్తే అంతా ఆగమాగం : సీఎం కేసీఆర్

● ఐదు దశాబ్దాల పాలనలో ఒరగబెట్టిందేమిటి! ● వాళ్ళు వస్తే పథకాలన్నీ బందు ● ఓటు వేసే ముందు ఆలోచించండి ● కాంగ్రెస్, బిజెపి నేతలు ఎన్నికలప్పుడే వస్తరు ● ఇతర పార్టీల చరిత్ర చూడండి ● వాళ్లకు చరమగీతం పాడండి ● బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం ● పదేళ్ల కింద వలసలు మస్తు ● ఇప్పుడు సాగునీటితో నందనవనం ● రైతుబంధు, 24 గంటల విద్యుత్, ధరణిపై కాంగ్రెస్ కుట్రపూరిత ఆలోచన ● ప్రజాస్వామ్య పరిణతిని చాటండి ● ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్





తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీతో ఒరిగేది ఏమీ లేదని, ఆ పార్టీ అధికారం కోసం అలవి కాని వాగ్దానాలతో వెంపర్లాడుతున్నదని బిఆర్ఎస్అధినేత, ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ధ్వజమెత్తారు.ఆ పార్టీ ఇచ్చే హామీలన్నీ బూటకమని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, మీరు వినియోగించుకునే ఓటు హక్కు తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించినదని హెచ్చరించారు.పాలకుర్తి, నాగార్జున సాగర్, ఇబ్రాహీం పట్నం నియోజక వర్గాలలో మంగళవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన ఆయన ఆ పార్టీ పాలనలో ప్రజల బ్రతుకులు మారలేదన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా వచ్చిన బీఆర్ఎస్ పార్టీని మరోమారు గెలిపించాలని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలని సీఎం కేసీఆర్ సూచించారు. పార్టీల చరిత్ర, నడవడిక చూసి ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన కేసీఆర్ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా దేశంలో రావాల్సిన ప్రజాస్వామ్య పరిణితి ఇంకా రాలేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసమని పేర్కొన్న ఆయన ఇంటి పార్టీని గెలిపించాలన్నారు. ఎన్నికలంటే ఎందరో వస్తుంటారని, ఏవేవో చెబుతుంటారు అని , ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని, నిజానిజాలు గమనించి ఓటు వేయాలని కోరుతున్నానని సీఎం కేసీఆర్ ప్రజలకు సూచించారు .పదేళ్ల ముందు పాలకుర్తి ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని, గతంలో పాలకుర్తి నుంచి వేల సంఖ్యలో ప్రజలు వలస పోయే వారిని, ఇప్పుడు ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తున్నారని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో రైతుల అవసరాలను తీర్చేందుకు లక్ష 30 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని కేసీఆర్ గుర్తు చేశారు. దేశాన్ని 50 ఏళ్లపాటు పాలించిన కాంగ్రెస్ తో మన బతుకులు మారాయా అని ప్రశ్నించిన కెసిఆర్, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణా సర్వ నాశనం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ నాయకుల గోల్మాల్ మాటలు విని ఆగం కావద్దని ఓటర్లకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతుబంధు, 24 గంటల విద్యుత్, ధరణి ఉండవని పేర్కొన్నారు. కనుక ఓటర్లు ఆచి తూచి నిర్ణయం తీసుకోవాలని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

జానారెడ్డిపై కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు : 24 గంటల కరెంట్ ఇస్తే బీఆర్ఎస్లో చేరతానని జానారెడ్డి గతంలో అన్నారని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 24 గంటల కరెంట్ ఇచ్చినా జానారెడ్డి మాత్రం మాటల నిలబెట్టుకోలేదని సీఎం చురకలంటించారు.ఉచిత విద్యుత్పై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు .24 గంటల కరెంట్ వద్దని, 3 గంటలు చాలని, పీసీసీ అధ్యక్షుడు చెబుతున్నారంటూ చురకలంటించారు. నాయకుల మాటలు విని గోల్మాల్ కావొద్దన్నారు.గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచుకున్నామని, అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన బంధు ఇస్తామని సీఎం తెలిపారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా దళితులను ఆదుకుందా అని కేసీఆర్ ప్రశ్నించారు. నియోజకవర్గం బాగుపడాలని ప్రతి ఒక్కరూ కోరుకోవాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. మంది మాటలు విని ఆగమైతే ఐదేళ్ల పాటు కష్టాలు తప్పవని హెచ్చరించారు.రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని ,ఏం చేద్దామని సీఎం ప్రశ్నించారు. కాంగ్రెస్ వస్తే ధరణి పోర్టల్ తీసేస్తామని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెబుతున్నారని కేసీఆర్ చురకలంటించారు. కాంగ్రెస్ పాలనలో తాగు, సాగునీరు, కరెంట్ సంగతి మీకు తెలుసునని సీఎం గుర్తుచేశారు. అభివృాఎద్ధిలో ముందుకే వెళ్లాలని, వెనక్కి పోవద్దని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం మరోసారి నిలబెట్టాలని ఆయన కోరారు. జానారెడ్డి సీఎం అవుతానని కలలు కంటున్నారని.. ఆయనకు మీరు ఓటుతోనే బుద్ధి చెప్పారని కేసీఆర్ పేర్కొన్నారు. నాగార్జున సాగర్లో భగత్ 70 వేల మెజారిటీతో గెలుస్తారని సీఎం ధీమా వ్యక్తం చేశారు. కంటి వెలుగు వంటి పథకాన్ని దేశంలో ఎవరైనా తెచ్చారా అని కేసీఆర్ ప్రశ్నించారు.

---

# 6 గ్యారెంటీలు కాదు-ఆరు నెలలకొక సీఎం

● తెలంగాణలో కాంగ్రెస్‌కు లీడర్లు లేరా ● బయట రాష్ట్రాల నుంచి దిగుమతి ఎందుకు ● టీవీల్లో బలిసి కొట్టుకుంటుండ్రు ● డబ్బులతో మిడిసి పడుతుండ్రు ● కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగిన మంత్రి కేటీఆర్ ● చిట్యాలలో రోడ్డు షో ● చిరుమర్తి లింగయ్యను గెలిపించాలంటూ విన్నపం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : కాంగ్రెస్ గెలిస్తే సీఎం ఎవరో తెలియదని రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. ఆ పార్టీతో తెలంగాణ రాష్ట్రమంతా అస్తవ్యస్తమేనని పేర్కొన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కు మద్దతుగా మంగళవారం రోడ్ షోలో పాల్గొన్న కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నాయకులు టీవీల్లో బలిసి కొట్టుకుంటున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ డబ్బులతో మిడిసిపడుతున్నారని మండిపడ్డారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గోస పడ్డామని, మళ్లీ కాంగ్రెస్ కు అధికారం ఇస్తే రాష్ట్రం నాశనం అవుతుందని అన్నారు. మూడోసారి కెసిఆర్ గెలిస్తే పేద ప్రజలకు మంచి జరుగుతుందని కేటీఆర్ వెల్లడించారు. తెల్ల కార్డు ఉంటే కేసీఆర్ భీమా ఇస్తామని ప్రకటించారు. రైతు కూలీలకు భీమా లేకున్నా కేసీఆర్ భీమా వస్తుందన్నారు . అన్నపూర్ణ స్కీం కింద పేదలకు సన్న బియ్యం ఇస్తామని వెల్లడించారు. ఆడపిల్లకు నెలకు 3000 రూపాయలు ఇస్తామని, డిసెంబర్ 3 తర్వాత రైతుబంధు 16 వేల రూపాయలు వస్తుందని, ఒక నకిరేకల్ లోనే రైతుబంధు కి వెయ్యి కోట్ల రూపాయలు ఇచ్చామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీలో ఉన్న చిరుమర్తి లింగయ్య ను గెలిపించాలని, ఆయన గెలిస్తే పాలిటెక్నిక్ కాలేజీ వస్తుందని తెలిపారు చిట్యాల లో ఫ్లైఓవర్, బ్రాహ్మణ వెల్లంల పూర్తి కావాలంటే బి .ఆర్. ఎస్ కు ఓటు వేయాలన్నారు. ఉదయ సముద్రం, పిల్లాయపల్లి అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని వెల్లడించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిన ఆయన కాంగ్రెస్ కు ఓటేస్తే ముఖ్యమంత్రి ఎవరో తెలియదని ఎద్దేవా చేశారు. 6 గ్యారెంటీలు అంటే ఆరు నెలలకు ఒక సీఎం గ్యారెంటీ అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సీల్డ్ కవర్ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్రానికి అవసరం లేదని పేర్కొన్న ఆయన ప్రచారం కోసం ఢిల్లీ, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల నుంచి లీడర్లు దిగుతున్నారు , తెలంగాణలో లీడర్లు లేరా అంటూ ప్రశ్నించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ డబ్బులు పంచితే వాటిని తీసుకొని బీఆర్ఎస్ కు ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు గంటలు కరెంట్ చాలు అని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, ఇక అటువంటి కాంగ్రెస్ కావాలా కరెంట్ కావాలా ఆలోచించాలని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

---

# బిసి ముఖ్యమంత్రి ఓకే

## బిసి బిల్లు సాధించడమే మా అంతిమ లక్ష్యం

● ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో స్తోమత ఉన్న బీసీ నాయకులకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వలేదు ● బీఆర్ఎస్ కేవలం 23 సీట్లు ఇచ్చి బీసీలను మోసం చేసింది ● రాజ్యాధికారంతోనే బీసీలకు న్యాయం ● రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి బీసీలకు ఇస్తామని ప్రకటించారు. అందుకు బిజెపి పార్టీని అభినందిస్తున్నాం. రాష్ట్రంలోని బీసీ వాదం బలంగా ఉందని బిజెపి పార్టీ గుర్తించింది. బీసీ సీఎం ప్రకటించడం బీసీలకు గర్వకారణం, కానీ మిగతా పార్టీలు కాంగ్రెస్ బి.ఆర్.ఎస్ పార్టీలు బీసీలను గుర్తించకపోవడం శోచనీయం.అన్నీ పార్టీలు అంగబలం అర్ధ బలం ఉన్న సమర్థులైన బిసి నాయకులు చాలా నియోజకవర్గాలలో ఉన్నప్పటికీ వారికి టికెట్లు కేటాయించకుండా అన్యాయం చేశారు. బి.ఆర్.ఎస్ కేవలం 23 సీట్లు కేటాయించి అన్యాయం చేసిందని, బీసీలు గగ్గోలు పెడుతుంటే ఇంకోకా అడుగు వెనక్కు వేసి వేసి కాంగ్రెస్ 20 సీట్లు కేటాయించి అన్యాయం చేయడం లో పోటీ పడింది. కాంగ్రెస్ పార్టీ – ప్రతి పార్లమెంటు, నియోజకవర్గంలో రెండు సీట్లు కేటాయిస్తామని బీసీలను ఊరించి – ఊరించి ఆశాభంగం కలిగించారు. ఈ పార్టీలన్నీ అగ్రకులాల పార్టీలుగా ముద్ర వేసుకున్నాయని విమర్శించారు. బీసీలు ఈ పార్టీలకు తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు.

బీసీలకు ముఖ్యమంత్రి పదవే కాదు – బీసీ బిల్లు ముఖ్యమైంది. బిజెపి పార్టీ బీసీలకు ముఖ్యమంత్రి పదవి ప్రకటించడంలోనే సరిపెట్టరాదు. అది బీసీ ఉద్యమంలో ఒక భాగం. అంతకంటే ముఖ్యమైంది బీసీ బిల్లు పార్లమెంటులో పెట్టడం – బీసీ బిల్లు పార్లమెంటులో పెడితే బీసీలకు చట్టసభలలో 50% అసెంబ్లీ పార్లమెంటు స్థానాలు బీసీలకు రిజర్వు అవుతాయి. బి.సి బిల్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో గత 35 సంవత్సరాలుగా కొన్ని వేల ఉద్యమాలు–బహిరంగ సభలు జరిపాము. ప్రధాన మంత్రులను, కేంద్ర మంత్రులను, ప్రతిపక్షాలలో కలిసి చర్చలు జరిపాం. కానీ ఇంతవరకు గతంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం – ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కానీ తగురీతిలో స్పందించడం లేదు. బిజెపి పార్టీ కేంద్రంలో బీసీని ప్రధానమంత్రిని చేసింది. రాష్ట్రంలో ముఖ్య మంత్రిని ప్రకటించింది. అందుకు ఆ పార్టీ పట్ల అపార గౌరవం ఉంది. అంతవరకు బీసీల పట్ల అనుకూల వైఖరియున్న బిజెపి పార్టీని బీసీలు పెట్టాలని బీసీలు కోరడం తప్పలేదు. దీనిని బిసి వ్యతిరేక వైఖరిగా చిత్రీకరించడం బిజెపికి తగదు. మా పోరాటం కొత్తది కాదు. ఇది 30 సంవత్సరాల పోరాటం. బి.సి బిల్లు పెట్టె వరకు పోరాటం ఆగదు. బి.సి బిల్లు పెడితే 50 శాతం రిజర్వేషన్లు వస్తాయి. రాజకీయ పార్టీల దయ – దాక్షిణ్యాల మీద ఆధారపడడం యుండదు. అప్పుడు రాజ్యాంగబద్ధంగా ఎస్సీ/ఎస్టీల మాదిరిగా జనాభా ప్రకారం టికెట్లు వస్తాయి. బీసీలకు ఎక్కువ సీట్లు బిజెపి పార్టీ కేటాయించింది. సీట్లు ప్రకటన శాశ్వత పరిష్కారం కాదు. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి, బీసీలకు జనాభా ప్రకారం చట్టసభలలో 50% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లు పెట్టిన మాదిరిగా బీసీ బిల్లు పెట్టాలి, ఎక్కువ సీట్లు కాదు – సమస్యకు శాశ్వత పరిష్కారం బీసీ బిల్లు పెట్టడమే. బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. బీసీ బిల్లు పెట్టడానికి అవరోధాలు ఏముందని అని ప్రశ్నించారు. బిజెపి పార్టీ బి.సి.ల పట్ల సానుకూల వైఖరితో బీసీ బిల్లు పార్లమెంటులో పెట్టాలి, బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, ఏటా రెండు లక్షల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. మహిళా బిల్లు పెట్టినట్లు బి.సి బిల్లు పెట్టాలని కోరారు. బి.సి బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీలకే మద్దతు ఇస్తామని తెలిపారు. ఇది గత 30 సంవత్సరాలుగా బీసీ సంఘాల నుంచి – ఆయా పార్టీల బీసీ నేతల నుంచి వస్తున్న డిమాండ్. బి.సి లకు ఎన్నికలలో 50 శాతం టికెట్లు కేటాయించాలని పోరాటం చేసిన కానీ చివరకు అన్ని పార్టీలు బీసీలకు 20 శాతం టికెట్లు కూడా ఇవ్వడం లేదు. కారణం ప్రతి రాజకీయ పార్టీ గెలుపు కోసం అంగం బలం అర్థ బలం కోణం నుంచి చూసి ఏదో ఒక సాకుతో బి.సి.లకు మొండి చెయ్యి చూపుతున్నారు. దీనికి శాశ్వత పరిష్కారము ఏమిటి? ఇంకొక వైపు పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని గత 30 సంవత్సరాలుగా ఆర్. కృాఎష్ణయ్య నాయకత్వంలో బీసీ సంఘాలు హైదరాబాద్ లో పార్లమెంట్ వద్ద 900 వందల సార్లు ధర్నాలు ప్రదర్శనలు చేస్తున్నాము. వందల సంఖ్యలో లక్షలాది మంది బహిరంగ సభలు పెట్టాం. బీసీలకు రాజ్యాధికారం కోసం జరుగుతున్న సంకుల సమరంలో దీనికి శాశ్వత పరిష్కారం ఏమిటి? మనకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు రాలేదు. ప్రతిసారి డిల్లీ వెళ్ళి ప్రతిపక్ష పార్టీలను, కేంద్ర మంత్రులను, ప్రధానిమంత్రిని కలసి చర్చలు జరపడం జరుగుతుంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం జరగడం లేదు. ఇప్పుడు పార్లమెంట్ లో మహిళా బిల్లు పాసైంది ఇప్పుడు మహిళా బిల్లులో బి.సి మహిళలకు సబ్ కోటా పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ బిల్లుకు భారత రాష్ట్ర సమితి పార్టీతో సహ చాలా పార్టు పూర్తి మద్దతు ప్రకటించింది. ఒక పెద్ద రాజకీయ పార్టీ మద్దతు ప్రకటించడం మొదటి విజయం ఇంకా అన్నీ పార్టీలు కూడా పోటీ పది మద్దతు ప్రకటించే అవకాశంయుంది. పార్లమెంట్ లో అన్నీ పార్టీలు డిమాండ్ చేశారు. దీనిపై అన్నీ పార్టీలు డిమాండ్ చేయడం మంచి పరిణామం కలిసి వస్తున్నాయి. 30 సంవత్సరాలుగా పోరాడుతున్న బి.సి బిల్లుకు గుర్తింపు వచ్చింది. బి.సి మహిళలకు సబ్ కోటా కావాలంటే ముందు పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టాలి. అన్నీ పార్టీల మద్దతు లభించే సమయం ఆసన్న మైంది.. అందుకే బి.సి సంఘాలు – బి.సిలంధరు పార్టీలకు అతీతంగా బి.సి బిల్లుకై పోరాటం చేద్దాం. బీసీలకు జనాభా ప్రకారం చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలి. అప్పుడే ప్రతి రాష్ట్రంలో బీసీలకు 50 శాతం అసెంబ్లీ స్థానాలు రిజర్వు అవుతాయి. అన్నీ రాజకీయ పార్టీలు తప్పని పరిస్థితిలో కేటాయించిన నియోజకవర్గాలు బీసీలకే ఇవ్వవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

---

# బీఆర్ఎస్ కెసిఆర్ ఫ్యామిలీ వికాస్



## కాంగ్రెస్ రాహుల్ ఫ్యామిలీ వికాస్

● హామీలు అమలు చేయని పార్టీలు ● ప్రజలను మోసం చేసే పార్టీలు ● తెలంగాణ వస్తే కాపలా కుక్కలా ఉంటానని చెప్పి ● అధికారంలోకి వచ్చాక గుంటనక్కలా వ్యవహరిస్తున్నారు ● ఎంఐఎం గతంలో కాంగ్రెస్‌తో దోస్తు ● ప్రస్తుతం టిఆర్ఎస్‌తో దోస్త్ ● రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీజేపీ అంటే సబ్ కా వికాస్.. బీఆర్ఎస్ అంటే కెసిఆర్ ఫ్యామిలీ వికాస్.. కాంగ్రెస్ అంటే రాహుల్ ఫ్యామిలీ వికాస్ అంటూ బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ నిర్వచనమిచ్చారు. ఆ రెండు పార్టీలలో పని చేస్తున్న వారు ఆ కుటుంబాలకు బానిసలుగా వ్యవహరిస్తున్నారు.. ఇప్పటి వరకు హామీలు అమలు చేయకుండా ఇప్పుడు ఎలక్షన్ కమిషన్ దగ్గరకు వెళ్ళి అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతుందని ధ్వజమెత్తారు. ఒక్క రేషన్ కార్డ్ ఇవ్వలేదు. ఇప్పుడు ఇస్తామని మాటలు చెబుతుంది. డిక్లరేషన్లు, గ్యారంటీలు అంటూ కాంగ్రెస్ ప్రజలని మరోసారి మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల డీఎన్ఏ ఒక్కటే.. మైనారిటీ ఓట్ల కోసం ఆ రెండు పార్టీలు పోటీ పడుతున్నాయి.. హిందువులను అవమానిస్తున్నాయి. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించలేదు.. ఇప్పటి వరకు కేసీఆర్ ఇక్కడ పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరలు తగ్గించ లేదు అంటూ లక్ష్మణ్ మండిపడ్డారు. ఇప్పుడు ఎన్నికల కోసం హామీలు ఇస్తున్నారని డాక్టర్ కె. లక్ష్మణ్ అన్నారు. సామాజిక న్యాయం లో భాగంగా నే బీసీ నీ సీఎం చేస్తామని బీజేపీ చెబుతుంది. బీసీ సీఎం అంటే బీసీల కోసం కాదు సమాజంలోని అన్ని వర్గాల కోసం. కేసీఆర్ లేస్తే మనిషినీ కాదు అని అంటాడు కాని లేవడు. కాపలా కుక్కల ఉంటానని అన్న కేసీఆర్ గుంట నక్కలా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి, అసదుద్దీన్ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు.. నువ్వు కొట్టినట్టు చేయ్యు.. ఏడ్చినట్టు చెయ్యి అన్నట్లు వారి వ్యవహారం ఉందని ఎద్దేవా చేశారు. ఎంఐఎం, కాంగ్రెస్ ఒకటే.. గతంలో కాంగ్రెస్‌తో ఆ పార్టీ ఉంది బీజేపీ మానిఫెస్టో ఓట్ల కోసం కాదని, అమలుకు నోచుకోని హామీలు ఇవ్వమని ఆయన స్పష్టం చేశారు. ఓవైసీ , రేవంత్ రెడ్డిలు ఎవరి కోసం పని చేస్తున్నారో అందరికీ తెలుసు.. కాంగ్రెస్ కి ఓటేస్తే ఆ పార్టీ ఎమ్మెల్యేలు రీటైల్ గా, హోల్ సేల్ గా అమ్ముడు పోతారు.. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వయంగా చెప్పారని లక్ష్మణ్ గుర్తుచేశారు.

---

# 1900 నామినేషన్లు తిరస్కరణ

● 114 మంది గజ్వేల్‌లో పోటీ ● 15 మంది కొడంగల్‌లో పోటీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగిసింది. నామినేషన్ల పరిశీలన తర్వాత 2,898 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. మొత్తం 4,798 నామినేషన్లు దాఖలు కాగా, పరిశీలన అనంతరం ఏకంగా 1900 నామినేషన్లు రిజెక్ట్ అయ్యాయి. నామినేషన్ల పరిశీలన అనంతరం అత్యధికంగా సీఎం కేసీఆర్ ఇలాకా గజ్వేల్ బరిలో 114 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అత్యల్పంగా నారాయణపేటలో ఏడుగురు ఎన్నికల రేసుకు సిద్ధమయ్యారు. మేడ్చల్ 67, కామారెడ్డి 58, ఎల్బీనగర్ 57, మునుగోడు 50, కొడంగల్ సెగ్మెంట్ నుండి 15 మంది క్యాండిడేట్లు ఎన్నికల బరిలో ఉన్నారు. నామినేషన్ల తిరస్కరణకుగురైనవాటిలో ఎక్కువగా నిబంధనలు పాటించనివి, డమ్మి అభ్యర్తులనే ఉన్నాయి. అయితే ఇప్పుడు నామినేషన్లు ఆమోదిచిన వారందరూ పోటీలో ఉండరు. నామినేషన్ల ఉపసంహరణకు కూడా గడువు ఉంది. నామినేషన్ల ఉపసంహరణకు బుధవారం వరకు గడువు ఉండటంతో ఎన్నికల బరిలో మొత్తం ఎందరూ ఉంటారో తెలియాలంటే రేపటి వరకు ఆగాల్సిందే. నామినేషన్ల విత్ డ్రాకు రేపు ఒక్క రోజే గడువు ఉండటంతో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు రెబల్స్ను బుజ్జగిస్తున్నాయి. నామినేషన్ విత్ డ్రా చేసుకుని పార్టీ ప్రకటించిన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని సంప్రదింపులు చేస్తున్నాయి. చాలా మంది రెబల్స్ పార్టీ నుంచి అభ్యర్థి నుంచి ఏదైనా హామీ పొంది పోటీ నుంచి విరమించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కొంత మంది మాత్రం గట్టిగా పోటీలో నిలబడాలని అనుకుంటున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 2,644 నామినేషన్లు దాఖలయ్యాయి. తాజా గణాంకాల ప్రకారం.. ఈసారి నామినేషన్ల సంఖ్యే ఎక్కువే ఉండొచ్చని స్పష్టమవుతోంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు 94 రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కలిపి 2,644 నామినేషన్లు దాఖలయ్యాయి. తాజా గణాంకాల ప్రకారం.. ఈసారి నామినేషన్ల సంఖ్యే ఎక్కువే ఉండొచ్చని స్పష్టమవుతోంది. రాజకీయ పార్టీలన్నీ ఇప్పటికే పూర్తి స్థాయిలో ప్రచారాలు చేస్తున్నాయి. అగ్రనేతలు పర్యటనలు చేస్తున్నారు. 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకూ ప్రచార గడువు ఉంది. అంటే.. ఇంకా ఖచ్చితంగా రెండు వారాల సమయం ఉంది. ఈ రెండు వారాల్లో తెలంగాణ మొత్తం విస్తృాఎతంగా ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు.

---

# జనంతో కేటీఆర్ మమేకం

● చాయ్ తాగుతూ సామాన్యులతో మాటామంతీ
● నీలోఫర్ కేఫ్‌లో తారక రామారావు సందడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీ గా ఉంటున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే. తారక రామారావు మంగళవారం బంజారాహిల్స్ నీలోఫర్ కేఫ్ లో సందడి చేశారు. నీలోఫర్ కేఫ్ కు వచ్చిన మంత్రి కేటీఆర్ అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు.నీలోఫర్ కేఫ్ లో చాయ్ తాగుతున్న పలు కుటుంబాలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి కేటీఆర్ పైన ముఖ్యంగా హైదరాబాద్ అభివృాఎద్ధి పైన ప్రశంసలు కురిపించారుహైదరాబాదులో ఉన్న శాంతి భద్రతలు ,అభివృాఎద్ధి అద్భుతంగా ఉన్నాయన్నారు. బెంగళూరులో పని చేస్తున్న యువకుని కుటుంబంతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు.బెంగళూరు నుంచి తన కుటుంబంతో గడిపేందుకు వచ్చిన ప్రతిసారి హైదరాబాద్ నగరం వినూత్నంగా కనిపిస్తుందని ,ముఖ్యంగా గత పది సంవత్సరాలలో హైదరాబాద్ అద్భుతంగా మార్పు చెందిందని ఆయన తెలిపారుదశాబ్దాల క్రితం వారణాసి నుంచి వచ్చి హైదరాబాదులో స్థిరపడిన తమకు హైదరాబాద్ గత పది సంవత్సరాల్లో మారిన తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారుహైదరాబాద్ నగరం కులాలు, మతాలు ,ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి జీవించే వాతావరణన్ని కలిగి ఉందన్నారు. ఆ తర్వాత పలువురు మహిళలతో మంత్రి కేటీఆర్ సంభాషించారుతన కొడుకుకి కేటీఆర్ అంటే ప్రత్యేక అభిమానమని ఒక మహిళ తెలిపారుమహిళల తో సంభాషిస్తున్న సందర్భంగా మంత్రి కేటీఆర్ వారి కుటుంబ నేపథ్యం, ప్రభుత్వ పనితీరు పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారుఆ తర్వాత మైనారిటీ కుటుంబంతో ముచ్చటించిన కేటీఆర్, వారి నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు హైదరాబాద్ నగరం అద్భుతంగా ఉన్నదని, ముఖ్యంగా మత ఘర్షణలు లేకుండా అందరికీ అన్ని అవకాశాలు అందిస్తున్న తీరుబట్ల మైనార్టీ కుటుంబం ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేసింది.మంత్రి కేటీఆర్ ఒక సాధారణ వ్యక్తిలాగా చాయ్ తాగుతూ పలువురుతో సంభాషించడం చాలామందిని ఆకట్టుకుంది.కేటీఆర్ తో పలువురు సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపించారు.

## సూర్య బౌలింగ్ చూసి స్పైడర్ క్యామ్‌కు ఏమవుతుందోనని భయపడిన కోచ్ మాంబ్రే



ముంబయి : ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో భాగంగా నెదర్లాండ్స్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో భారత జట్టు ఘన విజయం సాధించి అజేయంగా సెమీస్‌లోకి అడుగు పెట్టింది. ఆ మ్యాచ్‌లో టీమిండియా సారథి రోహిత్‌శర్మ 9 మందితో బౌలింగ్ వేయించి రికార్డు సృష్టించాడు. స్వయంగా అతను కూడా ఒక వికెట్ పడగొట్టాడు. బీసీసీఐ తాజాగా షేర్ చేసిన ఒక వీడియోలో జట్టు బౌలింగ్ ప్రదర్శనపై బౌలింగ్ కోచ్ పరాస్ మాంబ్రేను అడిగిన ప్రశ్నకు సంతోషం వ్యక్తం చేశాడు. పార్ట్ టైమ్ బౌలర్లు ఫీల్డ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచారని పేర్కొన్నాడు. తాము నిజాయతీగా మూడు విభాగాల (బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్) కోసం సన్నద్ధం అవుతున్నట్లు చెప్పాడు. విరాట్ తీసిన వికెట్ అద్భుతమని కొనియాడాడు. విరాట్ కీపర్ వైపు చూడడం, లైన్‌లో మార్పు గురించి అతను సూచించడాన్ని తాను చూశానని తెలిపాడు. విరాట్‌ను ఎలా ఉపయోగించుకోవాలో రోహిత్‌తో తాను ముందుగానే చాట్ చేసినట్లు చెప్పాడు. కొత్త బంతితో అతను స్వింగ్ చేస్తాడని పేర్కొన్నాడు. అయితే, మిడిల్ ఓవర్లలో ఎలా వేస్తాడన్నది తమ ముందు ఉన్న అతిపెద్ద సవాల్ అని చెప్పాడు. సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్ గతంలో ఎక్కువగా బౌలింగ్ చేయలేదని, వారు వర్క్ ఇన్ ప్రోగ్రెస్‌లో ఉన్నారని తెలిపారు. స్కిప్పర్ రోహిత్ సహా జట్టు మేనేజ్‌మెంట్ వారిని ఈ విభాగంలో వినియోగించుకోవాలని అనుకుంటోందని చెప్పాడు. ఒకానొక దశలో సూర్య ఫైటింగ్‌తో తాను స్పైడర్ క్యామ్‌కు ఏమవుతుందోనని భయపడ్డానని వ్యాఖ్యానించాడు. అదృష్టవశాత్తు అతను దానిపైకి వెళ్లలేదని నవ్వుతూ చెప్పుకొచ్చాడు. శుభ్‌మన్ ఎదుగుతున్నాడని తాను అనుకుంటున్నట్లు పేర్కొన్నాడు. వారిద్దరితో కచ్చితంగా పని అవుతుందని చెప్పుకొచ్చాడు. సూర్య బౌలింగ్ కోసం రెండు సంవత్సరాలుగా ఎదురుచూస్తుంటే రోహిత్ దానిని సాకారం చేశాడని, అతని గ్లింప్స్‌ను చూడగలిగానని తెలిపాడు. విరాట్, శుభ్‌మన్ గిల్ నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నారని, ఆ మ్యాచ్‌లో వారు బౌలింగ్ చేయగా చూడడం సంతోషంగా అనిపించిందని మాంబ్రే చెప్పుకొచ్చాడు.

## సెమీ-ఫైనల్‌లో కీలక మార్పుతో

# బరిలోకి రోహిత్ సేన




- రంగంలోకి కివీస్‌ను మడతపెట్టే ప్లేయర్
- కుల్దీప్ స్థానంలో అశ్విన్‌కు అవకాశం ?
- అశ్విన్‌తో బ్యాటింగ్‌లో డెప్త్ పెరుగుదల
- వేరే మార్పులు ఉండకపోవచ్చు






ముంబయి : ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్ కోసం భారత క్రికెట్ జట్టుకు నిజమైన పరీక్ష ప్రారంభమైంది. ఎందుకంటే ఇప్పటి వరకు గ్రూప్ దశలో 9 మ్యాచ్‌లలో తొమ్మిది విజయాలు సాధించింది. 2023 ప్రపంచ కప్ టోర్నమెంట్ తొలి సెమీఫైనల్‌లో భారత్, న్యూజిలాండ్ బుధవారం తలపడనున్నాయి. ఇది భారత్‌కు ప్రతీకార మ్యాచ్ అని కూడా చెప్పవచ్చు. ఎందుకంటే 2019 ప్రపంచ కప్ టోర్నమెంట్ సెమీఫైనల్‌లో కివీస్‌తో భారత్ ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇప్పుడు మరొక సారి సెమీస్‌లో తలపడేందుకు రెండు జట్లు సిద్ధమయ్యాయి. వాంఖడే స్టేడియంలో రోహిత్ సేన ఎలా రాణిస్తుందో చూడాలి. ప్రస్తుత ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ అత్యంత బలమైన జట్టు. గ్రూప్ దశలో మెన్ ఇన్ బ్లూ అజేయంగా నిలిచారు. భారత్ అన్ని మ్యాచ్‌లలోను తేలికగా గెలిచింది. జట్టులో కొన్ని మార్పులు చేశారు. అయితే, ఇప్పుడు సెమీస్ పోరులో మార్పు వస్తుందని భావిస్తున్నారు. రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో మార్పులు చేసే అవకాశం ఉంది. ప్రత్యర్థి జట్టును నిలువ రించేందుకు ప్రయోగాలు చేయవచ్చు అని తెలుస్తోంది. ఎందుకంటే ఈ ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్‌తో న్యూజిలాండ్ ఒకసారి తలపడింది. అందుకే బౌలింగ్ విభాగంలో కొత్త ఆటగాడిని చేర్చవచ్చని తెలుస్తోంది. ప్రపంచ కప్ టోర్నమెంట్ ఆరంభంలో స్పిన్‌తో చావుదెబ్బ కొట్టిన కుల్దీప్ యాదవ్ ఇప్పుడు డమ్మీలా కనిపిస్తున్నాడు. కనుక రవిచంద్రన్ అశ్విన్‌ను ఆ స్థానంలోకి తీసుకురావడానికి భారత్ ప్లాన్ చేయవచ్చు. అలాగే అశ్విన్ ప్లేయింగ్ ఎలెవెన్‌కు వస్తే స్పిన్‌తో బ్యాటింగ్‌లో కూడా రాణించగలడు. జట్టులో ఇతర మార్పులు జరిగే అవకాశం లేదు. టీ20 ఫార్మాట్ తరహాలో కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ జట్టుకు అద్భుత ఆరంభం అందిస్తున్నారు. గిల్ ఇంకా బ్యాట్‌తో సెంచరీ చేయకపోవడం బాధాకరం. కివీస్‌పై ఎవరు భారీ స్కోరు చేస్తారో చూడాలి. ప్రస్తుతం అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో అగ్ర స్థానంలో ఉన్న విరాట్ కోహ్లీపైనే అందరి దృష్టి ఉంది. శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ఇద్దరూ నెదర్లాండ్స్‌పై సెంచరీలు సాధించి అద్భుత ఫామ్‌లో ఉన్నారు. సూర్య కుమార్ యాదవ్‌కు అవకాశం తక్కువ అవకాశాలు వస్తున్నాయి. వీలైనప్పుడల్లా అతను జట్టుకు సహాయం చేస్తున్నాడు. ఫినిషర్ బాధ్యతలను రవీంద్ర జడేజా తెలివిగా నిర్వహిస్తున్నాడు. రవిచంద్రన్ అశ్విన్ వస్తే బ్యాటింగ్ డెప్త్ పెరుగుతుంది. పేసర్లుగా జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్‌సిరాజ్, మహ్మద్‌షమీ స్వింగ్, పేస్‌తో దుమ్ము రేపుతున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లో భారత్ ప్లేయింగ్ ఎలెవెన్ (అంచనా) : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వైస్ కెప్టెన్), సూర్యకుమార్ యాదవ్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ.

## సెమీస్‌కు ముందు కోహ్లీని కలవరపెడుతున్న గణాంకాలు




- ఆ బౌలర్లతో డేంజరే
- నేడు ఇండియా, న్యూజిలాండ్ మ్యాచ్
- సెమీఫైనల్‌లో అమీ తుమీ తేల్చుకోనున్న ఇరు జట్లు
- ఫ్యాన్స్‌ను కలవరపెడుతున్న కోహ్లీ గణాంకాలు

ముంబయి : విరాట్ కోహ్లీ ఫుల్ స్వింగ్‌లో ఆడుతున్నప్పుడు ఫ్యాన్స్‌కు కనుల పండుగే. కోహ్లీ ఆడే కవర్ డ్రైవ్‌లు, కట్ షాట్లు ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తాయి. ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో విరాట్ విశ్వరూపం ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్కు ఎక్కించింది. ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లలో 99 సగటుతో కింగ్ కోహ్లీ 594 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే రెండు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలు నమోదు చేశాడు. అయితే, ఇప్పుడు లీగ్ దశ ముగిసింది. కీలకమైన నాకౌట్ సమరానికి సర్వం సిద్ధమైంది. ఇప్పుడు ఆటగాళ్ల పాత లెక్కలు, హెడ్ టు హెడ్ రికార్డులు తెర మీదకు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే వెలుగులోకి వచ్చిన ఒక విషయం కింగ్ కోహ్లీ ఫ్యాన్స్‌ను కంగారు పెడుతోంది. ఆధునిక క్రికెట్‌లోని అత్యుత్తమ బ్యాటర్లలో విరాట్ కోహ్లీ ఒకడు. కానీ వన్డే ప్రపంచ కప్ సెమీస్ అంటే విరాట్ కాస్త కంగారు పడుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. మరీ ముఖ్యంగా లెఫ్ట్ హ్యాండ్ ఫాస్ట్ బౌలర్ల బౌలింగ్‌లో కింగ్ కోహ్లీ కాస్త తడబడుతున్నాడు. న్యూజిలాండ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్‌లోనూ కోహ్లీ గతంలో ఇబ్బంది పడ్డాడు. ఈ నేపథ్యంలో 2011 నుంచి ఏమి జరిగిందో పరిశీలిస్తే... 2011 ప్రపంచ కప్ టోర్నమెంట్ సెమీస్‌లో టీమిండియా, పాకిస్తాన్ తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీని పాకిస్తాన్ లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ వాహబ్ రియాజ్ అవుట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో 9 పరుగులు మాత్రమే చేసిన కోహ్లీ వాహబ్ రియాజ్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్ అయ్యాడు. మిడిల్ స్టంప్ మీద పడి అఫ్ సైడ్ ఆవలగా వెళుతున్న బంతిని ఫ్లిక్ చేయబోయిన కోహ్లీ పాయింట్లోఉన్న ఉమర్ అక్మల్ చేతికి చిక్కాడు. 2015 ప్రపంచ కప్ టోర్నమెంట్ సెమీస్‌లోనూ అటువంటి సీనే కనిపించింది. ఆ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా, ఇండియా తలపడ్డాయి. ఆ మ్యాచ్‌లో కూడా కోహ్లీ నిరాశ పరిచాడు. కేవలం ఒక్క పరుగు చేసిన కోహ్లీ ఆసీస్ లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ జాన్సన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. మిచెల్ జాన్సన్ వేసిన షార్ట్ డెలివరీని పుల్ షాట్ ఆడే ప్రయత్నంలో టాప్ ఎడ్జ్ తీసుకున్న బాల్ కీపర్ బ్రాడ్ హాడిన్ చేతిలో పడింది. ఇక 2019 ప్రపంచ కప్ టోర్నమెంట్ సెమీస్‌లోనూ విరాట్ ఈ రకంగానే మరొక సారి ఔట్ అయ్యాడు. న్యూజిలాండ్, ఇండియా సెమీఫైనల్‌లో తలపడగా, న్యూజిలాండ్ లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్‌లో విరాట్ కోహ్లీ ఎల్బీడబ్ల్యూ రూపంలో ఔట్ అయ్యాడు. ఆ మ్యాచ్‌లో కూడా కోహ్లీ కేవలం ఒక్క పరుగు చేయగలిగాడు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. విరాట్ కోహ్లీ ఫామ్ మారింది. ప్రస్తుత ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో కింగ్ కోహ్లీ జోరు చూస్తే ఆ లెక్కలన్నీ గాలికి పోవడం ఖాయమని ఫ్యాన్స్ అంటున్నారు. బౌల్ట్ బౌలింగ్‌ను విరాట్ అవలీలగా ఎదుర్కొంటాడని ధీమాగా ఉన్నాడు. లీగ్ దశలో ధర్మశాల వేదికగా కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆడిన ఇన్నింగ్స్‌ను అందుకు ఉదాహరణగా చూపిస్తున్నారు. ఆ మ్యాచ్‌లో కివీస్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న కోహ్లీ 95 పరుగులతో రాణించాడు. టీమిండియా విజయానికి అతను కారణమయ్యాడు. అలాగే ఈ ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో మిచెల్ స్టార్క్, షోరిఫుల్ ఇస్లామ్, మార్కో జన్‌సెన్ వంటి లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్లను విరాట్ ఎదుర్కొన్న తీరును వారు గుర్తు చేస్తున్నారు.

# నా అల్లుడు బంగారం



ముంబయి : వరుసగా గాయాలు, ఫామ్‌లో లేక గత సంవత్సరం తీవ్రంగా ఇబ్బంది పడ్డ టీమిండియా బ్యాటర్ కేఎల్ రాహుల్ స్వదేశంలో జరుగుతున్న వన్డే ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో అదరగొడుతున్నాడు. జట్టు ఆపదలో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ఆడుతూ జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడిన రాహుల్ 347 పరుగులు స్కోరు చేశాడు. వాటిలో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి. ఇక లీగ్ దశలో చివరి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో చెలరేగిపోయాడు రాహుల్. 62 బంతుల్లోనే శతకం చేసి ప్రపంచ కప్ చరిత్రలో భారత్ తరపున వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు.

ఈ నేపథ్యంలో రాహుల్ భార్య అతియా శెట్టి తండ్రి, అతనికి మామ అయిన సునీల్ శెట్టి అతనిపై ప్రశంసలు కురిపించాడు. 'టోర్నీలో కేఎల్ రాహుల్ పర్ఫార్మెన్స్ అదుర్స్' అని సునీల్ శెట్టి కొనిడాయాడు. తనకు తాను రాహుల్‌కు ఫ్యాన్‌ను అని సునీల్ శెట్టి చెప్పుకున్నాడు. రాహుల్‌కు అపార శక్తి, నిబద్ధత, క్రమశిక్షణ, నిలకడ ఉన్నాయని వ్యాఖ్యానించాడు. అంతకుమించి ఇంకా ఏదో చేయాలనే తపన రాహుల్‌లో ఉందని పేర్కొన్నాడు. ఏదైనా సరే ఇచ్చేందుకు మంచి మనసు ఉందని వివరించాడు. ఇచ్చే కళే మీకు జీవించే కళను నేర్పుతుందని తాను ఎల్లప్పుడూ తన పిల్లలకు చెబుతానని సునీల్ శెట్టి వ్యాఖ్యానించాడు. 'రాహుల్ విషయానికి వస్తే. అతను క్రికెటర్ అయినప్పటి నుంచి నేను అతనికి ఫ్యాన్‌ను. ఈరోజు కూడా అంతే. అతను ఒక కొడుకుగా ఉన్నప్పుడైనా నేను అభిమానినే. అతను నా అల్లుడు కాకపోయినా నేను రాహుల్ అభిమానినే' అని సునీల్ శెట్టి వ్యాఖ్యానించాడు. 'నేను ఎప్పుడు నా కూతురు అతియాకు చెబుతుంటా. రాహుల్‌ను భాగస్వామిగా కలిగి ఉండడం అతియా అదృష్టం' అని సునీల్ శెట్టి పేర్కొన్నాడు. కేఎల్ రాహుల్, అతియా శెట్టి కొన్ని సంవత్సరాల ప్రేమ తరువాత ఈ ఏడాది జనవరి 23న పెద్దల అంగీకారంతో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. అతియా శెట్టి తండ్రి సునీల్ శెట్టికి చెందిన ఫామ్ హౌస్‌లో జరిగిన వారి పెళ్లికి కుటుంబ సభ్యులు అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు.

## ప్రపంచ కప్ టోర్నీలో భారత్ విజయాలకు

# కారణం చెప్పిన రాహుల్ ద్రవిడ్



ముంబయి : ప్రస్తుత ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ అప్రతిహత విజయాలతో దూసుకుపోతోంది. లీగ్ మ్యాచ్‌లలో అపజయం అన్నదే లేకుండా సెమీస్‌లోకి జట్టు దూసుకువెళ్లింది. జట్టు వరుస విజయాలకు కోచ్ రాహుల్ ద్రవిడ్ కారణం చెప్పాడు. జట్టు తనకు తానుగా ప్రత్యేకంగా ఒక టాస్క్ పెట్టుకుందని ద్రవిడ్ తెలియజేశాడు. విజయాల వైపు జట్టును నడిపించేందుకు ప్రత్యేకంగా జట్టుకు ఒక మిషన్ ఇచ్చినట్లు ద్రవిడ్ చెప్పాడు. 'ప్రపంచ కప్ కోసం మేము కొన్ని సవాళ్లు సిద్ధం చేసుకున్నాం. తొమ్మిది వేర్వేరు నగరాల్లో జరిగిన మ్యాచ్‌లలో అభిమానుల నుంచి విశేషమైన మద్దతు లభించింది. వీలైనంత బాగా ఆడాలని, మంచి ప్రదర్శన కనబరచాలని అనుకున్నాం. కుర్రాళ్లు కూడా చక్కగా ఆడారు' అని స్టార్ స్పోర్ట్స్‌తో ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. సెమీస్‌కు ముందు ఆరు రోజుల విశ్రాంతి లభించిందని, ఇది తమకు బాగా కలసి వచ్చిందని ద్రవిడ్ చెప్పాడు. జట్టులోని ఐదుగురు బ్యాటర్లు అద్భుతంగా ఆడుతున్నారని, ఇద్దరు ముగ్గురు సెంచరీలతో అదరగొడుతున్నారని ద్రవిడ్ కొనియాడాడు. బంతితో ప్రయోగాలు కూడా లాభించాయని ద్రవిడ్ తెలిపాడు. మరీ ముఖ్యంగా మిడిలార్డర్ అద్భుతంగా రాణిస్తోందని ద్రవిడ్ ప్రశంసించాడు. టాపార్డర్ కూడా పరుగుల వర్షం కురిపిస్తోందని ద్రవిడ్ చెప్పాడు. లీడర్ బోర్డు వంక చూస్తే రోహిత్, కోహ్లీ పరుగుల వాన కనిపిస్తుందని, వారు అద్భుతంగా ఆడుతున్నారని ద్రవిడ్ ప్రశంసించాడు. మిడిలార్డర్‌పై సహజంగానే ఎప్పుడూ కొంత ఒత్తిడి ఉంటుందని ద్రవిడ్ అన్నాడు.

## వరల్డ్ కప్ సెమీఫైనల్స్, ఫైనల్‌కు

# రిజర్వ్ డే ప్రకటించిన ఐసీసీ



ముంబయి : భారత్‌లో అక్టోబర్ 5 నుంచి జరుగుతున్న ఐసీసీ వన్డే ప్రపంచ కప్ సమరం చివరి అంకానికి చేరుకుంది. బుధ, గురువారాల్లో (15, 16 తేదీల్లో) సెమీఫైనల్ మ్యాచ్‌లు, 19న జరిగే ఫైనల్‌తో టోర్నీ సమాప్తం అవుతుంది. కాగా, సెమీస్ మ్యాచ్‌లు, ఫైనల్ మ్యాచ్‌లకు ఐసీసీ రిజర్వ్ డేలు కేటాయించింది. ఒకవేళ వర్షం వల్ల మ్యాచ్ జరగకపోతే రిజర్వ్ డేలో నిర్వహిస్తారు. ప్రతికూల వాతావరణం వల్ల కనీసం 20 ఓవర్ల చొప్పున కూడా జరపలేని పరిస్థితుల్లో మ్యాచ్‌ను రిజర్వ్ డేకి మళ్లిస్తారు. బుధవారం టీమిండియా, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగే తొలి సెమీస్‌కు వర్ష సూచన ఏదీ లేదు. ఈ మ్యాచ్ ముంబయి వాంఖెడే స్టేడియంలో జరగనుండగా, వర్షం పడేందుకు కేవలం 3 శాతం అవకాశాలు ఉన్నాయి. గురువారం కోల్‌కతా ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య రెండవ సెమీఫైనల్ మ్యాచ్ జరగనుండగా, వర్షం పడే అవకాశాలు పగటి పూట 54 శాతం, రాత్రి వేళ 75 శాతం ఉన్నాయి. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌కు వాన ముప్పు ఏమాత్రం లేదని వాతావరణ సంస్థల నివేదికలు సూచిస్తున్నాయి. ఫైనల్ మ్యాచ్ రోజు వర్షం పడే అవకాశాలు కేవలం 0-1 శాతం ఉన్నాయి. ఇక, వర్షం వల్ల రిజర్వ్ డేలో కూడా మ్యాచ్ జరిపేందుకు వీలు కాకపోతే పాయింట్ల పట్టికలో స్థానాల ఆధారంగా తొలి సెమీస్ నుంచి టీమిండియా, రెండవ సెమీస్ నుంచి దక్షిణాఫ్రికా ఫైనల్ చేరతాయి. ఫైనల్ కూడా పూర్తిగా రిజర్వ్ డేతో సహా వర్షార్పణం అయితే లీగ్ దశలో అజేయంగా నిలిచిన టీమిండియానే విజేతగా ప్రకటిస్తారు.

## ప్రేక్షకుల మద్దతు మాకు లభించకపోవచ్చు



ముంబయి : వరల్డ్ కప్ 2023 టోర్నమెంట్‌లో బుధవారం (15న) తొలి సెమీఫైనల్ జరగనున్నది. ఈ పోరులో అమీ తుమీకి టీమిండియా, న్యూజిలాండ్ జట్లు సన్నద్ధం అవుతున్నాయి. సెమీస్ సమరం నేపథ్యంలో కేన్ విలియమ్సన్ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో మ్యాచ్ ఒక పెద్ద సవాలుగా భావిస్తున్నామని అతను తెలిపాడు. టీమిండియా ప్రస్తుతం అందరి కంటే అత్యుత్తమ జట్టు అనలేం కానీ, పెద్ద జట్లలో ఒకటి అని విలియమ్సన్ వ్యాఖ్యానించాడు. 'బుధవారం మ్యాచ్ సందర్భంగా వాంఖెడే స్టేడియం టీమిండియా అభిమానులతో నిండిపోతుందని మాకు తెలుసు. కానీ గతంలోనూ ఇటువంటి ప్రేక్షక సమూహాల సమక్షంలో మ్యాచ్‌లు ఆడిన అనుభవం మాకు ఉంది. ఇటువంటి స్టేడియాల్లో ఆడే అవకాశం రావడం ఒక ప్రత్యేక అనుభూతి కలిగిస్తుంది. ప్రేక్షకుల నుంచి మాకు మద్దతు లభించనప్పటికీ మేము రాణించిన సందర్భాలు ఉన్నాయి. టీమిండియాతో వరల్డ్ కప్ సెమీఫైనల్ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం' అని విలియమ్సన్ తెలిపాడు.

## ధోనీని ఉదహరిస్తూ పాకిస్తాన్ క్రికెట్‌పై

# మొహమ్మద్ ఆమిర్ విమర్శలు

లాహోర్ : ప్రస్తుతం జరుగుతున్న వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు సెమీస్‌కు చేరకుండానే నిష్క్రమించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో పాక్ జట్టుపై ఇంటా, బయటా విమర్శల వాన కురుస్తోంది. కొందరు పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌ను విమర్శిస్తుండగా, మరి కొందరు పాక్ క్రికెట్ సిస్టమ్‌ను తప్పు పట్టుతున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ ఆమిర్ స్పందిస్తూ, సిస్టమ్‌ను తప్పు పట్టవద్దని సూచించాడు. సిస్టమ్ అనేది గెలుపునకు అడ్డుగోడ కాదని ఆమిర్ అన్నాడు. పాకిస్తాన్ క్రికెట్‌ను నడిపించేందుకు ఐదు నుంచి ఆరుగురికి బాధ్యతలు అప్పగించారని, వారిలో కెప్టెన్ కూడా ఒకడని చెప్పాడు. 1992లో ఇమ్రాన్ ఖాన్ నాయకత్వంలో ప్రపంచ కప్ గెలిచామని, అప్పుడు కూడా సేమ్ సిస్టమ్ ఉందని అన్నాడు. 2009లో టీ20 ప్రపంచ కప్ గెలిచామని, 2017లో చాంపియన్స్ ట్రోఫీని గెలిచామని, అప్పుడు కూడా సేమ్ సిస్టమ్ ఉందని చెప్పాడు. నాలుగు సంవత్స రాలుగా పాక్ కెప్టెన్‌గా బాబర్ ఉన్నాడని, అతను తన సొంత టీమ్‌ను నిర్మించుకున్నాడని అన్నాడు. ముందు నుంచి కూడా సిస్టమ్ ఒకేలా ఉందని, కెప్టెన్ మైండ్ సెట్ మాత్రమే మారిందని చెప్పాడు.

# సూర్య సినిమా

## అల్లు అర్జున్ ఓకే చెప్పాక మంగళవారంపై కాన్ఫిడెన్స్ వచ్చింది

మంగళవారం సినిమాతో ప్రముఖ పారిశ్రామికవేత్త నిమ్మగడ్డ ప్రసాద్ కుమార్తె స్వాతి రెడ్డి గునుపాటి నిర్మాతగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు అజయ్ భూపతికి చెందిన 'ఏ' క్రియేటివ్ వర్క్స్ సంస్థతో కలిసి ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై ఎం. సురేష్ వర్మతో కలిసి చిత్రాన్ని నిర్మించారు. పాయల్ రాజ్ పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. ఈ సినిమా నవంబర్ 17న ఐదు భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాతలు స్వాతి, సురేష్ వర్మ మీడియాతో మాట్లాడారు. స్వాతి రెడ్డి గునుపాటి ఇండస్ట్రీలోకి రావడం ఆలస్యం అయ్యిందని అనుకోను. ఇంతకు మించి పర్ఫెక్ట్ టైమింగ్ మాకు కుదిరేది కాదేమో!? నాకు చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి.



ఎందుకంటే... ఇంత మంది ఓ సినిమా ఎలా చేస్తారని నాలో క్యూరియాసిటీ ఉంది. ఓ ఐడియాను ఎంతో మంది నమ్మి కష్టపడతారు. మాటీవీలో చేరినప్పుడు సురేష్ వర్మగారిని ఎన్నో సందేహాలకు సమాధానాలు తెలుసుకున్నా. మాటీవీలో ఉండగా సినిమా ప్రొడ్యూస్ చేయాలని ఉందని ఆయనతో చెప్పాను. ఆయనకూ సినిమా ప్రొడ్యూస్ చేయాలని ఉందని చెప్పారు. ఇండస్ట్రీలో ఆయన నా కంటే సీనియర్. చేస్తే కలిసే చేయాలనుకున్నాం. నేను లేకుండా ఆయన చేయలేదు. ఆయన లేకుండా నేను సినిమా చేయలేదు. మేం అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చింది. సురేష్ వర్మ 'మంగళవారం' కంటే ముందు రెండు మూడు కథలు విన్నామంతే! 'ఆర్ఎక్స్ 100' టైంలో అజయ్ భూపతి 'మంగళవారం' కథ నాకు చెప్పారు. ఎగ్జైట్ చేసిన కథ ఇది. అజయ్ ఏమో తన సొంత సంస్థలో చేయాలని అనుకున్నాడు. ఆ మధ్యలో నేను కూడా కొందరు నిర్మాతలకు అజయ్ దగ్గర మంచి కథ ఉందని చెప్పా. స్వాతి గారికి అజయ్ దగ్గర కథ గురించి చెబితే... 'విందాం! రమ్మనండి' అని అడిగా. నేను అప్పటికి 80 పర్సెంట్ అనుకున్నా. నాలో కాన్ఫిడెన్స్ ఉంది. అయితే అల్లు అర్జున్ వల్ల సినిమా చేయాలనే ధైర్యం వచ్చింది. 'ఎందుకు కలగా వదిలేయాలి. నువ్వు ట్రై చెయ్. చేసినప్పుడు నీతో ఎవవరైనా పార్ట్నర్ ఉంటే బావుంటుంది' అని చెప్పాడు. సురేష్ వర్మకి కూడా సేమ్ డ్రీమ్ ఉండటంతో ఇద్దరం కలిసి ఫిల్మ్ ప్రొడక్షన్ స్టార్ట్ చేశాం.

## చారి 111గా వెన్నెల కిశోర్ ఫస్ట్ లుక్

వెన్నెల కిశోర్ కథానాయకుడిగా నటిస్తున్న సినిమా 'చారి 111'. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మిస్తు న్నారు. టీజీ కీర్తి కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సుమంత్ హీరోగా నటించిన హిట్ సినిమా 'మళ్ళీ మొద లైంది' తర్వాత ఆయన దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. సంయుక్తా విశ్వనాథన్ కథానా యిక. మురళీ శర్మ ప్రధాన పాత్ర పోషిస్తు న్నారు. ఈ రోజు సినిమా ఫస్ట్ లుక్ విడు దల చేశారు. 'చారి 111' కాన్సెప్ట్ టీజర్ సినిమా అనౌన్స్ చేసినప్పుడు విడుదల చేశారు. ఎప్పుడు ప్రశాంతంగా ఉండే సిటీకి ప్రమాదం రావడం ఆ కేసును పరిష్కరించ డానికి కన్ ఫ్యూ జ్డ్ స్పై చారి వస్తారు. ఆ కేసును చారి ఎలా సాల్వ్ చేశా డనేది సిని మాగా తెలుస్తుంది. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తే... 'వెన్నెల' కిశోర్ అల్ట్రా స్టైలిష్ లుక్లో కనిపించారు. హీరోయిన్ సంయుక్తా విశ్వనాథ్ గ్లామర్ అండ్ యాక్షన్ ఓరియెంటెడ్ రోల్ చేస్తు న్నట్లు అర్థం అవు తోంది. ప్రేక్షకు లను కడుపుబ్బా నవ్వించే యాక్షన్ సినిమాగా రూపొందుతున్న 'చారి 111'లో ఓ సీరియస్ కాన్ ఫ్లిక్ట్ కూడా ఉండబోతుంది. 'చారి 111' ఫస్ట్ లుక్ పోస్టర్లో వెన్నెల కిశోర్, సంయుక్తా విశ్వనాథన్ వెనుక చూస్తే ఛార్మినార్ కనబడుతోంది. హైదరాబాద్ సిటీ నేపథ్యం కథ అని తెలుస్తోంది. ఇంకా బాంబు బ్లాస్ట్ స్టైలిష్ కార్ కూడా ఉన్నాయి. అసలు కథ ఏమిటనేది తెలియడానికి మరికొన్ని రోజులు వెయిట్ చేయాలి.



## రాధా మాధవం ఫస్ట్ లుక్ పోస్టర్



విలేజ్ లవ్ డ్రామాలకు సిల్వర్ స్క్రీన్ మీద ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. తాజాగా మరో గ్రామీణ ప్రేమ కథా చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. వినాయక్ దేశాయ్, అపర్ణా దేవీ హీరో హీరోయిన్లుగా గోనల్ వెంకటేష్ నిర్మిస్తున్న అందమైన ప్రేమ కథా చిత్రం రాధా మాధవం. ఈ మూవీకి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహిస్తున్నారు. వసంత్ వెంకట్ బాలా ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలను అందించారు. ప్రస్తుతం షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రయూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ క్రమంలో మూవీ ఫస్ట్ లుక్కు నిర్మాత రాజ్ కందుకూరి చేతుల మీదుగా రిలీజ్ చేయించింది. ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన అనంతరం రాజ్ కందకూరి మాట్లాడుతూ.. ఈ సినిమాకు దాసరి ఇస్సాకు దర్శకత్వం వహించారు. గోనాల్ వెంకటేష్ నిర్మించారు. వినాయక్కు లీడ్గా ఇది రెండో చిత్రం. పోస్టర్ చాలా ఇంటెన్సా ఉంది. కంటెంట్ బాగుంటే చిన్న చిత్రాలను కూడా ప్రేక్షకులు ఎంకరేజ్ చేస్తారు. పోస్టర్ మాత్రం నాకు చాలా నచ్చింది. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని నమ్ముతున్నాను.
హీరో వినాయక్ మాట్లాడుతూ.. మా చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ను రిలీజ్ చేసిన రాజ్ కందుకూరి గారికి థాంక్స్. వారి సపోర్ట్ మాకు ఎప్పుడూ ఉండాలి. ప్రేక్షకులు మమ్మల్ని ఆశీర్వదించాలి. అందరూ మా సినిమాను చూడండి అని అన్నారు. నిర్మాత వెంకటేష్ మాట్లాడుతూ.. రాధా మాధవం పోస్టర్ లాంచ్ చేసిన రాజ్ కందుకూరి గారికి థాంక్స్. మా టీం ఎంతో సహకరించారు అని అన్నారు.

## సైంధవ్ చిల్డ్రన్స్ డే స్పెషల్ పోస్టర్



విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్మార్క్ చిత్రం సైంధవ్ 2024లో విడుదలవుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్టలో ఒకటి. వెరీ ట్యాలెంటెడ్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. ఈ రోజు చిల్డ్రన్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలువుతూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్ ని విడుదల చేశారు. పోస్టర్ లో బేబీ సారాని బైక్ పై స్కూల్ కి తీసుకెళ్తూ చిరునవ్వుతో కనిపించారు వెంకటేష్. ఇది చిల్డ్రన్స్ డే కి పర్ఫెక్ట్ పోస్టర్ గా అందరినీ అలరించింది.
ఇప్పటికే విడుదలైన సైంధవ్ టీజర్ కు నేషనల్ వైడ్గా ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. శైలేష్ కొలను, వెంకటేష్ని మునుపెన్నడూ లేని ఇంటెన్స్ అవతార్లో ప్రెజెంట్ చేశారని ప్రశంసలు అందుకున్నారు. నవంబర్ 21న సినిమా ఫస్ట్ సింగిల్-రాంగ్ యూసేజ్ని లాంచ్ ద్వారా మ్యూజికల్ జర్నీని కిక్ స్టార్ట్ చేయనున్నారు మేకర్స్. సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ ఈ చిత్రం కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్ ని కంపోజ్ చేశారు. నిహారిక ఎంటర్టైన్మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి గ్రాండ్గా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, గ్యారీ బిహెచ్ ఎడిటర్.



## సరిపోదా శనివారం యాక్షన్ ఎపిసోడ్తో ప్రారంభం

నేచురల్ స్టార్ నాని, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ కాంబినేషన్లో రెండో సినిమాగా వస్తున్న 'సరిపోదా శనివారం' గత నెలలో గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. నానిని యాక్షన్ అవతార్లో ప్రజెంట్ చేసిన యూనిక్ అడ్రినలిన్ రష్ తో కూడిన అన్చైన్డ్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. డివివి ఎంటర్టైన్మెంట్స్పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి భారీ బడ్జెట్తో హ్యూజ్ కాన్వాస్తో ఈ ప్రాజెక్ట్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈరోజు హైదరాబాద్లో యాక్షన్ ఎపిసోడ్తో ప్రారంభమైంది. రామ్-లక్ష్మణ్ మాస్టర్లు ఈ హైవోల్టేజ్ ఎపిసోడ్ను పర్యవేక్షిస్తున్నారు. ఈ షెడ్యూల్లో యాక్షన్తో పాటు కొన్ని టాకీ పార్టను కూడా చిత్రీకరించనున్నారు. నానితో పాటు సినిమాలోని ప్రధాన ఆర్టిస్టులు షూటింగ్లో భాగం కానున్నారు. నాని రగ్గడ్ లుక్లో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు.

## 24న సౌండ్ పార్టీ



ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం-1గా రూపొందిన చిత్రం 'సౌండ్ పార్టీ'. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. జయ శంకర్ సమర్పణ. సంజయ్ శేరి దర్శకుడు. ఈ చిత్రం టీజర్, పాటలు ఇప్పటికే విడుదలై టాలీవుడ్ లో గట్టిగానే సౌండ్ చేస్తున్నాయి. ఇప్పటికే సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు రేకెత్తించిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా ఈనెల 24న గ్రాండ్ గా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా ఫుల్ మూన్ మీడియా ప్రొడక్షన్స్ అధినేత రవి పోలిశెట్టి మాట్లాడుతూ..." ఇప్పటికే విడుదలైన మా 'సౌండ్ పార్టీ' చిత్రం టీజర్ , సాంగ్స్ సినిమాపై హైప్ క్రియేట్ చేశాయి. బిజినెస్ పరంగా కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. టీజర్ లోని డైలాగ్స్ , వీజే సన్ని , శివన్నారాయణ కెమిస్ట్రీ బాగా కుదిరిందంటున్నారు. ప్రజంట్ ఆడియన్స్ ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రాలను బాగా ఆదరిస్తున్నారు.. అదే తరహాలో తెరకెక్కిన మా చిత్రాన్ని కూడా ప్రేక్షకులు ఆదరిస్తారన్న నమ్మకంతో ఉన్నాం. వరల్డ్ వైడ్ గా ఈ నెల 24న గ్రాండ్ గా సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నాం" అన్నారు.

## యానిమల్ నుంచి నాన్న నువ్ నా ప్రాణం పాట

రణ్బీర్ కపూర్, సందీప్ రెడ్డి వంగా మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఎంటర్టైనర్ యానిమల్ చార్ట్ బస్టర్ ఆల్బమ్ తో సెన్సేషన్ సృష్టించింది. మ్యూజిక్ కీలక పాత్ర పోషించనున్న ఈ చిత్రంలోని ఇప్పటికే విడుదలైన అమ్మాయి, నే వేరే పాటలు నేషనల్ వైడ్గా ట్రెండ్ అవుతూ ప్రశంసలు అందుకున్నాయి. తాజాగా మేకర్స్ ఈ యానిమల్ నుంచి నాన్న నువ్ నా ప్రాణం పాటని విడుదల చేశారు. రణ్బీర్, అనిల్ కపూర్ పాత్రల మధ్య చిత్రీకరించిన ఎమోషనల్ బాండింగ్ ఈ పాట అద్భుతంగా మనసుని హత్తుకునేలా చూపించింది. ట్యాలెంటెడ్ సింగర్ సోనూ నిగమ్ మెస్మరైజింగ్ గా ఆలపించిన ఈ పాటలో రణబీ, అనిల్ కపూర్ పాత్రల యొక్క కాంప్లెక్స్ లేయర్స్ ని ప్రజెంట్ చేస్తూ త్రండీ కొడుకుల బంధాన్ని అందంగా చిత్రీకరిస్తుంది. టీజర్ తండ్రికొడుకుల అనుబంధం యొక్క సంక్లిష్టతను సూచిస్తే.. ఈ పాట వారి పాత్రల డైనమిక్స్ ని మరింత ఇంటెన్స్గా చూపించింది. హిందీ వెర్షన్తో పాటు, నాన్న నువ్వు నా ప్రాణం పాట నాలుగు భాషలలో విడుదలై ప్రేక్షకులను గొప్పగా ఆకట్టుకుంది.



## హను-మాన్ నుంచి సూపర్ హీరో హనుమాన్ పాట



సూపర్హీరో సినిమాల ఇండియన్ ఫ్యాన్స్ మన సూపర్హీరో హను-మాన్ని తెరపై చూడటానికి ఉత్సాహంగా ఉన్నారు. తేజ సజ్జ లీడ్ రోల్ లో ప్రశాంత్ వర్మ రూపొందించిన ఒరిజినల్ ఇండియన్ సూపర్ హీరో 'హను-మాన్ ' సాహసాలను దాదావు రెండు నెలల్లో చూడబోతున్నారు ప్రేక్షకులు. యూనిక్ కాన్సెప్టతో ఒరిజినల్ సినిమాలు తీయడమే కాకుండా ప్రమోషన్స్లోనూ తనదైన ప్రత్యేకతను చాటారు ప్రశాంత్ వర్మ. టీజర్, హనుమాన్ చాలీసా పాటకు అద్భుతమైన స్పందన రావడంతో దర్శకుడు, హను-మాన్ టీమ్ మరింత కేర్ తీసుకుంటున్నారు.
సెకండ్ సింగిల్ సూపర్హీరో హనుమాన్ని లాంచ్ చేయడానికి టీమ్ చిల్డ్రన్స్ డే సందర్భాన్ని ఎందుకు ఎంచుకుందని చాలా మంది ఆశ్చర్యపోయారు. పాట చూసిన తర్వాత అందరికీ ఇదే విషయంపై క్లారిటీ వస్తుంది. సూపర్హీరో హనుమాన్ ఫన్నీ, అదే సమయంలో అడ్వెంచర్స్. ఈ పాట కోసం అనుదీప్ దేవ్ పెక్యులర్ నెంబర్ ని కంపోజ్ చేశారు. వాగ్దేవి, ప్రకృ్యాఎతి, మయూఖ్ హ్యూమరస్ గా అలపించారు. కృ్యాఎష్ణకాంత్ రాసిన సాహిత్యం కంప్లీట్ కామికల్గా ఆకట్టుకుంది. ఒరిజినల్ విజువల్స్తో కామికల్ నెరేషన్ పిల్లలను ఆకర్షించింది. నిజానికి, పిల్లలు మన సూపర్ హీరో హనుమంతు సూపర్ పవర్లను చూడటానికి ఇష్టపడతారు. ఈ సూపర్ ఆంథమ్ ఇన్స్టెంట్ హిట్, ఈ బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల కోసం బెస్ట్ ప్రజంటేషన్.

## చీరందంలో శామా సికందర్



బాలీవుడ్ సోయగం శామా సికిందర్ గురించి ప్రత్యేకమైన పరిచయం అవసరం లేదు. అమ్మడు ఎలాంటి డిజైనర్స్ ధరించినా అందులో తనదైన మార్క్ తప్పనిసరి. యువతని హీటెక్కించే ఘాటు ఫోజులకు ఏమాత్రం కొదవుండదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా లో సెగలు పుట్టించాల్సిందే. గ్లామర్ ఎలివేషన్స్లో తనదైన మార్క్ తప్పనిసరంటూ చెలరేగుతుంది. డిజైనర్ దుస్తుల్లో షామా అందాలకి యవత ఫిదా అవ్వాల్సిందే. తాజాగా అమ్మడు సంప్రదాయ చీరందంలో తళుకులీనింది. ఎరువు రంగు చీర పై మ్యాచింగ్ రవిక ధరించింది. ఇక అమ్మడి అలంకరణ.. చెవులీలు మాత్రం సంథింగ్ స్పెషల్ గా ఫోకస్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. శామా అనుచరగణం కామెంట్లు అంతే ఆసక్తికరం. కెరీర్ పరంగా ఎలాంటి ఎదుగుదల లేదు. వృ్యాఎత్తి పరంగా ఇంకా వెనుకబడే ఉంది. 'ప్రేమ్ అగాన్' సినిమాతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ అటుపై 'మన్' ..'ది డెడ్లీ పార్ట్'.. 'బస్తీ'..'దూమ్ ధడాకా'..'కాంట్రాక్ట్' ..'సెక్సాహోలిక్' లాంటి సినిమాల్లో నటించింది. బ్యూటీ చివరిసారిగా నటించిన 'బైపాస్ రోడ్' లో నటించింది. ఆ సినిమా రిలీజ్ అయి మూడేళ్లు అవుతుంది. అప్పటి నుంచి ఇప్పటివరకూ కొత్త అవకాశాలేవి అందుకోలేదు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044